వారాంతపు గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం

fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-8-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 188 పేజీలు : 10+4 వెల : 6.50



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3 శాతం డిఎ పెంపు 2లో

పాక్‌లో రైలు ప్రమాదం.. 33 మంది మృతి 5లో


## మూగవోయిన విప్లవ శంఖం

# ప్రజాగాయకుడు గద్దర్ ఇకలేరు




**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు గద్దర్(77) ఇక లేరు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు అమీర్‌పేటలోని అపోలో స్పెక్ట్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయనకు భార్య విమల, ముగ్గురు పిల్లలు, సూర్యుడు, చంద్రుడు (2003లో అనారోగ్యంతో మరణించాడు), కూతురు వెన్నెల ఉన్నారు. జూలై 20న గద్దర్ గుండెపోటుతో ఆస్పత్రిలో చేరినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఆగస్టు 3న గద్దర్‌కు బైపాస్ సర్జరీ చేయగా, కోలుకున్నట్లు కనిపించారు. అయితే ఊపిరితిత్తులు, యురినరీ సమస్యలతో గద్దర్ ≫2

భద్రం కొడుకో..
కొడుకో కొమరన్న జరా..
పైలం కొడుకో జర..
అంటూ గజ్జెకట్టి, గొంగడి భుజాన వేసుకొని గళమెత్తిపాడిన గద్దర్ ఇక లేరంటే తెలుగువారందరూ విషాదంలో మునిగిపోయారు. రెండు, మూడు తరాలపాటు ప్రజలను విప్లవోద్యమాల బాట పట్టించిన ప్రజాగాయకుడాయన.
బండెనక బండికట్టి
పదహారు బళ్లు కట్టి..
నీ పాదంమీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా..
ఎంత గొప్ప పాటలు!
పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా.. గొప్ప ఉద్యమ గీతాన్ని ఆలపించిన ఆ విప్లవ గళం ఇకలేదు.

**ఉద్యమ గళంతో తెలుగునాట లక్షలాది యువజనులకు స్ఫూర్తినిచ్చిన ప్రజాకవి**

**పొరవాక్కుల ఉద్యమ సారథిగా ప్రజాదరణ**

**నాలుగు దశాబ్దాలుగా అలుపెరుగక సాగిన 'ప్రజాయుద్ధ నౌక'**

**గద్దర్ స్థాపించిన స్కూలు వద్దనే నేడు హైదరాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**



ఆదివారం నాంపల్లి స్టేషన్ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# స్టేషన్లకు కొత్తరూపు

దేశవ్యాప్తంగా సుమారు 25,000 కోట్ల వ్యయంతో 508 రైల్వే స్టేషన్లకు మహర్దశ

వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ

నాంపల్లి రైల్వే స్టేషన్‌లో శ్రీకారం చుట్టిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 7లో

## జీఎస్డీపీ శాతానికి అనుగుణంగా పెరగని

# పెట్టుబడి వ్యయం

కేంద్ర గ్రాంట్లు 44 శాతానికి తగ్గుదల, రెవెన్యూ లోటు రూ.9,335 కోట్లు.. కాగ్ నివేదిక వెల్లడి 7లో

# ఆర్టీసీ బిల్లుకు ఓకే




## గవర్నర్ గ్రీన్ సిగ్నల్.. అసెంబ్లీలో పాస్

**ఉద్యోగులకు పిఆర్‌సి ఇస్తామన్న సర్కార్**

సంస్థ ఆస్తులపై కన్నేయడం పూర్తిగా అవాస్తవం: సిఎం కెసిఆర్

**తమిళిసైకి ధన్యవాదాలు తెలిపిన సభ్యులు**

బిల్లుతో పాటు 10అంశాలను సిఫార్సు చేసిన గవర్నర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** ప్రభుత్వంలో ఆర్టీసి ఉద్యోగుల విలీనం బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. గవర్నర్ తమిళిసై అనుమతి ఇవ్వడంతో ఆర్టీసి ఉద్యోగుల విలీనం బిల్లును ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఆర్టీసి కార్యకలాపాలు ఎప్పటిలాగానే కొనసాగుతాయన్నారు. ఆర్టీసి ఉద్యోగుల విలీనం వల్ల ప్రభుత్వంపై ఏటా 3వేల కోట్లు భారం పడనుందని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే పిఆర్‌సీ ఆర్టీసి ఉద్యోగులకూ వర్తిస్తుందని పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఆర్టీసి కార్పొరేషన్,దాని ఆస్తులు యథాతథంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్మికుల బకాయిలను కూడా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులతో చర్చించి పదవీ విరమణ ప్రయోజనాలు నిర్ణయిస్తామని వ్యాఖ్యానించారు. ఆర్టీసీలో ప్రస్తుతం 43వేల 55 మంది ఉద్యోగులు ఉన్నట్లు పువ్వాడ అజయ్‌కుమార్ సభకు తెలిపారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కార్పొరేషన్ రూల్స్ ప్రకారం కొనసాగుతాయని స్పష్టతనిచ్చారు. ఆర్టీసి బిల్లుపై గవర్నర్ తెలిసీ తెలియక వివాదం చేశారని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ఆర్టీసి పెట్టిందే ప్రజా రవాణా ఉండాలని... కాలక్రమంలో ఆ సంస్థ నష్టాల్లో కూరుకుపోయిందన్నారు. ఆర్టీసి ఆస్తులపై కన్నేశామని కొంతమంది విమర్శిస్తున్నారని, అది పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. ప్రభుత్వ పరంగా ఆర్టీసిని మరింత అభివృది చేస్తామని తెలిపారు. బస్‌స్టేషన్లను ఆధునీకరిస్తామన్న ≫7

## మళ్లీ అధికారం తథ్యం

నెల రోజుల్లో రుణ మాఫీ పూర్తి

దేశమంతా తెలంగాణ మోడల్ కావాలంటున్నారు

శాసనసభలో ముఖ్యమంత్రి కెసిఆర్

**హైదరాబాద్, అగస్టు 6, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో మళ్లీ తామే అధికారంలోకి వస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడున్న సీట్ల కంటే అదనంగా మరో 7 లేక 8 సీట్లు ఎక్కువ సాధిస్తామని స్పష్టం చేశారు. నెల రోజుల్లో రుణ మాఫీని కచ్చితంగా పూర్తి చేస్తామని తేల్చిచెప్పారు. రాష్ట్ర ఆవిర్భావం, సాధించిన ప్రగతిపై శాసనసభలో ఆదివారం స్వల్పకాలిక చర్చ జరిగింది. ఇందులో పాల్గొన్న సభ్యుల ప్రశ్నలకు సీఎం కేసీఆర్ సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. ఆయన మాటల్లోనే..' మేము నీతి, నిజాయితీతో పాలన చేస్తున్నాం. రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించింది. దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్‌లో ఉంది. తలసరి ఆదాయం ఎంత పెరిగితే రాష్ట్రం అంత అభివృద్ధి చెందినట్లు. తెలంగాణ ఏర్పడిన రోజు మన స్థానం ఎక్కడో ఉంది. అటువంటిది సమ్మిళిత అభివృద్ధితో ఇప్పుడు అన్ని రాష్ట్రాల్లోనే మనం నెంబర్ వన్ స్థానంలో ఉన్నాం. మన ≫7






మల్టీ-సెన్స్ డ్రైవ్ మోడ్స్


మల్టీ స్కీన్ 17.78 cm రీకన్ఫిగరబుల్ TFT క్లస్టర్



వైర్‌లెస్ స్మార్ట్ ఫోన్ రెప్లికేషన్స్‌తో 20.32 cm డిస్ప్లే లింక్ ఫ్లోటింగ్ టచ్‌స్క్రీన్


ఎలక్ట్రోనిక్ స్టబిలిటీ ప్రోగ్రామ్ (ESP)

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com for further details, connect on renault.co.in

*terms and conditions apply. *advantages up to ₹65 000/- for Kiger includes cash benefits up to ₹25 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash benefits up to ₹20 000/- on select versions. corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on Kiger model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. finance at the sole discretion of Renault Finance. price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 31st August 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

SHOWROOMS: TELANGANA: KHAMMAM: RENAULT Khammam Mob: +91 8527234093. SATHUPALLY: RENAULT Sathupally Mob: +91 8130499615. KOTHAGUDEM: RENAULT Kothagudem Mob: +91 7428439271. MAHABUBABAD: RENAULT Mahabubabad Mob: +91 9311341235.



ఆదివారం సాయంత్రం ఎల్బీస్టేడియంలో గద్దర్ పార్థివదేహం



రాహుల్ గాంధీని ముద్దాడుతున్న గద్దర్ (ఫైల్)



ఓ వేదికపై వంగపండుతో.. (ఫైల్)



ప్రజాక్షేత్రంలో వర్షం కురుస్తున్నా ఆగని గద్దర్ గళం (ఫైల్)

# ప్రజా గాయకుడు గద్దర్ ఇకలేరు

≫ బాధపడుతుండటంతో ఆదివారం ఆయన ఆరోగ్యం మరింత క్షీణించగా, మధ్యాహ్నం కన్నుమూశారు. గద్దర్‌గా అందరికీ సుపరిచితమైన గుమ్మడి విఠల్‌రావు ప్రముఖ విప్లవ కవి. తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఎంతో కీలక పాత్ర పోషించిన ప్రజాయుద్ధ నౌక గద్దర్.గద్దర్ మరణంతో సికింద్రాబాద్, అల్వాల్‌లోని భూదేవినగర్‌లోని ఆయన నివాసం వద్దకు బంధువులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో భూదేవినగర్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి.అభిమానుల సందర్శనార్థం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గద్దర్ పార్థివ దేహాన్ని ఉంచారు.ఆయన మృతిపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**మహాబోధి విద్యాలయంలో నేడు అంత్యక్రియలు..**

సోమవారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఎల్బీస్టేడియంలో గద్దర్ పార్థివదేహం ఉంటుంది. ఆయన స్థాపించిన విద్యాలయం గ్రౌండ్‌లో అంత్యక్రియలు చేసేందుకు నిర్ణయించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అల్వాల్‌లోని గద్దర్ ఇంటి సమీపంలో ఉనన మహాబోధి విద్యాలయం ఆవరణలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

**ఐసీయూలోనూ పాటమ్మను వదలని ప్రజాగాయకుడు..**

ప్రజాగాయకుడు గద్దర్ తన స్వరంతో కోట్లాది మంది ప్రజల్లో చైతన్య జ్వాలను రగిల్చారు. చావుకు దగ్గరలో ఉన్నప్పుడు, చివరి క్షణాల్లో కూడా పాటను మాత్రం వదల్లేదు. అపోలో స్పెక్ట్రా ఆస్పత్రిలో ఐసీయూలోనూ పాటలు పాడారని మీడియాకు చెబుతూ ఆయన కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

**గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సంతాపం..**

తెలంగాణ తన అద్భుతమైన కవితా శైలి, నాయకత్వ పటిమతో చెరగని ముద్ర వేసిన ప్రముఖ కవి, ఉద్యమకారుడిని కోల్పోయిందని గవర్నర్ పేర్కొన్నారు.

**గద్దర్ మృతికి సిఎం కెసిఆర్ సంతాపం..**

ప్రజాగాయకుడు గద్దర్ మృతి పట్ల సిఎం కెసిఆర్ సంతాపం తెలిపారు. తెలంగాణ పాటకు ప్రపంచ ఖ్యాతి తెచ్చిన ప్రజాగాయకుడు గద్దర్. తన పాటలతో పల్లెపల్లెనా తెలంగాణ భావజాలం వ్యాప్తి చేశారన్నారు. ఆటపాటలతో ప్రజల్లో స్వరాష్ట్ర చైతన్యం రగిలించారని కొనియాడారు. ప్రజల హృదయాల్లో గద్దర్ ప్రజా యుద్ధనౌకగా నిలిచారని..ఆయన మరణంతో తెలంగాణ గొప్ప ప్రజాకవిని కోల్పోయిందన్నారు. ఈ మేరకు గద్దర్ కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**గద్దర్ పాటలు ఎప్పటికీ స్ఫూర్తి: జగన్**

గద్దర్ మృతి బాధకరమని ఎపి సిఎం వైఎస్ జగన్ అన్నారు. బడుగు, బలహీనవర్గాల విప్లవ స్ఫూర్తి గద్దర్, గద్దర్ పాటలు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూ జీవించే ఉంటాయి అన్నారు. గద్దర్ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

**గద్దర్ మరణం చాలా బాధకరం: రాహుల్ గాంధీ**

'తెలంగాణ ప్రజాకవి, ప్రజాయుద్ధనౌక గద్దరన్న మరణం గురించి విని చాలా బాధపడ్డాను, తెలంగాణ ప్రజలపై ఆయనకున్న ప్రేమే అణగారిన వర్గాల కోసం అఈలుపెరగని పోరాటం చేసేలా చేసింది. ఆయన వారసత్వం మనందరికీ స్ఫూర్తిదాయకంగా కొనసాగాలి.

**ప్రజా ఉద్యమాలకు ఊపిరిపోశారు: చంద్రబాబు**

ప్రజాయుద్ధనౌక గద్దర్ మృతి బాధించింది. ప్రజా ఉద్యమాలకు పాటతో ఊపిరి పోశారు. గద్దర్ మృతితో ప్రశ్నించే గొంతు మూగబోయింది. పోరాహక్కుల ఉద్యమాల్లో గద్దర్ పాత్ర మరువలేనిది అన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ..ప్రజా గాయకుడి గొంతు మూగబోయింది. తెలంగాణ ఉద్యమ గళం గద్దర్ అన్నారు.

**గద్దర్ మృతి బాధాకరం: ప్రియాంక గాంధీ**

గద్దర్ మృతికి ప్రియాంక గాంధీ ట్విటర్ వేదికగా సంతాపం తెలిపారు. ఆయన మృతి చాలా బాధాకరం అని ట్వీట్ చేశారు.

**గద్దర్ మృతి బాధాకరం: పోచారం**

ప్రజాగాయకుడు కవి, రచయిత గద్దర్ మృతి పట్ల సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గద్దర్ మృతి బాధాకరం, వారి మృతి అణగారిన, అట్టడుగు వర్గాలకు తీరని లోటని అన్నారు.

**మంత్రి కెటిఆర్ సంతాపం..**

ప్రజాగాయకుడు గద్దర్ మరణం బాధాకరం అని మంత్రి కెటిఆర్ అన్నారు. గద్దర్ తన గళంతో కోట్ల ప్రజలను ఉత్తేజపరిచారని వివరించారు.తెలంగాణ పాటకు ప్రపంచ కీర్తి తెచ్చారు. ఆయన మృతి బాధించింది. ఆయన లేని లోటు పూడ్చలేనిది. ప్రజా కలలు వర్ధిల్లినంతకాలం ఆయన పేరు ఉంటుంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి హరీశ్‌రావు**

ప్రజాయుద్ధ నౌకగా పేరుగాంచిన కవి, రచయిత గద్దర్ మృతి బాధకరమని మంత్రి హరీశ్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రజాసమస్యలపై పోరాటం చేయడమే కాకుండా తనదైన ఆట, పాటలతో అందరినీ గద్దర్ కదిలించారని కొనియాడారు.

**నువ్వు నా జీవిత కాల జ్ఞాపకం: రేవంత్‌రెడ్డి**

రేవంత్‌రెడ్డి స్పందిస్తూ 'నీ గానం తెలంగాణ వేదం. నీ గజ్జె తెలంగాణ గర్జన. నీ గొంగడి తెలంగాణ నడవడి. నో గొంతుక తెలంగాణ ధిక్కార స్వరం. నీ రూపం తెలంగాణ స్వరూపం. గద్దరన్నా నువ్వే నా జీవిత కాల జ్ఞాపకం. నీ మరణం నా గుండెకు శాశ్వత గాయం' అన్నారు.

**తమ్ముడా..అంటూ ఆప్యాయంగా పలకరించారు: పవన్ కల్యాణ్**

ప్రజాగాయకుడు గద్దర్ మృతికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ గద్దర్ మరణించారంటే నమ్మశక్యం కావడంలేదు. అస్వస్థతతో బాధపడుతున్న ఆయన్ను చూడటానికి కొద్ది రోజుల క్రితమే ఆసుపత్రికి వెళ్లాను. తమ్ముడా..అంటూ ఆప్యాయంగా పలకరించారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నెలకొన్న పరిస్థితులు, జాతీయ అంతర్జాతీయ విషయాల గురించి మాట్లాడుకున్నాం.'మా భూమి' చిత్రంలో ఆయన గానం చేసిన బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి అనే చైతన్య గీతం అజరామరం' అని చెప్పారు.

**ప్రజా ఉద్యమంలో గద్దర్ లేని లోటును ఎవ్వరు తీర్చలేరు: బాలకృష్ణ**

నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తన ఆటపాటలతో ప్రజా ఉద్యమాలు నడిపించిన విప్లవకారుడు, ప్రజా ఉద్యమ గాయకుడు గద్దర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గద్దర్ ఓ విప్లవ శక్తి. ప్రజా ఉద్యమ పాటలంటే తెలుగు రాష్ట్రాల్లోనూ దేశ వ్యాప్తంగా మన గద్దర్ గుర్తుకు వస్తారు.గద్దర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను,

**గద్దరన్న ఇక లేరన్న వార్త కలిచివేసింది: వైఎస్ షర్మిల**

ఇది అత్యంత విషాదభరితమైన వార్త. ప్రజా పోరాటాల మహా శిఖరం ఒరిగిపోయింది. మానవత్వం, త్యాగనిరతి, మహోన్నత మైన వ్యక్తిత్వం, ప్రజల గొంతు మూగబోయింది అని వైఎస్ షర్మిల అన్నారు.

**గద్దర్ అకాల మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది: భట్టి విక్రమార్క**

గద్దర్ అఈకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క అన్నారు. గద్దర్ మృతికి భట్టి నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమాన్ని గద్దర్ పాట ఉగ్రూతలూగించిందని అన్నారు.

**నాలుగు దశాబ్దాలుగా పోరాడారు: రఘునందన్‌రావు**

ప్రజాయుద్ధనౌక గద్దర్ మృతి బాధాకరం అని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం నాలుగు దశాబ్దాలుగా గద్దర్ పోరాడారని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు.

**సోమవారం మధ్యాహ్నం వరకు ఎల్బీస్టేడియంలో పార్థివదేహం: సీతక్క**

ప్రజల సందర్శనార్థం ఎల్బీ స్టేడియంలో గద్దర్ పార్థివ దేహం సోమవారం మధ్యాహ్నం వరకు ఉంటుందని ఎమ్మెల్యే సీతక్క చెప్పారు. గద్దర్ అభిమానులు, ప్రజలు, గద్దర్ పార్థివ దేహాన్ని చూడలనుకుంటున్న వారు ఎల్బీ స్టేడియానికి రావచ్చునని సీతక్క చెప్పారు. సోమవారం గద్దర్ అంత్యక్రియలు జరుగుతాయి.

**మరో శకం ముగిసింది: ఆర్.నారాయణమూర్తి**

ఒక అన్నమయ్య పుట్టారు. దివంగతులయ్యారు. ఒక రామదాసు పుట్టారు. దివంగతులయ్యారు. ఒక పాల్‌రబ్బన్‌పుట్టారు. దివంగతులయ్యారు. ఒక గద్దర్ పుట్టారు. దివంగతులయ్యారు. ప్రజా వాగ్గేయకారులలో మరో శకం ముగిసింది అన్నారు.

## అధికార లాంఛనాలతో గద్దర్ అంత్యక్రియలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** ప్రజాగాయకుడు, యుద్ధనౌక గద్దర్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. తన జీవితకాలం ప్రజల కోసమే బతికిన ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ తెలంగాణ గర్వించే బిడ్డ అని సిఎం అన్నారు. జీవితాంతం చేసిన వారు చేసిన త్యాగాలు ప్రజా సేవకు గౌరవ సూచకంగా దివంగత గద్దర్ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఈ మేరకు గద్దర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సంబంధించిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సిఎం కెసిఆర్ ఆదేశించారు. మరోవైపు ఎల్బీ స్టేడియానికి వెళ్లిన మంత్రి కెటిఆర్... గద్దర్ పార్థీవ దేశానికి నివాళులు అర్పించారు.

## గద్దర్ మరణంపై అసెంబ్లీలో సంతాప ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు6:** ప్రముఖ ప్రజా గాయకుడు, ప్రజాయుద్ధ నౌకగా పేరు గాంచిన గద్దర్(77) ఆదివారం అనారోగ్యంతో కన్నుమూశారు. దీంతో ఉద్యమ గళం మూగబోయింది. ప్రజాగాయకుడి మరణవార్త విన్న నాయకులు అతనికి సంతాపం తెలియజేస్తున్నారు. మంత్రులు హరీష్‌రావు,నిరంజన్‌రెడ్డి,కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్ సోషల్ మీడియాలో నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్‌గాంధీ గద్దర్‌తో తనకు అనుబంధాన్ని గుర్తి చేసుకుంటూ ట్వీట్ చేశారు. గద్దర్ మృతి పట్ల అసెంబ్లీ సంతాపం తెలిపింది. సభలో మంత్రి కెటిఆర్ సంతాప ప్రకటన చేశారు. గద్దర్ మృతి పట్ల మంత్రి హరీష్‌రావు సంతాపం తెలిపారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:06/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 784476
2nd Prize Rs.7000/- 68054
3rd Prize Rs.3500/-
03528 06951 13573 31473 32114
35915 48101 49249 84309 90088
4th Prize Rs.200/-
0119 2266 2504 2647 3360 4358 5113
5893 7316 7595
5th Prize Rs.100/-
0525 1197 1664 2253 3714 4119 4993
6885 7246 9915
6th Prize Rs.50/-
0186 1451 2895 4523 6686 7935 9372
0260 1571 2897 4852 6854 7997 9384
0439 1700 2913 4858 7080 8008 9406
0483 1735 3204 5037 7145 8079 9518
0719 1765 3224 5456 7149 8579 9677
0858 1789 3374 5653 7173 8634 9682
0959 1957 3516 5709 7319 8731 9708
0985 2040 3686 5888 7380 8803 9719
1070 2052 3738 6018 7404 8875 9946
1131 2077 4086 6065 7445 8892 9954
1134 2199 4162 6272 7532 8943
1311 2263 4167 6310 7596 9143
1346 2449 4189 6358 7681 9149
1365 2564 4330 6507 7837 9261
1405 2892 4506 6656 7858 9288

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 742472
2nd Prize Rs.7000/- 77845
3rd Prize Rs.3500/-
00785 11527 13525 17326 26848
35039 50729 56402 61499 69371
4th Prize Rs.200/-
0534 0555 0639 1423 2183 2638 3170
5540 7058 7588
5th Prize Rs.100/-
1599 1606 1666 1982 4082 4596 6106
7273 8107 9399
6th Prize Rs.50/-
0069 1694 2739 3854 5507 7041 8712
0203 1697 2747 3874 5660 7092 9080
0585 1702 2831 4044 5720 7136 9234
0597 1848 2963 4202 5772 7291 9350
0885 1909 3158 4291 5820 7361 9590
0900 1970 3187 4304 5872 7668 9691
0913 2125 3246 4341 5992 7709 9747
1036 2155 3255 4475 6022 7859 9787
1145 2208 3313 4738 6094 8004 9977
1169 2276 3366 4887 6113 8020 9997
1245 2284 3457 5057 6165 8044
1252 2308 3571 5168 6289 8272
1277 2383 3574 5255 6899 8362
1447 2540 3710 5314 6955 8363
1497 2731 3810 5398 6996 8682

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:06/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 536123
2nd Prize Rs.7000/- 29131
3rd Prize Rs.3500/-
31068 36865 56862 57950 59013
61111 66963 72236 81998 88150
4th Prize Rs.200/-
0488 0691 2336 2449 4651 5949 7534
8686 9025 9677
5th Prize Rs.100/-
0126 0545 0983 2081 3390 4345 6669
7264 9578 9873
6th Prize Rs.50/-
0130 1573 3023 4324 5924 7464 9035
0252 1794 3114 4503 5975 7491 9092
0360 1917 3285 4695 6092 7521 9227
0364 2049 3349 4737 6125 7571 9255
0584 2238 3367 4928 6181 7643 9398
0585 2293 3459 5029 6391 7655 9469
0586 2388 3558 5268 6422 7907 9529
0607 2435 3564 5273 6510 7935 9574
0629 2495 3574 5338 6774 7997 9637
0665 2683 3670 5525 6808 8070 9733
1020 2691 3738 5630 7014 8291
1057 2807 3791 5669 7046 8610
1207 2831 3869 5724 7406 8669
1301 2914 3905 5878 7427 8825
1354 2990 4000 5905 7438 8992

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 642291
2nd Prize Rs.7000/- 29812
3rd Prize Rs.3500/-
02737 06281 12624 12777 32311
36617 50143 71466 93379 94191
4th Prize Rs.200/-
0376 2042 3221 4025 4577 6292 7325
7899 9717 9776
5th Prize Rs.100/-
0617 1473 1526 1992 3732 5638 6603
8466 9669 9781
6th Prize Rs.50/-
0194 1300 2668 5016 6924 8297 9404
0196 1310 2680 5035 6999 8309 9445
0231 1360 2683 5057 7004 8327 9542
0245 1741 2807 5375 7051 8370 9613
0330 1770 3268 5511 7172 8418 9696
0412 1820 3302 5545 7193 8742 9708
0481 1895 3474 5647 7318 8816 9712
0510 2009 3542 5967 7326 8834 9837
0638 2378 3612 6141 7402 9083 9862
0662 2389 3635 6512 7429 9087 9958
0774 2402 3905 6615 7600 9101
0819 2435 4116 6708 7850 9182
1056 2568 4331 6726 7882 9209
1144 2573 4493 6864 8246 9239
1297 2608 4631 6899 8264 9261

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:06/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 777667
2nd Prize Rs.7000/- 74027
3rd Prize Rs.3500/-
15394 29888 29987 30980 33347
36502 38542 57640 60718 65717
4th Prize Rs.200/-
1173 2026 3131 5366 6086 7087 7599
8733 8907 8916
5th Prize Rs.100/-
0939 2292 2509 4988 5789 5806 6298
6609 7501 8030
6th Prize Rs.50/-
0121 1707 2755 3767 4850 6698 8801
0238 1744 2781 3818 4919 6723 8934
0281 1763 2812 3833 5170 6805 9225
0354 1946 2836 3928 5190 6884 9227
0475 1964 2837 3935 5313 7160 9240
0567 2161 2850 3943 5321 7325 9327
0623 2268 2980 3971 5337 7601 9351
0660 2283 3100 4051 5595 7797 9446
0676 2286 3185 4097 5682 7830 9658
0716 2354 3190 4268 5712 7845 9736
0973 2376 3214 4288 5780 7914
1106 2431 3369 4366 5914 7932
1197 2441 3394 4389 6374 8146
1318 2610 3548 4502 6398 8275
1441 2682 3716 4598 6501 8568

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 479865
2nd Prize Rs.7000/- 14853
3rd Prize Rs.3500/-
20704 21719 35063 35793 44623
45009 59318 66848 73467 75368
4th Prize Rs.200/-
2221 2750 2942 4446 5285 6060 6855
8379 8497 9618
5th Prize Rs.100/-
0743 1849 3119 3926 4802 5663 6873
7453 8599 9319
6th Prize Rs.50/-
0157 1834 3800 5572 6339 7989 9231
0422 2074 3836 5628 6660 8072 9245
0455 2626 4018 5701 6825 8129 9343
0492 2728 4090 5730 6842 8206 9508
0712 2745 4133 5733 7104 8496 9567
0759 2993 4464 5780 7262 8586 9627
0769 3169 4638 5794 7266 8626 9649
0959 3220 4730 5813 7385 8730 9715
1035 3237 4752 5903 7582 8741 9765
1064 3327 4768 5920 7637 8949 9900
1425 3406 4989 5991 7699 8959
1475 3471 5050 6054 7788 9016
1717 3544 5079 6105 7800 9141
1792 3638 5173 6132 7847 9177
1810 3722 5395 6250 7870 9219

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:06/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 168741
2nd Prize Rs.7000/- 78729
3rd Prize Rs.3500/-
02831 13443 18762 22224 27503
33748 62013 62880 78454 92179
4th Prize Rs.200/-
0279 0960 4460 5422 5488 7514 9064
9312 9658 9775
5th Prize Rs.100/-
0027 0344 1407 1486 5466 5703 6537
6883 7185 7187
6th Prize Rs.50/-
0173 1950 2870 4419 6020 6978 8503
0199 1999 2923 4423 6050 7229 8557
0220 2022 2994 4822 6077 7230 8575
0665 2057 3065 4849 6090 7295 8666
0748 2165 3112 4854 6150 7345 8699
0787 2178 3120 4873 6221 7355 8797
0852 2266 3377 4983 6282 7410 9060
1005 2315 3604 5060 6316 7979 9131
1014 2454 3746 5376 6365 8042 9611
1198 2489 3957 5449 6464 8063 9759
1249 2534 4062 5590 6466 8113
1361 2554 4072 5736 6733 8157
1377 2650 4168 5790 6770 8440
1481 2669 4373 5896 6806 8455
1553 2862 4408 5938 6907 8471

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 454379
2nd Prize Rs.7000/- 11239
3rd Prize Rs.3500/-
10238 20202 43017 45421 48335
55678 78071 80275 82359 87148
4th Prize Rs.200/-
0954 1826 1914 2856 6659 8065 8766
8873 9497 9813
5th Prize Rs.100/-
1719 2539 3173 5716 7273 7578 7913
7960 8432 9641
6th Prize Rs.50/-
0143 1708 3383 5087 6243 7380 9057
0177 1815 3418 5088 6251 7505 9340
0295 1835 3497 5141 6300 7565 9374
0491 2075 3640 5502 6551 7701 9720
0521 2166 3678 5541 6577 7806 9731
0696 2202 4041 5605 6770 7826 9742
0708 2491 4330 5641 6958 7867 9751
1068 2602 4486 5670 7125 8047 9752
1184 2668 4544 5677 7175 8144 9887
1235 2983 4714 5723 7191 8445 9910
1316 2999 4811 5817 7192 8587
1404 3182 4840 6038 7245 8695
1514 3257 4978 6060 7294 8727
1521 3312 5018 6210 7298 8853
1622 3348 5033 6224 7326 8854

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:06/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 737508
2nd Prize Rs.7000/- 83426
3rd Prize Rs.3500/-
14978 15352 17355 17987 22570
39120 48726 63168 67702 92066
4th Prize Rs.200/-
2513 3324 4453 4570 4725 4912 6510
8382 9074 9539
5th Prize Rs.100/-
0388 0736 1484 1836 4301 4779 6003
6294 8717 8808
6th Prize Rs.50/-
0165 1317 2974 4504 6241 7150 8711
0169 1339 2980 4895 6274 7271 8747
0190 1430 3233 4902 6290 7283 8749
0366 1469 3357 5042 6390 7400 8853
0527 1768 3373 5065 6428 7525 9023
0530 1922 3434 5157 6440 7563 9062
0602 1970 3442 5307 6468 7622 9149
0649 2072 3543 5478 6480 7686 9283
0651 2087 3643 5527 6566 8191 9289
0734 2210 3829 5783 6678 8333 9342
0765 2431 3980 5792 6700 8401
0770 2579 4102 6000 6788 8493
0853 2678 4174 6029 6917 8581
0862 2788 4188 6042 6945 8690
1004 2946 4214 6141 7025 8696

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 243323
2nd Prize Rs.7000/- 67949
3rd Prize Rs.3500/-
03464 28477 34332 38802 49995
51781 60965 63505 75749 86177
4th Prize Rs.200/-
2162 2396 3701 3756 4266 4505 8197
8825 8856 8996
5th Prize Rs.100/-
3072 3234 3736 4711 5333 6155 6590
8140 8369 8639
6th Prize Rs.50/-
0039 1291 2838 4606 5865 7753 9161
0065 1367 3224 4754 5868 7821 9191
0070 1445 3413 4847 5919 7834 9287
0265 1449 3463 4907 6002 7978 9362
0305 1512 3627 4939 6122 8110 9400
0398 1808 3647 5099 6139 8179 9455
0421 1813 3692 5246 6258 8235 9590
0490 2186 3837 5255 6314 8568 9610
0686 2394 3869 5309 6344 8730 9671
0837 2422 3999 5377 6914 8790 9973
0877 2526 4045 5450 6972 8844
1014 2709 4122 5468 6973 8897
1035 2738 4314 5584 7014 8957
1090 2770 4395 5622 7071 9054
1221 2787 4477 5696 7367 9130

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:06/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 436182
2nd Prize Rs.7000/- 71820
3rd Prize Rs.3500/-
14369 25558 36746 47379 58643
69174 69703 71444 82509 93246
4th Prize Rs.200/-
2371 2813 2838 2971 4297 5004 6055
6888 7703 9222
5th Prize Rs.100/-
3242 3463 5041 5445 6978 8536 9303
9305 9400 9809
6th Prize Rs.50/-
0009 0969 2298 4217 5950 8265 9288
0117 1062 2395 4218 5957 8329 9313
0177 1076 2398 4313 6358 8393 9335
0179 1140 2412 4342 6479 8444 9439
0248 1169 2559 4642 6892 8512 9480
0253 1218 3036 4644 6952 8589 9601
0304 1389 3131 4863 7089 8592 9684
0347 1549 3143 5067 7240 8598 9702
0596 1685 3192 5282 7290 9024 9830
0609 1689 3294 5627 7371 9027 9956
0746 2115 3346 5637 7415 9038
0786 2118 3397 5658 7760 9065
0810 2119 3494 5665 7894 9092
0908 2229 3685 5766 7900 9218
0966 2261 3859 5830 8197 9247

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 681707
2nd Prize Rs.7000/- 24928
3rd Prize Rs.3500/-
13360 24151 35908 46450 57303
57828 68257 79305 79957 92276
4th Prize Rs.200/-
1367 1611 1709 2210 3702 5795 6775
7920 8555 9714
5th Prize Rs.100/-
0657 0742 1778 2540 2828 3470 5341
8321 9404 9907
6th Prize Rs.50/-
0128 1271 3194 5023 6525 7875 9070
0241 1580 3229 5137 6581 7877 9145
0251 1702 3614 5174 6591 7948 9173
0276 1725 3674 5180 6623 8201 9370
0298 1770 3759 5288 6716 8262 9399
0428 1911 4133 5405 6798 8289 9718
0448 1953 4270 5577 7305 8348 9779
0531 1960 4275 5853 7329 8385 9830
0549 2080 4497 5877 7386 8476 9859
0658 2284 4732 6004 7450 8591 9984
0881 2486 4747 6302 7511 8695
0915 2504 4854 6328 7561 8711
1091 2644 4864 6356 7601 8716
1143 2843 4993 6481 7627 8851
1240 2905 5005 6507 7643 9038

# మూగబోయిన ఉద్యమ పాట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** గద్దర్... పదానికి వివరణ అవసరం లేదు. తెలుగు నేలలోనే కాదు దేశం నలుమూలలా తన గాత్రంతో ప్రజలను ఉత్తేజపరిచిన ప్రజాగాయకుడు గద్దర్. జానపద పల్లెగానం పరిణామం చెంది,విప్లవ గీతంగా మారింది. ఆ గీతానికి పర్యాయపదమే గద్దర్. తల్లి కడుపులోంచి బయటపడ్డ మరుక్షణం చిలకరించిన నీటి తుంపరలతో కెవ్వున వేసిన కేక... 74 ఏళ్ల వయస్సులో నిలిచిపోయింది. సమాజంలోని అన్ని వర్గాలను మేలుకొలిపేది పాట. ఆ పాటనే సామాన్యులకు సైతం అర్థమయ్యేలా చెప్పి... చైతన్యవంతులను చేసేది ప్రజాగాయకులు. ఒక్క అక్షరం ముక్క లక్ష మెదళ్లకు కదలిక అన్న రీతిలో ఒక్క పదం అంకుశమై పెత్తందార్ల ఆధిపత్యాన్ని ప్రశ్నించింది. ఆ పదాన్ని గేయరూపంలో పాడి కోట్లాది పీడిత ప్రజల జీవితాల్లో కదలికి తెచ్చిన వారు గద్దర్, ఆయన పాట పాడితే వేలాది గుండెలు చైతన్యవంతమవుతాయి. నేను సైతం అంటూ ప్రజాయుద్ధ క్షేత్రంలోకి వస్తాయి. అందుకనే ఆయననూ'ప్రజాయుద్ధ నౌక' అని వీరావేశంతో పిలుస్తారు.

**వెన్నులో తూటా బాధిస్తున్నా కదిలే పాటగా మారి**

1997లో గద్దర్‌పై దాడి జరిగింది. వెన్నులో బుల్లెట్ బాధపెడుతున్నా అణగారిన గొంతుకల కోసం పాటను పల్లెపల్లెకు తీసుకెళ్లారు. తూటాలు దిగినా ఆయన వెనుకంజ వేయలేదు. తదిశ్వాస వరకు గొంతులేని వారి కోసం గొంతుకగా మారారు. గళమెత్తారు. ఆడారు.పాడారు. వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అహరహం పోరాటం చేశాడు. గద్దర్ గాయకుడే కాదు.మంచి రచయిత కూడా, ప్రజల వేదనలను పాటలుగా రూపొందించారు.'సిరిమల్లె సెట్టుకింద లచ్చుమమ్మో' పాటలో తన తల్లి పడుతున్న బాధలను పాటగా మలిచారు. ఇంకా అనేక పాటలు ప్రజల పక్షాన నిలిచాయి. దోపిడీని ప్రశ్నించాయి. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాడిన పాటలు నిత్యస్వరణగా మారాయి. పీడిత ప్రజల వేదనను చూసిన కాలమే కన్నబిడ్డ గద్దర్.

**ప్రజాయుద్ధ నౌకగా పేరొందిన గద్దర్..**

ప్రజాయుద్ధ నౌకగా పేరొందిన గద్దర్... పీపుల్స్‌వార్, అనంతరం మావోయిస్టు,తెలంగాణ ఉద్యమాల్లో తన గళంతో కోట్ల మంది ప్రజలను ఉత్తేజపరిచారు. గద్దర్ 1949లో తూప్రాన్‌లో జన్మించారు. అయన అసలు పేరు గుమ్మడి విఠల్‌రావ్, నిజామాబాద్,హైదరాబాద్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన 1975లో కెనరా బ్యాంకులో ఉద్యోగం చేశారు. ఆయనకు భార్య విమల,ముగ్గురు పిల్లలు(సూర్యుడు,చంద్రుడు,వెన్నెల). జన నాట్యమండలి వ్యవస్థాపకుల్లో గద్దర్ కూడా ఒకరు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా తనదైన పాటలతో అందరినీ ఉత్తేజ పరిచేవారు. మరీ ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ఉద్యమానికి ఊపు తెచ్చారు. 1987లో కారంచేడు దళితుల హత్యలపై గద్దర్ అవిశ్రాంతంగా పోరాటం చేశారు. నకిలీ ఎన్‌కౌంటర్లను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే 1997 ఏప్రిల్ 6న గద్దర్‌పై హత్యాయత్నం కూడా జరిగింది.'అమ్మ తెలంగాణమా','పొడుస్తున్న పొద్దుమీద' వంటి పాటలు ఉద్యమాలకు మరింత ఊపుతెచ్చాయి.'మా భూమి' సినిమాలో వెండితెరపైమ కనిపించిన గద్దర్. ఆయనకు'నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమా' పాటకు నంది అవార్డు లభించింది. అయితే ఆ అవార్డును తిరస్కరించారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3% డిఎ పెంపు

**న్యూఢిల్లీ,ఆగస్టు 6:** కేంద్రప్రభుత్వ సర్వీసుల్లోని ఉద్యోగులకు మూడుశాతం డిఎ పెంచేందుకు కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుతం 42శాతం డిఎ ఇస్తుంటే మూడుశాతంపెంచి 45శాతం ఇవ్వనున్నట్లు తెలుస్తోంద. ప్రతినెలా లేబర్ బ్యూరో వెల్లడించే పారిశ్రామిక కార్మికులకోసం వినియోగదారుల ధరలసూచీ ఆధారంగా ఈనిర్ణయం తీసుకుంటుంది. కార్మిక మంత్రి త్వశాఖ పరిధిలో లేబర్‌బ్యూరోపనిచేస్తోంది. సిపిఐ ఐడబ్ల్యు ఆధారంగానే డిఎను నిర్ణయి స్తారు. కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దా రులకు వర్తిస్తుంది. అఃలభారత రైల్వేమెన్‌ఫెడరేసన్‌ప్రధాన కార్యదర్శి శివగోపాల్‌మిశ్రా మాట్లాడుతూ 2023 జూన్‌నెల సిపిఐసూచీని జులై 31న విడుదలచేసారని, కరువుభత్యం నాలుగుశాతం పెంచాలని తాము డిమాండ్‌చేస్తున్నామని, కానీ ప్రభుత్వం మూడుశాతానికి కొంచె ఎక్కువ పెంచవచ్చని అన్నారు. అయితే మూడుశాతానికి పెరుగుతుందని ఆయన ఖరాఖండిగాచెప్పారు. మొత్తంగా 45శాతం డిఎ వస్తుందన్నారు. ఆర్థికశాఖలోని వ్యయవిభాగం కరువుభత్యం పెంపుప్రతిపాదనను తయారుచేస్తుందన్నారు. ఖజానాకు ఎదురయ్యే పర్యవసానాలను కూడా వివరిస్తుందని తెలిపారు. దీనిని కేంద్రకేబినెట్ ఆమోదించాల్సి ఉంటుందన్నారు. పెంచిన డిఎ 2023 జులై ఒకటినుంచవర్తిస్తుంద.ఇ సుమారు కోటిమందికిపైగా కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులు కరువుభత్యం పొందుతారు. ఈ ఏడాది మార్చి 24న కూడా డిఎ సవరణ జరిగింది. దీనిని ఈ ఏడాదిజనవరి ఒకటినుంచి వర్తింపచేసారు.

# ఎస్ఐ పోస్టుల ఫలితాలు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో ఏడాదిన్నరకు పైగా కొనసా గిన పోలీసు కొలువుల భర్తీలో మొదటి అంకం లో భాగంగా సివిల్, సాయు ధ బలగం, ఐటి, ఫింగర్ ప్రింట్ బ్యూరో తదితర విభాగాల్లోని ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టుల భర్తీకి సంబంధించిన ఫలితాలను పోలీసు నియామక మండలి ఆదివారం నాడు ప్రకటించింది. మొత్తం 587 పోస్టులకు గాను 434 పురుష అభ్యర్థులు, 153 మంది మహిళా అభ్యర్థులను నియామక మండలి ఎంపిక చేసింది. ఎంపికైన అభ్యర్థుల వివరాలు, కట్ ఆఫ్ మార్కులు సోమవారం ఉదయం పోలీసు వెబ్‌సైట్‌లో వుంచుతామని నియామక మండలి తెలిపింది. కాగా ఎంపికైన అభ్యర్థులు అటె స్టేషన్ ఫార్మ్, ఇతర ధృవీకరణ పత్రాలను వెబ్‌సైట్‌లో పూరించాల్సి వుంటుంది. ఇందుకు ఆగస్టు తొమ్మిది నుంచి 11వ తేదీ వరకు గడువు ఇచ్చారు.

## వారం - వర్జ్యం

**7-8-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
షష్ఠి ఉ.10-53; రేవతి ఉ.07-53
వర్జ్యం తె.03-13 ల 04-45
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వాహన యోగం. ప్రయాణం చేస్తారు.

**వృషభం:** మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** ఆకస్మిక ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో వివాదాలు.

**కర్కాటకం:** వ్యాపారులకు యథాతథం. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** వ్యాపారులకు లాభం. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు ప్రోత్సాహం.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** ప్రశాంతత కరువవుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబ సభ్యులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మకరం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది.

**మీనం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# విశ్రమించిన 'ప్రజా యుద్ధనౌక'

## గద్దర్ ఆకస్మిక మరణం.. ఉద్యమాలకు తీరనిలోటు

## వందలాదిగా తరలివచ్చిన కళాకారులు

## అల్వాల్ అల్లుడికి స్థానికంగా విడదీయరాని బంధం



గద్దర్ నివాసం వద్ద జన సందోహం

**హైదరాబాద్ (అల్వాల్) ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రజా యుద్ధనౌక గాయకుడు గద్దర్ ఆకస్మిక మరణంతో అల్వాల్‌లో విషాదం నెలకుంది. మరణ వార్త విన్న ప్రజానికం కళాకారులు వేలాదిగా ఆయన ఇంటికి తరలివచ్చారు. గద్దర్ ఇక లేరనే విషయాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. మూడు రోజులు క్రితం ఆసుపత్రిలో జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్‌తో ఉత్సాహంగా మాట్లాడిన ఫోటోలు మీడియాలో చూసిన వారు నేడు ఆయన లేరనే విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. పార్థివ దేహాన్ని అల్వాల్‌లోని భూదేవినగర్ నివాసానికి తీసుకుని వస్తారని అందరు భావించారు. ప్రజలు ఆఖరి చూపు కోసం ఆపోలో ఆసుపత్రి నుంచి నేరుగా ఎల్‌బి స్టేడియంకు తరలించారు. సోమవారం మధ్యాహ్నం మృతదేహం ఇంటికి చేరుకునే అవకాశం ఉంది. ఆరు దశాబ్దాలుగా స్థానిక ప్రజానికంతో విడదీయరాని బందం ఆయనది. అల్లుడిగా వచ్చి విప్లవ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూనే సామాజిక సేవా కార్యక్రమాలు విరివిగా నిర్వహించారు. పేద బలహీన వర్గాలకు చెందిన వారి పిల్లలు కోసం పాఠశాలను ఏర్పాటు చేశారు. పొట్ట చేత పట్టుకుని జీవనోపాధి కోసం వచ్చిన వేలాది మంది పాలమూరు బిడ్డలను అక్కున చేర్చుకుని ఓ బస్తీనే ఆవిష్కరించారు. పేదలకు ఉచిత వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో కుమారుడిని డాక్టర్ చేశారు. అనారోగ్యంతో కుమారుడు మరణించిన నేపథ్యంలో ఆయన పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. బస్తీలో ప్రభుత్వ సహకారంతో సామాజిక భవనాన్ని నిర్మించప చేశారు. ఐదు దశాబ్దాలుగా స్థానిక ప్రజలకు పెద్ద మనిషిగా ఉన్న గద్దర్ నేడు అనంతలోకాలకు వెళ్ళిపోవడం లోటుగానే చెప్పాలి.

**1975లో అల్వాల్‌కు వచ్చిన గద్దర్**

నిజామాబాద్ జిల్లాలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన గద్దర్ అనంతరం హైదరాబాద్‌లో మెకానికల్ ఇంజనీరింగ్‌ను పూర్తి చేశారు. 1975లో కెనరా బ్యాంక్‌లో క్లర్క్‌గా చేరడం జరిగింది. సంవత్సరం తరువాత అల్వాల్‌కు చెందిన విమలమ్మను వివాహం చేసుకున్నారు. దంపతులకు సూర్యుడు, చంద్రుడు, వెన్నెల ముగ్గురు సంతానం. చంద్రుడు వైద్యుడిగా ఉన్న సమయంలోనే అనారోగ్యంతో మరణించాడు. 1985లో బ్యాంక్ ఉద్యోగానికి రాజీనామా చేశారు. విప్లవ ఉద్యమం తారాస్థాయికి చేరిన నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా( మార్కిస్టు లెనినిస్ట్) పీపుల్స్ వార్ సభ్యుడిగా చేరారు. సాంస్కృతిక శాఖకు నాయకత్వం వహించి గ్రామీణ ప్రాంత ప్రజలులో చైతన్యం తీసుకుని రావడంలో విజయం సాధించగలిగారు. 2010లో ఉద్యమం నుంచి బయటకి వచ్చిన ఆయన అంబేడ్కర్ భావజాలాన్ని ప్రజలు చెంతకు చేరవేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. అప్పటి నుంచి అల్వాల్ ప్రాంత ప్రజలకు మరింత చేరువయ్యారు. డాక్టర్ చదివిన కొడుకు అనారోగ్యంతో మరణించడం ఆయనను బాగా కుంగ తీసింది. కొడుకు పేరుతో సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే సంకల్పంతో మహాబోధి పేరిట పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ చదువుకున్న వారు ఐఎఎస్, ఐపిఎస్, ఇంజనీర్లు, డాక్టర్లుగా ఉన్నత స్థితిలోకి వెళ్ళిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. జీవనోపాధి కోసం నగరానికి వచ్చిన పాలమూరు వాసులు గద్దర్ అండదండలుతో బస్తీ నెలకుంది. భూదేవినగర్ గుడిసె వాసులు బస్తీగా నేడు స్థానికంగా ప్రసిద్ధి.

**మాభూమి నర్సింగ్‌రావు ప్రోత్సాహంతో వెలుగులోకి**

అల్వాల్‌కు చెందిన ప్రముఖ దర్శకుడు బి.నర్సింగ్‌రావు ప్రోత్సాహంతోనే కళాకారుడిగా గద్దర్ వెలుగులోకి వచ్చారనే చెప్పాలి. గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్ రావు. ఆసర రిక్షా అనే పాట గద్దర్ రాసిన మొదటి పాట కాగా ఆల్బమ్ పేరు గద్దర్ కాగా అదే పేరు ఆయనకు స్థిరపడింది. దర్శకుడు నర్సింగ్‌రావు నిర్మించిన పోరాట యోధుడు అనే సినిమాలో యాదగిరి పాత్రను పోషించారు. బండెనెక బండి కట్టి అనే పాట గద్దర్ పాడిందే.

**కాల్పులు జరిగింది అల్వాల్‌లోనే..**

1997లో గద్దర్‌పై కాల్పులు అల్వాల్‌లోని ఆయన నివాసంలోనే జరిగాయి. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చేసిన ఆయన బతికి బయట పడ్డారు. నేటికి ఆయన శరీరంలో ఒక బుల్లెట్ ఉంది. ప్రధానంగా అప్పటి నుంచే ఆయన ఆరోగ్య పరిస్థితి దిగజారుతూ వచ్చింది. తెలంగాణా ఉద్యమంలో కీలకంగా పాల్గొన్నారు. జైబోలో తెలంగాణా పాట ఉద్యమానికి మరింత ఊపిరి పోసింది. ఉత్తమ గాయకుడిగా ఆపాటకు 2011లో నంది అవార్డు లభించింది. స్థానికంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుని వెళ్ళే క్రమంలో ఆయన ఎంతో శ్రమించారు. అల్వాల్‌లోని అన్ని వర్గాల ప్రజలను మమేకం చేసి ప్రత్యేక రాష్ట్రం ద్వారా జరిగే లాభాన్ని సభలు ద్వారా విశదీకరించారు. ప్రత్యేక రాష్ట్రంపై పెద్దగా ఆసక్తి చూపని వారిని గుర్తించి వారిని ఉద్యమంలోకి తీసుకుని రావడంలో విజయం సాధించారు.

**గద్దర్ చివరి కోరిక తీర్చనున్న కుటుంబసభ్యులు**

చనిపోయిన తరువాత తనకు ఎంతో ఇష్టమైన మహాబోధి పాఠశాలలో అంత్యక్రియలు నిర్వహించాలని గతంలో గద్దర్ కుటుంబ సభ్యులను కోరినట్లు తెలిసింది. మూడు దశాబ్దాలు క్రితం పేద పిల్లలు విద్యాభ్యాసం కోసం పాఠశాలను ఏర్పాటు చేశారు. మంగళవారం మధ్యాహ్నం వరకు పార్థివ దేహం ప్రజలు సందర్శనార్థం ఎల్‌బి స్టేడియంలోనే ఉంచనున్నారు. మంగళవారం అల్వాల్‌లోని మహాబోధి పాఠశాలలో అంత్యక్రియలు జరపడానికి కుటుంబ సభ్యులు సమాయత్తం అవుతున్నారు. ప్రజా గాయకుడు ఆఖరి చూపు కోసం వేలాదిగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉంది.



ఆదివారం రాజ్‌భవన్‌లో ప్రొ.జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న గవర్నర్ తమిళిసైసౌందరరాజన్

## ఉద్యమ, ప్రజాగాయకుడు గద్దర్‌కు వామపక్షాలు సంతాపం

### కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఉద్యమ నాయకుడు, ప్రజా గాయకుడు గద్దర్ మరణం పట్ల వామపక్షాలు సంతాపం ప్రకటించాయి. గద్దర్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని ప్రకటించాయి. ప్రజా యుద్ధనౌక గద్దర్‌మరణం యావత్ ప్రజానీకానికి, ప్రత్యేకించి తెలంగాణకు తీరని విఘాతాన్ని కలిగించిందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఒక అరుణతార నేలకు ఒరిగినట్టుగా, ఎర్రని సూర్యుడు మసకబారినట్టయిందన్నారు. ఎన్నికల బ్యాలెట్ సిస్టం వచ్చినప్పటి నుంచి అందరిని కలిసినప్పుడు కొన్ని అపోహలు వచ్చినా చివరకు కమ్యూనిస్టుగా ఉండాలని గద్ధర్ భావించారని కూనంనేని గుర్తు చేశారు. గద్దర్ గత నెల 31న ఫోన్ చేశారని హాస్పిటల్‌లో ఉన్నానని చెప్పారని.. ఏమీ కాదని ఈ నెల 7న కలుస్తానని చెప్పానని.. కానీ ఇంతలోనే ఇలా జరగడం తీవ్ర విచారం కలిగించిందన్నారు. గద్దర్ విప్లవ బాటలో అందరూ నడవాలని, గద్దర్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి తరపున సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

**గద్దర్ మృతికి సిపిఎం సంతాపం**

విప్లవ కవి, రచయిత, ప్రజా గాయకుడు గద్దర్ అలియార్ విఠల్‌రావు మృతికి సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం తెలిపింది. గద్దర్ గుండెకు సంబంధించిన సమస్యలతో హాస్పిటల్లోఓ చేరి చికిత్స పొందుతూ ఆదివారం మరణించారని.. ఆయన మృతికి సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీపీఎం అధ్వర్యంలో నిర్వహించిన మహాజన పాదయాత్రతోపాటు.. టి- మాస్ వేదిక అధ్వర్యంలో జరిగిన అనేక సభల్లో గద్దర్ పాల్గొని ప్రజా ఉద్యమాలకు మద్దతు ఇచ్చారని వారు గుర్తు చేశారు. అణగారిన వర్గాల కోసం అనేక పాటలు రాయడంతోపాటు తన ఖట, పాట ద్వారా ప్రజా యుద్ధనౌకగా పేరు పొందారని గుర్తు చేశారు. గద్దర్ మరనం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా గాయకుడు, కమ్యూనిస్టు ఉద్యమ నేత గద్దర్ మృతికి తెలంగాణ రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం సంతాపం ప్రకటించింది. ప్రజా సమస్యలపై అనేక పాటలు పాడి ప్రజలను చైతన్యం చేసిన గద్దర్ మృతి పేద ప్రజానీకానికి తీరని లోటని రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చక్రవర్తుల శ్రీనివాస్ సంతాపం ప్రకటించి.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గద్దర్‌పై హత్యాయత్నం కేసు ఒక మిస్టరీ

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు గద్దర్ ఆకస్మిక మరణం అన్ని వర్గాల వారిని కలిచి వేసింది. పోలీసులతో దశాబ్దాల పాటు పోరాడిన వ్యక్తిగా గ ద్దర్ రికార్డుల కెక్కడంతో పాటు 1997 ఏప్రిల్ ఆరవ తేదీన ఆయనపై జరిగిన హత్యాయత్నం కేసు నేటికీ ఒక మిస్టరీగా మిగిలి పోయింది. అల్వాల్ పరిధిలోని వెంకటా పురంలో గల తన ఇంట్లో వుండగా గద్దర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపగా ఆయన ఒంట్లో ఐదు బుల్లెట్లు దూసుకుపోయాయి. గద్దర్‌ను వెంటనే గాంధీ ఆ సుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. ఆయన ఒంట్లోని నాలుగు బుల్లెట్లను తొలగించారు. అయితే ఐదవ బుల్లెట్ వెన్నముకలో వుండి పోవడంతో దానిని తొలగించలేక పోయారు. దీంతో బుల్లెట్‌తోనే గద్దర్ ఇంతకాలం సావాసం చేశారని సన్నిహితులు చెబుతుంటారు. గద్దర్‌పై హత్యాయత్నం కేసు అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అప్పట్లో పీపుల్స్ వార్ పార్టీ ఆధ్వర్యంలో నక్సలైట్ల కదలికలు ఉమ్మడి ఎపిలో చురుకుగా వుండేవి. నక్సలైట్లకు పోలీసులకు మధ్యన అనేకసార్లు ఎ దురు కాల్పుల ఘటనలు చోటుచేసుకునేవి. ఇదే సమయంలో గ్రీన్ టైగర్స్ పేరిట ఒక విభాగం నక్సలైట్లను, పౌర హక్కుల నాయకులను, నక్సల్స్ సానుభూతిపరులపై దాడులు చేసింది. కొన్ని ఘటనల్లో గ్రీన్ టైగర్స్ విభాగంలో వున్న సాయుధ దళం చేతిలో హక్కుల సంఘాల నాయకులు, నక్సలైట్లు, వారి సానుభూతిపరులు హత్యకు గురైన ఉదంతాలు కూడా వున్నాయి. అప్పట్లో నల్లమల అడవులను కేంద్రంగా చేసుకుని గ్రీన్ టైగర్స్ సాయుధ దళం పనిచేసేది. సరిగ్గా ఈ సమయంలోనే గద్దర్‌పై ఆ యన ఇంట్లోనే కాల్పులు జరిగాయి. కాల్పుల ఘటనలో తీవ్రంగా గాయపడ్డ గద్దర్ తృటిలో ప్రాణాలు దక్కించుకున్నారు.

కాగా గద్దర్‌పై కాల్పులు జరిపిన వారిపై చర్య లు తీసుకోవాలని, ఈ కాల్పులకు గ్రీన్ టైగర్స్ సాయుధ దళం కారణమని, వీరంతా పోలీసులేనని పౌర హక్కుల సంఘాల నేతలతో పాటు గద్దర్ కూడా ఆరోపించారు. ఇదే అంశంపై అప్పట్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని అల్వాల్ పోలీసు స్టేషన్ (ప్రస్తుతం రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో వుంది)లో వారంతా ఫిర్యాదు చేశారు. అయితే గద్దర్ సహా పౌర హక్కుల సంఘాల నేతలు ఫిర్యాదు చేసినట్లుగా పోలీసులపై కాకుండా గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపినట్లు కేసు నమోదు చేశారు. చివరకు ఈ కేసు పదేళ్ల పాటు విచారణ సాగి 2007లో నిందితులెవరన్నదీ తేలని కారణంగా మూసివేసినట్లు పోలీసులు ప్రకటించారు.

గద్దర్‌పై జరిగిన హత్యా యత్నం కేసు మూసివేసేనాటికి అల్వాల్ పోలీసు స్టేషన్ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో వచ్చింది. దీని తరువాత 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తనపై జరిగిన హత్యాయత్నం కేసును మళ్లీ తెరవాలని గద్దర్ రాష్ట్ర సర్కారును పలుమార్లు కోరినా ప్రయోజనం లేకుండా పోయింది. మరోవైపు అల్వాల్ పోలీసులు మాత్రం గద్దర్‌పై జరిగిన హత్యాయత్నం కేసు ఇప్పటికీ వి చారణలోనే వుందని చెబుతుండడం విశేషం. అయితే గద్దర్‌పై హత్యాయత్నం జరిగి 27 యేళ్లు దాటిన తరుణంలో నాటి కేసును పోలీసులు తిరిగి విచారించే అవకాశాలు లేవని వారంటున్నారు.



ప్రసంగిస్తున్న రాష్ట్రష లోకాయుక్త జస్టిస్ సివి రాములు

### సమాజాభ్యుదయానికి కృషిసల్పిన మహనీయుల స్మరణతో

## ఆయా ప్రాంతాలు ప్రవర్ధమానం

### రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ సివి రాములు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 6, ప్రభాతవార్త:** సమాజాభ్యుదయం కోసం పాటుపడిన మహనీయులను స్మరించుకోవడం ద్వారా ఆ ప్రాంతం వర్ధిల్లు తుందని తెలంగాణ లోకాయుక్త జస్టిస్ సీవీ.రాములు అన్నారు. 800 సంవ త్సరాల పూర్వ చరిత్ర కలిగిన బసవేశ్వరుడి బోధనలను తెలుసుకోవడం సంతో షంగా ఉందని అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర వీరశైల లింగాయత్, లింగ బలిజ సంఘం, ఆర్‌విఎల్ఎల్‌బిఎస్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ సభ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప అధ్యక్షతన జరిగింది. పురస్కారాలను ప్రదానం చేసిన అనంతరం జస్టిస్ సీవీ. రాములు మాట్లాడుతూ విద్యలో రాణించిప్పుడే సమాజం పురోగమించడంతో వర్ధిల్లుతుందన్నారు. పిల్లలకు చిన్ననాటి నుండే మహనీయుల చరిత్రను తెలపడం ద్వారా మంచి మార్గంలో పయనించే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా యోగ లాంటి సాధనాలపై దృష్టిని కేంద్రీకరించే సంప్రదాయాన్ని కొనసాగించాలని, అలా చేస్తేనే జీవితంలో మంచిమార్గంలో పయనిస్తారన్నారు. యోగ చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, మేధాశక్తిని పెంచుకునే అవకాశం ఉంటుందని, విశ్వాసాన్ని పొందుతారన్నారు. విద్య సంస్కారాన్ని నేర్పుతుందని అన్నారు. వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ వీరశైల లింగాయత్, లింగ బలిజ విద్యార్థినీ విద్యార్థుల అభ్యున్నతి కోసం సంఘం అన్నివిధాలుగా తోడ్పాటును అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలోని వీరశైవ లింగాయత్‌లను, లింగ బలిజలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చే అంశంపై కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్‌ను కలవడం జరిగిందని, రాష్ట్రంలో వీరశైవ లింగాయత్‌ల స్థితిగతులను రాష్ట్రంలోని 90శాతం పేదలున్నారని, విద్యార్థులున్నారని, యువత విద్య, ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని మంత్రి దృష్టికి తీసుకురావడంజరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2009లో వీరశైవ లింగాయత్‌లను బీసీలో కలిపినా 14 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జాబితాలో చేర్చలేదని తెలిపారు.ఇదే అంశంపై కేంద్ర బీసీ కమిషన్‌చైర్మన్‌ను కలిశామన్నారు.

## ములుగు జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం

### ఇద్దరు దుర్మరణం.. ఒకరి పరిస్థితి విషమం

**ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో ఆదివారం తెల్లవారు జామున పస్రా నుండి ములుగు వైపు మరో లారీని ఓవర్ టేక్ చేస్తూ అజాగ్రత్తగా అతి వేగంగా వచ్చిన ఇసుక లారీ బైక్‌ను ఢీ కొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడగా ఇద్దరు యువకులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషాదకర సంఘటన ములుగు మండలం జంగాలపల్లి సమీపంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడం జిల్లా గుండాల మండలం రోల్లగడ్డ తండా గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు బైక్ పై హైదరాబాద్ నుండి ములుగు మీదుగా స్వగ్రామానికి రాయల్ ఇన్‌ఫీల్డ్ బైక్‌పై శనివారం రాత్రి 11 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి వెళ్తున్నారు. ఈ క్రమంలో జంగాలపల్లి సమీపానికి రాగానే తెల్లవారు జామున 3 గంటల సమయంలో వీరి బైక్‌ను ఇసుక లారీ టిఎస్ 07 యుజి 0239 నెంబర్ గల లారీ ముందు ఉన్న లారీ ని ఓవర్ టేక్ చేసుకుంటూ అజాగ్రత్తగా, అతివేగంగా నడుపడం వలన ఢీకొట్టింది. గమనించిన స్తానికులు 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని 108 ములుగు ప్రభుత్వాసుపత్రికి తరలించగా భూక్య రాంబాబు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మిగతా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా డాక్టర్లు సలహా మేరకు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ పవన్ కళ్యాణ్ మృతి చెందాడు. నితిన్ కుమార్ ఎంజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుల సోదరుడు గుగులోతు బాలాజీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన ఇసుక లారీ రంగారెడ్డి జిల్లాకు చెందగా డ్రైవర్ మద్దెల పాండుగా గుర్తించినట్లు తెలిసింది.

## సిఎంకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల కృతజ్ఞతలు



### గతం కంటే ఎక్కువ ఐఆర్ ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేసిన సంఘాలు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో రెండవ పీఆర్‌సీని నియమిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి. తెలంగాణ శాసనసభ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్రం సాధించిన ప్రగతిని వివరిస్తూ తన ప్రసంగంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లతోపాటు భారతదేశానికే ఆదర్శంగా నిలిచేవిధంగా ఇతర చిరుద్యోగులైన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా 30 శాతం ఫిట్‌మెంట్‌ను అమలు పరిచిందని తెలంగాణ రాష్ట్రంలో 2వ పీఆర్‌సీని త్వరలోనే నియమి స్తామని, అంతేకాకుండా మధ్యంతర భృతిని కూడా ప్రకటిస్తామని తెలిపిన సందర్భంగా పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌లు ఆదివారం అసెంబ్లీలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగులతోపాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అందరినీ సంతృప్తి పరిచే విధంగా పీఆర్‌సీని ముఖ్యమంత్రి ప్రకటిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఉద్యోగులకు కష్టాలు రాకుండా సిఎం చూసుకుంటారు**

**ఉద్యోగ జెఎసి చైర్మన్ రాజేందర్, సెక్రటరీ జనరల్ మమత**

జుప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలేనని, దేశం అబ్బురపోయే విధంగా మళ్లీ ఉద్యోగులకు వేతనాలు పెంచుతామని అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ప్రకటించడం సంతోషకరమని, ప్రభుత్వంతో స్నేహపూర్వక మద్దతు ఉందని మరోసారి రుజువు అయిందని ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మామిళ్ల రాజేందర్, సెక్రటరీ జనరల్ మమత తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గతంలోనే ఒకసారి 43 శాతం మరోసారి 30 శాతం వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని వారు గుర్తు చేశారు. అసెంబ్లీలో సీఎం కేసీఆర్ మాట్లాడిన సందర్భంలో ఉద్యోగుల గురించి ప్రస్తావించినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యోగులను బాగా చూసుకుంటారనే నమ్మకం తమకు ఉందని ఉద్యోగ జేఏసీ నేతలు ప్రకటించారు. ఉద్యోగుల శ్రమను గుర్తించి, వివిధ శాఖలను ఉద్దేశించి పనితీరును ప్రశంసించినందుకు సీఎం కేసీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువులో దూకి విద్యార్థి ఆత్మహత్య

### ప్రిన్సిపాల్ వేధింపులే కారణమా?

**చుంచుపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండలంలోని విద్యానగర్ పంచాయతీ పరిధిలోని చింతలచెరువులో దూకి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన బందువులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... మండలంలోని విద్యానగర్ పంచాయతీ పరిధిలోని రాంనగర్‌కు చెందిన ఎండీ రెహాన్ (19) కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు.



రెహాన్ (ఫైల్)

గత రెండు రోజుల క్రితం కాలేజీకి సెల్‌ఫోన్ తీసుకొని వెళ్లగా అది గమనించిన కాలేజీ ప్రిన్సిపాల్ ఆ విద్యార్థిని మందలించి తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయాన్ని వివరించారు. తండ్రి ఇంకొకసారి ఇలా జరగదని ప్రిన్సిపాల్‌ని వేడుకున్నాడు. ఇదిలా ఉండగా ఆ రోజు నుంచి విద్యార్థి రెహాన్ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా ఆదివారం చెరువుకట్టపై స్థానికులు అటు వైపు నడుచుకుంటూ వెళ్తుండగా చెరువులో మృతదేహం తేలి ఉండటాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో శవాన్ని బయటికి తీయగా అది రెహాన్‌గా స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని వెంటనే తండ్రికి, మామకి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇదిలా ఉండగా కాలేజీ ప్రిన్సిపాల్ వేదించడం వల్లనే రెహాన్ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వం దవాఖానకు తరలించారు.

## బలహీనత దాచుకోవడానికి 'బి'టీమ్ ప్రచారం

- రాష్ట్ర అభివృద్ధికి కోకాపేట ఒక తూనిక రాయి
- ఎంఐఎం శాసనసభ ఫ్లోర్‌లీడర్ అక్బరుద్దీన్ ఒవైసి



**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** స్వాతంత్రం సిద్ధించి 75 యేళ్లలో కాంగ్రెస్ మైనార్టీలకు, అణగారిన హిందువులకు అన్యాయం చేసిందని ఆనాటి నుంచి నేటికి దేశ జైళ్లలో అత్యధికులు ముస్లింలు మగ్గిపోతు న్నారని దేశంలో విద్వేషం నింపే బిజెపి,కాంగ్రెస్‌లకు ప్రత్యా మ్నాయంగా స్వతంత్ర రాజకీయా భిప్రాయం వుండే బిఆర్ఎస్, ఏఐఎంఐఎంలను బి టీమ్ గా దుష్ప్రచారం చేస్తున్నారని రెండు పార్టీలను దుయ్య బట్టారు. 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం- స్వరాష్ట్రంలో సాధించిన ప్రగతి'పై లఘు చర్చను ఆయన ప్రారంభిస్తూ మా తల్లి,చెల్లి, మహిళలు అణగారిన వర్గాలు సురక్షి తంగా ఆత్మగౌరవంతో, స్వేచ్ఛగా జీవించే వాతావర్ణం కలిగిన తెలంగాణ రాష్ట్రీయుడిగా గర్వంగా తలెత్తుకుంటు న్నామని రాగద్వేషాలు లేని సమన్యాయం పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు అభినంద నలు అని ఆయన అన్నారు.సమర్థ పాలన వల్ల తలసరి ఆదాయం 3,12,198 రూపాయలకు పెరిగిందని ఆయన చెప్పారు . కాళేశ్వరం ద్వారా అద్భుతంగా నీరు వస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు.పదిలక్షల సిసి టీవి కెమెరాలు పర్యవేక్షణలో తెలంగాణ నేరరహిత సమాజంగా మారిందని ఆయన కొనియాడారు. ముస్లింలు కిరాయిదారులు కాదని దేశంలో భాగస్వామ్య యజమానులే అని ఆయన ఆవేశంగా చెప్పారు. దేశవ్యాప్తంగా ద్వేషం హింస చెలరేగిపోతుంటే తెలంగాణలో ప్రేమ, సౌభ్రాతృత్వంతో గంగా జమునా తహజీబ్ వలే ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.శాంతిభద్రలు సజావుగా వుండటం వల్లే కోకాపేటలో ఎకరా భూమి వందకోట్ల రూపాయలకు అమ్ముడు పోయిందని అన్నారు. బేటి బచావో బేటి పడావో నినాదంకు మాత్రమే కేంద్రంలోని బిజెపి పరిమితమైందని హిజాబ్ ధరించి బాలికలను పాఠశాలల నుంచి వెళ్ళగొడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగణలో ముస్లిం విద్యార్థులకు దేశంలో బుల్డోజర్‌లతో ఇళ్ళను కూలగొడుతుంటే తెలంగాణలో డబుల్ బెడ్ రూమ్‌ల ఇళ్ళను నిర్మిస్తున్నారని ఆయన కెసిఆర్ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. రాజస్థాన్, హర్యానా మణిపూర్‌లో శాంతిభద్రలు దిగజారి ప్రజలు అభద్రతతో జీవిస్తున్నారని ఆయన అన్నారు. రాజస్థాన్ ట్రైన్‌లో కాల్పులలో చనిపోయిన కుటుంబంకు కెటిఆర్ ఆపన్నహస్తం అందించి ప్రేమను పంచినారని పాలనలో మానవీయత ప్రదర్శించే కెటిఆర్‌కు అభినందనలు తెలిపారు. దేశంలో ఓట్ల కోసం ప్రజలను విభజించి ద్వేషం పెంచితే తెలంగాణలో సంక్షేమ పథకాలతో ప్రజలలో ప్రేమను పంచుతున్నారని ఆయన చెప్పారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, కాళేశ్వరం ప్రాజెక్టునీళ్ళు, ఇరువై నాలుగు గంటల కరెంటు వంటి సంక్షేమ పథకాలు ఈ రాష్ట్ర పాలకుడి తీరుకు గీటురాయని దేశంలోనే అత్యుత్తమ పాలన తెలంగాణలో వుందని అన్నారు.ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలని ఆయన కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలగించిన 250 హోమ్‌గార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. వక్ఫ్‌బోర్డు భూముల ఆక్రమణలపై సిఐడి విచారణ వేగవంతం చేసి నేరస్తులకు సంకెళ్ళువేసి కఠినంగా శిక్షించాలని కోరారు.ఉమ్మడి సివిల్ కోడ్‌ను బిఆర్ఎస్ వ్యతిరేకించడం లౌకిక విలువలకు కెసిఆర్ ఇచ్చేప్రాధాన్యతను వ్యక్తీకరణ చేస్తుందని కితాబు ఇచ్చారు.

## విద్యార్థి ఉద్యమకారుల గుర్తింపునకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జెఎసి డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 6,ప్రభాతవార్త:** మలిదశ తెలంగాణ ఉద్యమంలో యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారులు పోషించిన పాత్ర యావత్ తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిందని అందులో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుల పాత్ర వెలకట్టలేదని కెయూ జేఏసీ నాయకులు అన్నారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ డా.సాధు రాజేష్, కన్వీనర్ డాక్టర్ ఫిరోజ్ ఫాసా షేక్‌లు మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల త్యాగాల గుర్తింపుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000కోట్లు కేటాయించాలన్నారు. మలిదశ ఉద్యమానికి తొలిఅడుగు కాకతీయ యూనివర్సిటీలోనే పడిందని తెలంగాణ ఉద్యమంలో అనేక కీలక ఘటనలు కేయూ కేంద్రంగా చోటు చేసుకున్నాయన్నారు.

అయితే ఉస్మానియా యూనివర్సిటీలోని విద్యార్థి నాయకులను గుర్తించి పలువురుకి పదవులు ఇచ్చిన ప్రభుత్వం కెయూలోని విద్యార్థులను విస్మరించిందన్నారు ఉద్యమంలో లాఠీ దెబ్బలు తిని ,పోలీసుల కేసులు, జైలు జీవితం, బైండోవర్ కేసులతో గత ఐదేళ్లుగా విలువైన జీవితాలను కోల్పోయారన్నారు. తమ త్యాగాలను సిఎం కెసిఆర్ గుర్తించి వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉత్తరాఖాండ్ రాష్ట్రం ఉద్యమకారుల సంక్షకేమానికి అమలు చేస్తున్న ప్యాకేజీని తెలంగాణలో కూడా అమలు చేయాలన్నారు.

ఒక్క శత్రువు కూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# ఇమ్రాన్ మెడకు చుట్టుకున్న తోషాఖానా

ఉగ్రవాదం, ఉగ్రసంస్థలకు సాయం, ఉగ్రస్థావరాలకు అనుమతులు వంటి వాటితో ప్రపంచదేశాల్లో అప్రతిష్టపాలయిన దాయాది పాకిస్థాన్ ఇపుడు అంతర్గత అవినీతి, అస్థిరతతో కొట్టుకుంటున్నదని స్పష్టంగా తెలుస్తోంది. రాజకీయ పార్టీలనేతలపై ఒకరికొకరు కేసులు బనాయించుకోవడం ద్వారా మళ్లీ ఎన్నికల్లో పోటీకి అర్హత లేకుండా చేయాలనే లక్ష్యంతోనే ఇపుడు పాకిస్థాన్‌లో ప్రభుత్వం నడుస్తోందని జరుగుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పరిస్థితి ఇపుడు అదేరీతిలో ఉంది. పదవీచ్యుతుడు అయిన తర్వాత దాదాపు 140కిపైగా కేసులు ఆయనపై నమోదుకావడం ఒక్కొక్క కేసు విచారణలో ఆయనకు శిక్షలు ఖరారు కావడం, ఆపై ఆయన అప్పీలుకు పోవడం వాటిని కొన్నింటిని విచారణ పెండింగ్‌లో ఉంచడం వంటివి తరచూ జరుగుతోంది. 70 ఏళ్లక్రికెటర్ రాజకీయ వేత్త రాజకీయ జీవితంలోకివచ్చి ప్రధాని పదవిని చేపట్టిన ఇమ్రాన్‌పై కేసులు తామరతుంపరులుగా నమోదయ్యాయి. వీటిలో కొన్ని అభియోగాలు రుజువయ్యాయి కూడా. ఇపుడు తోషాఖానా కేసులో ఆయనకు మూడేళ్ల జైలుశిక్ష పడింది. ప్రముఖుల విదేశీ పర్యటనల్లో వచ్చిన బహుమతులను తీసుకుని ప్రభుత్వ కోశాగారంలో భద్రపరచాల్సి ఉంటుంది. అంతవరకూ బాగానే ఉంది. అలా భద్రపరిచిన వాటిలో తనకు ఇష్టమైన వాటిని తక్కువ ధరకు కొనుగోలుచేసి విదేశీ మార్కెట్లలో వాటిని అత్యధిక ధరలకు విక్రయించారని ఇమ్రాన్‌ఖాన్‌పై ప్రస్తుతసంకీర్ణ ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది. అవినీతి కేసులు విచారించే పాకిస్థాన్ అవినీతినిరోధక విభాగం ఈ కేసులు నమోదు చేసింది. ఇపుడు దిగువకోర్టులో విధించిన శిక్షపై ఆయన అప్పీలుకు అవకాశం ఇచ్చినా వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించడంతో పాకిస్థాన్ రక్షణ విభాగం ఆయన్ను అరెస్టుచేసింది. ఇస్లామాబాద్ జిల్లాలోనిసెషన్స్ న్యాయమూర్తి ఆయనపై లక్ష రూపాయలు జరిమానా కూడా విధించారు. జరిమానా విధించని పక్షంలో ఆయన్ను మరో ఆరునెలలు జైలులోనే ఉండాలని కూడా ఆదేశాలు జారీచేసారు. కేసు తీర్పు వెలువరించే సమయంలో ఇమ్రాన్ కోర్టులో లేకపోయినా ఆయన పరోక్షంగా తీర్పు వెలువడింది. శిక్ష తీర్పు వెలువడినా తాము ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు చేస్తామని ఇమ్రాన్ చెప్పకనే చెప్పారు. కేవలం ఈ ఒక్క కేసు మాత్రమే కాదు ఇపుడు పాకిస్థాన్ ప్రభుత్వం ఇమ్రాన్‌పై నమోదయిన కేసులన్నింటినీ తిరగదోడుతోంది. ఒకప్పుడు మాజీ ప్రధాని ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది. హవాలా పత్రాల్లో నవాజ్‌షరీఫ్ పాత్ర ఉందన్న అభియోగాలపై మాజీ ప్రధానిగా ఉన్న నవాజ్‌ను అప్పట్లో అరెస్టు చేయాలని కూడా చూసిన సంగతి తెలిసిందే.

పాక్‌లో పాలక ప్రభుత్వాలకు ఇదేమీ కొత్త కాదు. నాటి మేజర్ జనరల్ భుట్టోనుంచి, బేనజీర్‌భుట్టో, తర్వాత వచ్చిన ఫర్వేజ్ ముషారఫ్,నవాజ్‌షరీఫ్, ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వా ల్లో సైతం ఇదే వ్యవస్థ నడిచింది. పాక్‌పాలక యంత్రాం గంలో సైనిక తోడ్పాటు కూడా ఎక్కు వగానే ఉంటుంది. మిలిటరీ మద్దతుతో నడిచే ప్రభుత్వాలు కొంతకాలం కొన సాగాయి. తర్వాత మిలిటరీ అధిపతులే ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకుని పాలించారు. ఇపుడు తాజాగా పాకి స్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌పై తోషాఖానా కేసుబలమైన ఆరోపణలతో రుజువయిందనే భావించాలి. ఇదే కేసు కాకుండా ఉగ్రవాదం, హింస, దైవ దూషణ, అవినీతి, హత్య ఇలా పలురకాల అభియోగాలపై సుమారు 140కిపైగా కేసులు ఇమ్రాన్‌ఖాన్‌పై విచారణకు రానున్నాయి. ఇపుడు ఈ తోషాఖానా కేసు పాక్ రాజకీయాల్లో కీలకంగా మా రింది. ఆదేశ ఎన్నికల సంఘం ఇమ్రాన్‌పై అనర్హత వేటు వేసింది. సరైన నివేదికలు అందించలేదన్న అభియోగాలు ఆయన్ను వెంటాడాయి. పిటిఐ పార్టీ అధినేతగా ఉన్న ఇమ్రాన్ ఖాన్‌పై ఇస్లామాబాద్ హైకోర్టు కూడా తీర్పును రిజర్వు చేసింది. ప్రత్యర్థుల కంటే ఈ కేసులో ఎన్నికల కమిషన్ కీలకంగా వ్యవహరించింది. ఇసిపిగా పిలుచుకునే ఎన్నికల సంఘం పాక్ మాజీ ప్రధానిపై క్రిమినల్ ఫిర్యాదులు చేసింది. విదేశీ పర్యటనల్లో తనకు వచ్చిన బహు మతులను కావాలనే ఆయన దాచిపెట్టారని అందుకు ఆధారాలు బలంగా చూపుతున్నట్లు వాదించింది. ప్రధానిగా ఉన్న హయాంలో ఆయన పలుదేశాల్లో పర్యటించారు. ఆ సమయాల్లో విదేశీ అధినేతలు ఇచ్చిన విలువైన బహుమతులను ఆయన ఖజానాకు ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ తన పరంచేసుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. అవిశ్వాస తీర్మానంతో పదవీచ్యుతుడయిన మాజీ ప్రధాని తన ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు అమెరికా కుట్ర చేసిందని కూడా ఆరోపించారు. తన స్వతంత్ర విదేశాంగ విధానాల వల్లనే అమెరికా తన ప్రభుత్వాన్ని కూల్చివేసే కుట్రలు చేసిందని అప్పట్లో ఆరోపించారు. ప్రత్యేకించి రష్యా,చైనా, అఫ్ఘానిస్థాన్‌లపట్ల అనుసరించిన విధానాలు అమెరికాకకు నచ్చకపోవడంవల్లనే తనను పదవీచ్యుతుడిని చేసారని ఆరోపించిన ఇమ్రాన్ ఇపుడు జైలుజీవితానికి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఓపక్క సార్వత్రిక ఎన్నికలకు వెళ్లే యోచనలో ఉన్న పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీ రద్దుకు సమీపంలో ఉంది. ఈదశలో ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన పిటిఐ అధినేతను జైలుకు పంపించడం ద్వారా ప్రస్తుత సంకీర్ణ కూటమి రాజకీయంగాకూడా పైచేయి సాధించినట్లయింది. దిగువ కోర్టు తీర్పు మాత్రమే కావడం వల్ల అప్పీలులో ఇమ్రాన్‌కు ఊరట లభించిన పక్షంలో ఎన్నికల్లో బలమైన ప్రత్యర్థిగా నిలుస్తారనడంలో ఎలాంటి సందేహంలేదు.



గొప్ప మేధ నలుగురూ నడచిన దారిలో నడవదు. అది ఇంతవరకూ ఆవిష్కరించని మార్గాలను అన్వేషిస్తుంది.

-అబ్రహాంలింకన్



శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాలపై ఎక్కువ మక్కువ చూపుతాడు.

-హెర్మన్ మెల్‌విల్

# ప్రజావాక్కు



### మతోన్మాద చర్యలు

హర్యానాలోని నూహ్‌జిల్లాలో గత అర్థరాత్రి చెలరేగిన మతోన్మాద చర్యలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. ఈ కలహాలలో అయిదుగురు అమాయకులు మరణించడంబాధాకరం. విచిత్రం ఏమిటంటే ఈ శోభాయాత్ర ప్రతి యేటా జరిగేదే కానీ ఎప్పుడూ అసలు మతకలహాలకు దారి తీయలేదు. ఈ యేడాది కొందరు విద్వేషకారులు అక్కడ పనిగట్టుకుని మతబీజాలు నాటే పని ప్రయత్న పూర్వకంగా జరిగింది అన్న సమాచారం పట్ల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అప్రమత్తంకావాలి. మన సెక్యూలర్ దేశంలో అన్ని కులాలు, మతాల వారు సామరస్య ధోరణిలో హాయిగా కలిసి మెలిసి జీవిస్తున్న తరుణంలో కొందరు చేపడుతున్న ఇటువంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేయాలి. ఇంతకుముందు అదే రాష్ట్రంలో జైపూర్ నుంచి ముంబై వెళ్తున్న రైలులో ఒకే రైల్వే భద్రతా జవాను నడుస్తున్న రైలులోనే తనపై అధికారిని కాల్చి చంపిన సంఘటన కూడా ప్రజలను భయభ్రాంతులను చేస్తోంది. అట్లే పనిగట్టుకొని సామాజిక మాధ్యమాల ద్వారా కొందరు విద్వేషకారులు ప్రజల్లో ఉద్వేగాలు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నిస్తున్నారు. అటువంటి వారిని అణిచివేసేందుకు కేంద్రప్రభుత్వం ఒక పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఎన్నికల ట్రైలర్‌గా నోటిఫికేషన్లు

ప్రభుత్వ జాబ్ నోటిఫికేషన్లు ఎన్నికల ట్రైలర్‌గా మారిపోయాయి. అవి లేక యువత మరీ ముఖ్యంగా గ్రామీణ యువత భవిష్యత్తు అంధకారంలో పడుతుంది. ధనిక పేదరిక మధ్య అంతరాలను చెరిపేయాలి. అంటే పెట్టుబడులు రాబట్టి ఉద్యోగాలు సృష్టించి అవి యువతకు చేరువయ్యేలా చేయాలి. యువత కూడా సాంప్రదాయ కోర్సులను కాకుండా విభిన్నంగా అభిరుచికి అనుగుణంగా ఉండే కోర్సులను ఎంపిక చేసుకోవాలి.

-జి.వి.సాయికుమార్, పెనుగొలను

### రాజకీయాలకు దూరంగా ఉండాలి

దేశం బాగుపడాలంటే ఏ రాజకీయవాది విద్యార్థుల జోలికి పోకూడదు. విద్యార్థులు కూడా తమ చదువు పూర్తి అయ్యే వరకు చదువు తప్ప మరొక సంగతిని పట్టించుకోకూడదు. విజ్ఞాన సంపదలో నిమగ్నులై, భావిపౌరులుగా సుశిక్షణ పొందేంతవరకు రాజకీయాల్లోపాల్గొనడం, రాజకీయనాయకుల ఆదేశాల ప్రకారం ప్రదర్శనలో పాల్గొనడం విద్యార్థులకు మంచిదికాదు. విద్యార్థులు రాజకీయాలకు దూరంగాఉంటూ, చదువు కుఏమాత్రం అంతరాయం లేకుండాపూర్తి చేసుకోగలుగుతారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ప్రజలు బుద్ధి చెబుతారు

మణిపూర్ మాడిమసయిపోయినా అక్కడి ప్రజలు అవమానాలు ఎదుర్కొంటూ వందల మంది మరణిస్తున్నా, ఆరాష్ట్రం ఎంతటి దారుణ పరిస్థితుల్లో ఉన్నానాకనవసరం, ఐ డోంట్‌కేర్ అంటున్నారుమోడి. ఈవిషయంపై లోక్‌సభలో ఎతంటి గొడవ జరుగుతున్నా కూడా ఆయన పట్టించుకోవడం లేదు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలపై నోరు విప్పి మాట్లాడటం లేదు. అసలాయన సభకెళ్లటం లేదు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నారు. మణిపూర్ ప్రజలను వారి ఖర్మానికి వారిని వదిలి ఎన్నికల్లో గెలుపుకోసం తాపత్రయపడుతున్నారు. నరేంద్రమోడీ బాధ్యతా రాహిత్య ప్రవర్తనను దేశ ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు.

-మిథునం, హైదరాబాద్

### నిబంధనలను పాటించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారి పర్యవేక్షణలో షెడ్యూల్ కులాల పేద విద్యార్థులకు కుటుంబానికి ఒక్కరికే అవకాశాలుకల్పించాలి. ఒకే కుటుంబానికి ఇద్దరు పిల్లలు లబ్ధిపొందడం వలన ధనవంతులు ధనవంతులుగా పేదలు పేదలుగా ఉంటున్నారు. కనుక ప్రతి జిల్లా కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ, సెలెక్ట్ అయిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఇద్దరుసీట్లు పొందిన తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ఒక కుటుంబానికి ఒకే సీటు ఉండే విధంగా నిబంధనలను పాటించాలి. షెడ్యూల్ క్యాస్ట్ వికలాంగుల పిల్లలకు ఇద్దరికీ ఇచ్చి వారి పిల్లలకు అదనంగా కొన్నిసీట్లు కేటాయించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### విద్యుత్ ఛార్జీలు పెంచవద్దు

ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈనాలుగేళ్లలో ఎనిమిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజల నడ్డి విరగ్గొడుతున్నారు. చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు. బోర్లు పనిచేయక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయి కర్షకులపరిస్థితి అగమ్యగోచరంగాతయారైంది. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఛార్జీలు పెంచబోమని, ఇరవైనాలుగు గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయవర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడిమల్లయ్యగా మారడంతోపాటు వేల కోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చే'నేతన్న'కు ఏదీ చేయూత?

*మొట్టమొదటి సారిగా 2017నుంచి ఐదు శాతం జిఎస్టీని చేనేతపై కేంద్రం విధించింది. నాటి నుంచి జిఎస్టీ తొలగించాలని చేనేతకార్మికులు సంఘాలు డిమాండ్లు చేస్తున్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి ప్రధాన మంత్రికి ఉత్తరాలు పంపించారు. చేనేతపై జిఎస్టీ పన్ను తొలగించాలని దాదాపు100 మంది పార్లమెంట్ సభ్యులు మహా వస్త్రలేఖపై సంతకాలు కూడా చేశారు. ఈ ఉద్యమానికి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, 15 రాజకీయపార్టీలు మద్దతు ప్రకటించినా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం చలించడం లేదు.*



డా॥ చిక్కా దేవదాసు

ప్రపంచ వస్త్ర నాగరికతలో భారతీయకట్టు బొట్టుకు ప్రత్యేక స్థానంఉంది. చేతి మగ్గంతో పర్యావరణ సానుకూలంగా తయారుచేసే చేనేత వస్త్రానికి ప్రపంచం అబ్బురపడింది. ప్రపంచంలో వ్యవసాయం తరువాత రెండో అతిపెద్ద ఉపాధిరంగం చేనేత. దానికి అనుబంధ రంగాలున్నాయి. నూతన ఆర్థిక సంస్కరణల అమలుతో భారతదేశం ప్రపంచంలో పెద్దఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగినా దేశంలో సంపద పెరుగుతున్నాకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు అనేక రెట్లు పెరుగుతున్నాగ్రామీణ, వ్యవసాయ, చేనేత రంగాలు మాత్రం శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. శతాబ్దాలుగా దేశసంస్కృతి, సంప్రదాయాలు కళానైపుణ్యానికి నిదర్శనంగా ఉంటున్న చేనేత క్రమంగా ప్రాభవం కోల్పోతుంది. పాలకులు, ప్రభుత్వాల అనాసక్తి చేనేతరంగానికి శాపంగా పరిణమించింది. తెలంగాణ చేనేత వస్త్రాలకు దేశవ్యాప్తంగా ప్రత్యేక స్థానం ఉన్నది. అగ్గిపెట్టెలో ఆరుగజాల చీరను ప్రపంచానికి అందించిన ఘనత తెలంగాణకు దక్కింది. కుట్టులేని అంగీలు, కటింగులేని గాంధీటోపీలు స్వాతంత్ర్య పోరాటానికి అందించిన గొప్పతనం తెలంగాణాది. తెలంగాణ రాష్ట్రంలో చేనేతన్నల జీవితాలు అత్యంత దయనీయంగా మారిపోయాయి. ఆత్మగౌరవం దెబ్బతింది. ఆర్థిక భారం మీదపడింది. ఆకలి మరణాలు పెరిగి చేనేత చేయూతపై మాటలు కోటలు దాటినా ఆచరణాత్మకంగా అమలుకాకపోవడం నేటికి చేనేత బతుకులు మారకపోవడం పాలకుల వైఫల్యం. రాష్ట్ర సాధన కోసం నేతన్నలు తమ ఉనికిని చాటేలా ఉద్యమానికి ఊతమందించారు. తెలంగాణ రాష్ట్రంఏర్పడిన తర్వాత చేనేత రంగానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ వాటిని అమలుపరచడంలో ప్రభుత్వం విఫలమైంది. కాకతీయయోగా టెక్స్‌టైల్స్ పార్క్ అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తామని, శంకుస్థాపనచేసి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి లేకుండా శిలాఫలకాలకే పరిమితమై ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చేనేతవర్గం క్రియాశీలక పాత్ర వహించింది. చేనేతలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేరిస్తే చేనేత పూర్వవైభవం సంతరించుకొని చేనేత కార్మికుల జీవితాలలో వెలుగులు నిండుతాయి. ఆత్మహత్యలు లేని తెలంగాణ నిర్మిస్తామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు 380మందిపై చిలుకు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నా స్పందించకపోవడం విచారకరం. తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలోగాని, మండలంలోగాని ఎక్కడగాని ఒక్క టెస్కో షోరూంలను ఏర్పాటు చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో అనేక పథకాలు ప్రవేశపెట్టినా అందులో చేనేత పథకం చేనేత మిత్రలాంటి పథకాలు నిధుల కొరతతో చేనేత రంగం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. చేనేత కార్మికులు నేసే వస్త్రాల విక్రయాలకు అనుగుణమైన మార్కెట్ ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేకపోవడం, చేనేత కార్మికులకు ప్రభుత్వాలు సరైన సహకారం, పెట్టుబడి వ్యయం అందించకపోవడం వలన చేనేత రంగం నష్టాలబాటలో పయనిస్తూ ఇతర రంగాలలోకి వలస పోతున్నారు. రాష్ట్రంలో నెక్లెస్‌రోడ్‌లో నీరా కేఫ్‌లకు ఇస్తున్న ప్రాధాన్యత చేనేత ఉత్పత్తుల విక్రయాలకు షోరూం ఏర్పాటు చేయకపోవడం దారుణం. నేతన్న నేస్తం పథకం సొంత మగ్గం ఉన్నవారికి మాత్రమే ఇచ్చి, సహకార సంఘాలలో నేసేవారికి మాస్టర్ వీవర్స్ దగ్గర నేసేవారికి నేతన్నహస్తం పథకం ఇవ్వలేదు. గత ఐదేళ్లుగా చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదు. అదే విధంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి గడువు పొడిగిస్తూ పాలక వర్గాలను పర్సనల్ ఇంఛార్జులుగా కొనసాగిస్తూ ఎన్నికలు నిర్వహించకపోవడం వలన వాటి పరిధిలో చేనేత కార్మికులకు చేయూత కరవై అనేక సంఘాలు నష్టాలలో



కూరుకుపోయి కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ సంఘాలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కొత్త చేనేత, మరమగ్గాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసినప్పటికీ విధివిధానాల్లో కార్పొరేషన్లకు స్పష్టత లేకపోవడం చేనేత కార్మికులను మరోసారి మోసం చేయడమే అవుతుంది. ఇతర రాష్ట్రాల్లో జిఎస్టీ 40 లక్షల టర్నోవర్ మించి ఉండే తెలంగాణ రాష్ట్రం 20 లక్షలు దాటితేనే జిఎస్టీ అమలుపరచడం దారుణం. చేనేత కార్మికుడు చనిపోయిన తరువాత ఇచ్చే 'చేనేత బీమా' పథకాన్ని స్వాగతిస్తున్నాం, సంతోషించదగ్గ విషయమే కాని చేనేత కార్మికుడు బతికుండగానే 'చేనేత బంధు' ప్రకటించి తక్షణమే 10లక్షల రూపాయలు అమలు చేస్తే ఆర్థికంగా నిలదొక్కుకొని ఆత్మగౌరవంతో బతకగలరు. ప్రస్తుతం చేనేత వృత్తి గత మూడు సంవత్సరాలుగా కరోనా కారణంగాతీవ్ర ఆర్థిక ఇబ్బంది,అనారోగ్య కారణాల వలన చేనేత కార్మికులు ఆకలి చావులకు, ఆత్మహత్యలకు పాల్పడ్డారు. చేనేతపై కేంద్రం జీరో జిఎస్టీ ప్రకటించేంత వరకు రాష్ట్రప్రభుత్వం చేనేతపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే జిఎస్టీ సొమ్ములో రాష్ట్రంవాటాని పూర్తిగా విరమించుకొని కేంద్రంతో జిఎస్టీపై పోరాడాలి. చేనేతలకు సంక్షేమనిధి ఏర్పాటు చేయాలి. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మిషన్ ఏర్పాటు చేయాలి. ప్రతి చేనేత కార్మికుడికి ప్రభుత్వం పనికల్పించాలి. నెలకు 15వేల రూపాయల జీవన భృతి చెల్లించి ఉపాధి భరోసా ఇచ్చేందుకుగాను బతుకమ్మ చీరలు వంటి పథకాలు చేనేత వృత్తి ఉన్న ప్రతిచోటుకు విస్తరించాలి. లిక్కరుకు పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేతకు ప్రత్యేక పాలసీ ఏర్పాటుచేయాలి. చేనేతకు 1000 కోట్లు కేటాయించాలి. రైతుల మాదిరిగానే నేతన్నలకు కూడా సంవత్సరానికి 36వేల పెట్టుబడి సహాయం అందించాలి. రాష్ట్రంలో చేనేత మ్యూజియం ఏర్పాటుచేయాలి. రాష్ట్రప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్‌లో చేనేత, జౌళి రంగానికి రూ.481.36 కోట్లు కేటాయించింది. దీనిలో నేతన్న బీమాకు 50 కోట్లు, 25.20 కోట్లు కార్యాలయ నిర్వహణకు, జీతభత్యాలకు 100 కోట్లు మించలేదు. గత సంవత్సరం బడ్జెట్‌తో పోల్చి చూస్తే ఎటువంటి మార్పులేదు. కొత్తపథకాల ప్రస్తావనలేదు. చేనేత పరిశ్రమను ప్రోత్సహించిసమగ్ర అభివృద్ధిపర్చాల్సిన రీతిలో అధికార పార్టీగాని, వివిధ రాజకీయ నాయకులకు గాని చిత్తశుద్ధిలేదు. ఫలితంగా చేనేత కార్మికులు బతుకుతెరువు కోసం వలసలుపోవడం తగిన కూలీ గిట్టక నేతన్నలు అప్పులపాలై ఆకలిచావులు, ఆత్మహత్యలు చేసుకోవడం పరిపాటి అయింది. కేంద్రప్రభుత్వం చేనేతలకు సంబంధించిన అన్ని రకాలుగా 46 శాతం టాక్స్ విధించడం, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు రద్దు చేయడం, కేంద్ర పత్తిబోర్డును రద్దుచేయడం, సిల్క్ సబ్సిడీ పూర్తిగా ఎత్తివేయడం,సిల్క్ ధరలు విపరీతంగా పెంచడం, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు కావలసిన వస్త్రాలను చేనేతపై తయారు అయిన వస్త్రాలను కొనుగోలు చేయకపోవడం,1985 చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడం, మహాత్మాగాంధీ బున్‌కర్ బీమా యోజన పథకాన్ని రద్దుచేయడం, ఐసిఐసిఐ లాంబార్డ్‌హెల్త్ స్కీమ్‌ను రద్దు చేయడం, త్రిఫ్ట్ ఫండ్‌పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో చేనేతలు మరింత పాతాళానికి నెట్టివేయబడుతున్నారు. 30 లక్షల చేనేత మగ్గాలపై దాదాపు కోటి మంది చేనేత కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. వీరిఅభివృద్ధి సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం ఈసంవత్సరం కేవలం 200కోట్లు బడ్జెట్‌మాత్రమే కేటాయించింది. చేనేతలకు సంబంధించిన పట్టు,నూలు, రంగులు అన్ని రకాలపై జిఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలి. చేనేత వస్త్రాలు, ఉత్పత్తులు, ముడి సరుకులపై పూర్తిగా జీరో జిఎస్టీ ప్రకటించాలి. జిఎస్టీ నుంచి చేనేత రంగానికి సంబంధించిన వస్త్రాలు, ఉత్పత్తులు, ముడి సరుకులపై మినహాయించి చేనేత కార్మికులను ఆదుకోవాలని పదేపదే ఆందోళనలు చేస్తున్నా, పలు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి విజ్ఞప్తులు చేస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెడుతూ వస్తుంది. చేనేతలను ఇంత నిర్లక్ష్యం చేసిన కేంద్రసర్కార్ చేనేత రంగంపై మరోసారి దొంగ దెబ్బకొట్టింది. ఇప్పుడు గుజరాత్ వ్యాపారులు అడిగిందే తడవుగా సూరత్ జరీ, ఇమిటేషన్ జరీలపై జిఎస్టీని తగ్గించింది. ఈ మేరకుతాజా జిఎస్టీ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం చేయడం ఇతర రాష్ట్రాలు తెలుగు రాష్ట్రాల్లోని చేనేతకార్మికులను మోసం చేయడం సరికాదు. చేనేత మగ్గంపై తయారు చేసే వస్త్రాలపై విధిస్తున్న పన్నులు ఒకే స్లాబ్ కింద ఉండకూడదని దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులు పోరాటాలుచేస్తున్నా, పవర్‌లూమ్స్‌తో హ్యాండ్లూం పోటీపడలేదని తెలిసి కూడా కేంద్రం ఆ రెండింటిని ఒకే ఘాటన కట్టడంతో తీవ్రనష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ విధంగా చేనేతలను ఆదుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవాన్నిప్రకటించి అధికారికంగా నిర్వహించడం విడ్డూరంగా ఉంది. మొట్టమొదటి సారిగా 2017నుంచి ఐదు శాతం జిఎస్టీని చేనేతపై కేంద్రం విధించింది. నాటి నుంచి జిఎస్టీ తొలగించాలని చేనేతకార్మికులు సంఘాలు డిమాండ్లు చేస్తున్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి ప్రధాన మంత్రికి ఉత్తరాలు పంపించారు. చేనేతపై జిఎస్టీ పన్ను తొలగించాలని దాదాపు100 మంది పార్లమెంట్ సభ్యులు మహా వస్త్ర లేఖపై సంతకాలు కూడా చేశారు. ఈ ఉద్యమానికి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, 15 రాజకీయపార్టీలు మద్దతు ప్రకటించినా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం చలించడం లేదు. ●

(రచయిత: జాతీయఅధ్యక్షులు చేనేత వర్గాల చైతన్యవేదిక)

# హింసోన్మాదాన్ని అరికట్టలేమా?

ఐ.పి.రావు

దాదాపు 1920 వరకూ దేశ స్వాతంత్ర్యం కోసం అందరూ ఒకతాటిపై నడిచిన భారతీయులు. తరువాత తలెత్తిన రాజకీయ నాయకులమధ్య ఆలోచనా ధోరణులు, ప్రత్యేక మత ఆధారిత నియోజకవర్గాలు, పార్టీలు అగ్నికి ఆజ్యం పోసినట్లు బ్రిటిష్ వారి 'విభజించు- పాలించు' విధానాలు కూడా దేశ విభజనకు దారి తీసింది. అప్పటి నుంచి నేటివరకూ అనేక రూపాల్లో అనేక రకాలైన హింసాత్మక సంఘటనలు దేశంలో చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అనేక మంది ప్రాణాలు కోల్పోవడం అదేసందర్భంలో అనేక కోట్లరూపాయల ఆస్తి బుగ్గిపాలు అవడం జరుగుతుంది. దీనికి పరాకాష్ఠగా దేశ విభజన సందర్భంగా దేశంలో చెలరేగిన హింసాత్మక సంఘటనలు దేశ చరిత్రలో నల్లటి మచ్చలుగా నేటికీ ముమ్మందు కదలాడుతున్నాయి. దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో జరుగుతున్న అత్యధిక హింసాత్మక ఘటనలు మతపరమైనవే. 1960లో గుజరాత్ అల్లర్లు, 1984లో సిక్కు అల్లర్లు, 2002లో దేశాన్ని కుదిపేసిన 'గోద్రా' అల్లర్లు ఇక ఇటీవల యావత్ దేశాన్ని ఆమాటకొస్తే ప్రపంచ దేశాలు చర్చిస్తున్న అవమానకరమైన 'మణిపూర్ హింసాత్మక సంఘటనలు' మతపరమైనవే. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా సెక్యులర్ దేశంగా పరిగణిస్తున్న మనదేశంలో ఇటీవలకాలంలో మతపరమైన హింసాత్మక సంఘటనలు తరచూ దేశవ్యాప్తంగా సంభవిస్తున్న వేళ దేశం అంతటా ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా దేశంలో శాంతి భద్రతలు కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం హింసలు చెలరేగుతున్న రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజల మధ్యశాంతి భద్రతను కాపాడవలసింది పోయి ఉదాసీనతతో వ్యవహరించి, హింసలను ప్రోత్సహించేటట్లు చేయడం అత్యంత బాధాకరమైన విషయం. ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి మణిపూర్ ఘటనల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అందుచేతనే సుప్రీంకోర్టుకూడా తీవ్రంగా పరిగణిస్తున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 2014నుంచి నేటివరకూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం డబుల్‌ఇంజన్ సర్కారు ఉన్న వివిధ రాష్ట్రాల్లో ఈ కమ్యూనల్ అల్లర్లు ఎక్కువగా చోటు చేసుకోవడం జరిగింది. 2016నుండి 2020 మధ్యకాలంలో దేశంలో నమోదు అయిన మతపరమైన అల్లర్లు 3400అని సమాచారం. యన్.సి. ఆర్.బి నివేదికల ప్రకారం గత ఐదుసంవత్సరాలుగా దేశవ్యాప్తంగా నమోదైన కమ్యూనల్ అల్లర్లు 2017లో 723, 2018లో 512, 2019లో 438, 2020లో 857, 2021లో 378 ఈ విధంగా అధికారికంగా గణాంకాలు యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ హోం కేంద్రమంత్రి నిత్యానంద రాయ్‌కూడా వెల్లడించారు. ఇక అనధికార హింసలు దాడులు,దోపిడీలు,గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై అధికారపక్షం అండదండలతో కొందరు రెచ్చిపోయి, హింసాత్మక సంఘటనలు పెచ్చుమీరుతున్నాయని అనేకమంది మేధావులు, విశ్లేషణకర్తల అభిప్రాయం. ముఖ్యంగా దేశంలో ఇటీవల కాలంలో మతపరమైన కుల, ప్రాంతీయ భాషా లింగ వివక్షతల ఆధారంగా అనేక చోట్లఅలజడులు జరుగుతున్నాయి. ఇకనైనా దేశ ప్రజల్లో ప్రస్తుతం ఉన్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యపద్ధతిలో రాజ్యాంగంప్రకారం పరిపాలన అందరికీ పారదర్శకంగా అందివ్వాలి. ప్రతిపక్షపార్టీల నాయకుల సూచనలు సలహాలు తీసుకోవాలి. పీస్ కమిటీలు,శాంతిచర్చల ద్వారా సమస్యలు పరిష్కారంకోసం కృషిచేయాలి. రక్షణవ్యవస్థ న్యాయ వ్యవస్థ రాజ్యాంగం ప్రకారం సమన్యాయం అందించాలి. ●

# ప్రపంచ వాణిజ్యంపై చైనా ప్రభావం

బి. లలితానంద ప్రసాద్

ప్రపంచీకరణతో వాణిజ్యపరంగా ప్రపంచ దేశాలన్నీ పరస్పరం అనుసంధానం అయినాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించిన ఒడిదుడుకులు అన్ని ఏదోరీతిలో అన్ని దేశాలపైనా వీటి ప్రభావం చూపిస్తాయి. చూపిస్తున్నాయి. అందునా ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న దేశాలలోని పెనుమార్పులు వాటితో అనుసంధానం ఉన్న దేశాలతోపాటు అధికంగాను ఇతర దేశాలపైన ఏదోరీతిలో ప్రభావం తప్పక చూపుతాయి. అందుకు తాజాగా లభిస్తున్న గణాంక వివరాలు తిరుగులేని తార్కాణాలు. నానాటికీ పశ్చిమ దేశాల్లో పెరుగుతున్న వడ్డీరేట్ల కారణంగా ఆ ప్రభావం ప్రపంచ వాణిజ్యంపైన తద్వారా ఆర్థికంగానూ ప్రతికూలంగా పడింది. ఈ కారణంగా చైనా చేసే ఎగుమతులు పడిపోవడంతో చైనాతోసహా ఇతర ఆసియా దేశాల్లో అన్ని ముఖ్య ఆర్థికవ్యవస్థలపైన ప్రభావం చూపింది. విశ్వవాణిజ్యంలో ఈ మందగమనం కొన్ని నెలలుగా ఉండగా ఇకముందు కూడా కొనసాగుతుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లోని సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యోల్బణం కట్టడి ప్రయత్నంలో భాగంగా వడ్డీరేట్లు పెంచడం అక్కడి ఆర్థిక మాంద్యం పెరగడానికి దోహదపడటం గమనార్హం. చైనాలో కొవిడ్-19కి ముందుతో పోల్చినప్పుడు వారి వార్షిక ఎగుమతులు ఈ జూన్ నెలలోగా ఎన్నడూ ఇంతగా పడిపోలేదు. ఈ ఎగుమతుల తరుగుదల చైనా ఒక్కదానికే పరిమితం కాదు. గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చినప్పుడు ఈ తరుగుదల తైవాన్‌లో 23 శాతం వియత్నాంలో 11 శాతం, దక్షిణ కొరియాలో ఆరు శాతం అధికారిక గణాంక వివరాల ప్రకారం తగ్గాయి. ప్రపంచ వాణిజ్యంలో ఈ మార్పుకు ఆయా సంపన్న దేశాల్లో వినియోగదారుల కొనుగోలు ప్రాధాన్యతలలో మార్పు ముఖ్య కారణం. గతంలో అధికంగా వ్యయం చేసే ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహాల నవీకరణ, వినియోగ వస్తువులు వగైరాలు లాంటివి కరోనా కాలంలో అధిక ప్రాధాన్యం వహించేవి. అప్పటి సామాజిక, ఆర్థిక, దైనందిన జీవన మార్పుల కారణాలు వాటికి ప్రేరకాలయినాయి. వీటిస్థానంలో ఇప్పుడు ఆహారం, పర్యటన, ఇతర సేవలకు సంబంధించిన వాటిపై ఖర్చు చేస్తున్నారు. ఈ మార్పులే కాక అమెరికాలో, యూరోప్‌లో పెరిగిన వడ్డీరేట్లతో రుణభారం పెరుగుతుంది. పెరిగింది. అవి విభిన్న రూపాల్లో, స్థాయిల్లో వినిమయ, వ్యాపారాలకు విస్తరిస్తుంది. పలువురు ఆర్థికవేత్తలు ఈ సందర్భంగా అమెరికా ఆర్థిక మాంద్యానికి గురవుతుంది అంటున్నారు. దీర్ఘకాలపు ప్రపంచ వాణిజ్య అంచనాలన్నీ ఆర్థికంగా సంపన్న దేశాల అన్నింటిపైన ఈ మార్పులు గణనీయంగా ప్రభావితం చూపుతాయి అంటున్నాయి. అవి వాటిని తమ ప్రస్తుత సరఫరా గొలుసులను పునర్ వివేచనతో తయారీ రంగంలోనూ, పెట్టుబడులను తమ స్వదేశాలకు తరలించే దిశగా సంకల్పించిన



సూచనలు కనిపిస్తున్నాయి. కొందరు ఆర్థికవేత్తలు అయితే రాబోవు సంవత్సరాల్లో ప్రపంచ వాణిజ్యం మరింత మందగమనంలో ఉంటుందంటున్నారు. అది ప్రపంచ ఆర్థిక అభివృద్ధి కన్నా తక్కువ స్థాయిలో ఉండొచ్చు అంటున్నారు. ఇది సంవత్సరాల తరబడిగా ఏర్పడి ఉన్న ప్రపంచ ఆర్థిక అనుసంధానానికి భిన్నంగా కూడా పరిణమించవచ్చు అని భావిస్తున్నారు. ఇప్పటి వాణిజ్య డేటా ప్రకారం ఇది ప్రపంచీకరణ సూచికగా సింగపూర్‌లోని చైనా రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ హెడ్‌గా ఉన్న జీన్‌మా అభివర్ణిస్తున్నారు. వాస్తవానికి దీని బీజాలు బ్రెక్సిట్‌తోనే పడినట్లు మనం గుర్తుచేసుకోవచ్చు. ఈ జూన్ నెలలో చైనా ఎగుమతుల విలువలో 12.4 శాతం పడిపోయాయి. గత సంవత్సరంతో పోల్చినప్పుడు ఇప్పుడివి 285 బిలియన్ డాలర్లకు దిగినాయి. అక్కడి జనరల్ అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ కస్టమ్స్ ప్రకారం మే నెలలో 7.5 శాతం తగ్గాయి. ఇవి వాల్‌స్ట్రీట్ జనరల్ ఆర్థికవేత్తలు అంచనా 9.2 శాతం కన్నా తరుగుదలలో ఎక్కువ. ప్రపంచ వాణిజ్యంలో మందగమనాన్ని చైనాలోని ఆర్థిక స్థితిగతులు విదేశీ వాణిజ్యాన్ని మరింతగా దిగజారుస్తాయి. అది ప్రపంచంలో అతిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థ కావటం వలన అక్కడ బలహీన లేబర్ మార్కెట్ కారణంగా వినియోగం ద్వారా రావాల్సినటువంటి వృద్ధిమసకబారుతుంది. అదే అక్కడి రియల్ ఎస్టేట్ రంగాన్ని కృంగదీస్తుంది. అక్కడి మూడు సంవత్సరాల కొవిడ్-19 దుష్ప్రభావాల అనంతరం కోలుకోవలసిన రీతిలో కోలుకోలేక ఆశావహులను నిరాశపరిచింది. అక్కడి అంతర్గత విధానాలు, పరిస్థితుల తోపాటు ప్రపంచవ్యాపిత నిరంతర పరిణామాలు కూడా అందుకు వివిధ రూపాల్లో దోహదపడ్డాయి. గత సంవత్సరంతో పోలిస్తే అమెరికాకి చైనా ఎగుమతులు ఈ జూన్‌లో 24 శాతం తగ్గాయి. అలాగే యూరోపియన్ యూనియన్ 13 శాతం పడిపోయాయి. అలాగే ఇండోనేషియా, మలేషియాతో కలిపిన ఏషియన్ 10 దేశాలకు అమ్మకాలు 17 శాతం దిగజారాయి. ఇక మనదేశంతో చైనా వాణిజ్యం కూడా వీటికిఅతీతంగా ఏమీ లేదు. తొలి అర్థభాగంలో చైనా నుండి దిగుమతులు గతంతో పోల్చినప్పుడు 0.9 శాతంతగ్గి 56.53 బిలియన్ డాలర్లు. ఇదే సమయంలో వారికి మన ఎగుమతులు 0.6 శాతం తగ్గి 9.49 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. చైనాతో మన ఈ విదేశీ వాణిజ్యలోటు మరే ఇతర దేశం కన్నా కూడా ఎక్కువ. మన ఎగుమతులకు అక్కడ గిరాకీ కొరత వలన ఈ తేడా ఏర్పడింది. వాణిజ్య మీడియా పతాక శీర్షికలోని చైనా గణంకాలు అన్నీ రాబోవు కాలంలో మారనున్న ప్రపంచ వాణిజ్య ధోరణులకు సూచికలుగా మిగలనున్నాయి. చైనా ఎగుమతుల్లో గణనీయభాగం మధ్యప్రాచ్యం, లాటిన్ అమెరికా కేంద్రంగా జరగనున్నాయి. ఇందుకు తగిన ఆర్థిక అనుసంధానం చైనా తన పెట్టుబడులతో కొంతకాలంగా ఏర్పరచుకుంటూనే ఉంది. వర్ధమాన దేశాలకు చౌక విద్యుత్ వాహనాలు, స్మార్ట్‌ఫోన్లు ఎగుమతి దారునిగా ఖరీదైన పశ్చిమదేశాల వాటికన్నా చైనా పైచేయి సాధించింది. ఈమార్పులు సహజంగానే చైనా,అమెరికా నాయకత్వంలోనిపశ్చిమ దేశాలనడుమ సంబంధాలలోమార్పులు అవాంఛనీయ అధమస్థాయికి చేరాయి. 2018లో ట్రంప్‌హయాంలో చైనానుండి అమెరికాచేసుకునే దిగుమతులపై సగటు టారిఫ్ 20శాతం ఉంది. చైనా నుండి అమెరికా దిగుమతులు తగ్గినప్పటికీ ఇప్పటికీ ప్రపంచ వాణిజ్యంలో తన ఆధికత్యను కొనసాగిస్తూనే ఉంది. ●

## మోడీచే 'అమృత్ భారత్ స్టేషన్' పథకం ప్రారంభం

# 24,470కోట్లతో 508 స్టేషన్ల ఆధునీకరణ



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దేశంలోని 508 రైల్వేస్టేషన్లను 24,470 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆధునీకరణ పనులకు ప్రధాని మోడీ ఆదివారం వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేసారు. మొత్తం 27 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని స్టేషన్లలో ఈ పనులు జరుగుతాయి. ఉత్తరప్రదేశ్‌లో 55, రాజస్థాన్‌లో 55 రైల్వేస్టేషన్లు, బీహార్‌లో 44, మహారాష్ట్రలో 44, పశ్చిమ బెంగాల్‌లో 37, మధ్యప్రదేశ్‌లో 32, అస్సాంలో 25, ఒడిశాలో 22, పంజాబ్‌లో 21 స్టేషన్లు ఆధునీకరిస్తారు. గుజరాత్, తెలంగాణల్లో 21చొప్పున స్టేషన్లు ఈప్రాజెక్టులో ఉన్నాయి. జార్ఖండ్‌లో 20, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల్లో 18 స్టేషన్ల చొప్పున ఆధునీకరిస్తారు. హర్యానాలో 15, కర్నాటకలో 13స్టేషన్లను ఈ ప్రాజెక్టులో ఆధునీకరణకు వస్తున్నాయి. ఈ అమృత్‌స్టేషన్లను 24వేల కోట్లతో ఆధునీకరిస్తామని, ఉత్తరప్రదేశ్‌లోని 55 స్టేషన్లకు నాలుగువేల కోట్లు వ్యయం అవుతుందని అన్నారు. మధ్యప్రదేశ్‌లో వెయ్యికోట్లు, మహారాష్ట్రలోని 44 స్టేషన్లకు 1500 కోట్లు ఖర్చు అవుతాయన్నారు. ఇక తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోకూడా ఎంపికచేసే స్టేషన్లను ఆధునీకరించడం జరుగుతుందన్నారు. అత్యాధునిక ప్రయాణీకుల వసతి సౌకర్యాలు, ఆధునిక సిగ్నల్‌వ్యవస్థతో కూడిన ట్రాఫిక్ చెలామణి, అంతర్‌మోడల్ ఇంటిగ్రేషన్, సైన్‌బోర్డులు, ప్రయాణీకులకు మార్గదర్శి సూచీలు వంటివి ఉంటాయి. స్థానిక సంస్కృతికి అనుగుణంగా భవనాలు ఉంటాయి. 508 స్టేషన్లను ఒకేసారి ఆధునీకరించడంద్వారా మొత్తం 1300 స్టేషన్లను అమృతభారత్‌స్టేషన్ స్కీం కింద ఆధునీకరించాలన్న ప్రాజెక్టు లక్ష్యం సాకారం అవుతున్నదని అన్నారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధనలోభాగంగానే ఈప్రాజెక్టును అమలుచేస్తున్నట్లు తెలిపారు. పర్యాటకరంగపరంగాను, యాత్రికుల రాకపోకలకు అనువుగా వీటిని తీర్చిదిద్దుతారు. ఈ రైల్వేస్టేషన్లను సిటీ సెంటర్లుగా మారుస్తారు. బిజినెస్ కార్యకలాపాలు కూడా నిరంతరాయంగా నిర్వహించుకోవచ్చు. 40నుంచి 60 ఏళ్లపాటు వీటిని స్థిరంగా ఉండేటట్లు అభివృద్ధిచేస్తారు. స్టేషన్,లలో రాకపోకలు కూడా అప్‌గ్రేడ్ అవుతాయి. వికలాంగులకు కూడా సౌకర్యాలుంటాయి. సైన్‌బోర్డులు, వైబ్రేషన్ కంట్రోల్, సిసిటివి కేమేరాలను కూడా ఏర్పాటుచేస్తారు. లాంజ్‌లు,ఎటిఎంలు, రెస్టారెంట్లు, వెయిటింగ్ హాళ్లు, ఛార్జింగ్ పాయింట్లు, వైద్య వసతులు, హెల్ప్ బూత్‌లు వంటివికూడా ఏర్పాటుచేస్తారు. ప్రతిరైల్వేస్టేషన్ ఆధునిక స్వరూపాలు ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేటట్లు రూపొందుతాయని అన్నారు. అలాగే భారత గౌరవ యాత్రా రైళ్లను మరింత పటిష్టంచేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్కృతి పట్ల ఉదాహరణలు తెలిపిన మోడీ జైపూర్ రైల్వేస్టేషన్‌లో హవా మహల్, అజ్మేర్ కోటలు ఉంటాయని,జమ్ముతావి రైల్వేస్టేషన్‌లో రఘునాథ్ మందిర్ ఉంటుందని, నాగాలాండ్‌లోని ధిమాపూర్ స్టేషన్‌లో 16 విభిన్న గిరిజన జాతుల సంస్కృతుల చిహ్నాలుంటాయన్నారు.

# పట్టాలు తప్పిన హాజారా ఎక్స్‌ప్రెస్

### 33 మందిమృతి, 80 మందికిపైగా గాయాలు



**కరాచి, ఆగస్టు 6:** పాకిస్తాన్‌లోని కరాచీలో జరిగిన రైల్వే ప్రమాదంలో 33మంది చనిపోగా మరికొన్ని డజన్లమంది తీవ్ర గాయాలపాలయ్యారు. సుమారుగా 80మందికి తీవ్ర గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. దక్షిణ పాకిస్తాన్‌లోని ఒక ఎక్స్‌ప్రెస్‌రైలు పట్టాలు తప్పడంవల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పాకిస్తాన్‌లోని 7500 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌లపై తరచూ ఇలా ప్రమాదాలు,పట్టాలు తప్పడం మామూలైపోయిందన్న వాదనలున్నాయి. ఏడాదికి 80మిలియన్లమంది ప్రయాణీకులు రాకపోకలు సాగించే రైల్వే లైన్లలో ఇప్పటికీ ఆధునీకరణ లేకపోవడంవల్లనే ప్రమాదాలకు లోనవుతున్నట్లు తెలుస్తోంది. రైల్వే మంత్రి ఖ్వాజా సాద్ రఫీక్ మాట్లాడుతూ ఇది చాలా పెద్ద ప్రమాదం అని అన్నారు. ఒకటి యాంత్రిక లోపం అయినా అవ్వచ్చని, లేదా విద్రోహచర్యల కారణం అయినా అయి ఉండాలని, మేం విచారణజరిపిస్తున్నట్లు మంత్రి వివరించారు. పట్టాలు తప్పిన హాజారా ఎక్స్‌ప్రెస్ దక్షిణ సింధ్‌ప్రావిన్స్‌లోని నవామ్‌షా నగరానికి సమీపంలోని సహర రైల్వేస్టేషన్ పరిధిలోనే జరిగిందని ఆయన అన్నారు. ఎనిమిది కోచ్‌లు పట్టాలు తప్పాయని రైల్వే అధికారి మొహిసిన్ సాయిల్ చెప్పారు. 19 మంది చనిపోగా మరో 50 మంది వరకూ తీవ్ర గాయాలపాలయినట్లు సింధు ప్రావిన్స్ ప్రభుత్వ ప్రతినిధి షార్జీల్ మెమన్ తెలిపారు. అంబులెన్సులు, ప్రైవేటుకార్లలో తీవ్ర గాయాలపాలయిన వారిని అసుపత్రులకు తరలించారు. నవాబ్‌షా ట్రౌమాకేర్ సెంటర్‌కు వీరందరినీ తరలించారు. రైల్వే అధికారులు ప్రమాదస్థలానికి రిలీఫ్ రైలును పంపించామని, ప్రయాణీకులను తరలించనున్నట్లు తెలిపారు. హాజారా ఎక్స్‌ప్రెస్ కరాచినుంచి ఖైబర్‌ఫక్తున్‌క్వా ప్రాంతానికి 33 గంటలపాటుప్రయాణిస్తుంది. హవేలియన్‌స్టేషన్ వరకూ ఈరైలు ప్రయాణిస్తుంది. మొత్తం దక్షిణం నుంచి ఉత్తరంవైపునకు 1600 కిలోమీటర్లు ఈ ఎక్స్‌ప్రెస్ ప్రయాణిస్తుంది. ఇదే దరహా ప్రమాదాలు గతంలోకూడాచోటుచేసుకున్నాయి. 2021జూన్‌లో రెండురైళ్లు సింధ్‌లోని దహరిక్కవద్ద ఢీకొని 65 మంది మృతిచెందగా 150 మందిరవకూ గాయపడ్డారు. మరోప్రమాదం తేజ్‌గామ్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో 75 మంది చనిపోగా 2005లో జరిగిన ఘోట్కివద్ద ప్రమాదంలో ఒకరైలు మరో రైలును ఢీ కొనడంతో 100 మంది చనిపోయారు.



# బ్రిజ్ భూషణ్ విధేయులు, అనితా షెరాన్ మధ్యనే పోటీ

### రసవత్తరంగా మారుతున్న రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** రెజ్లింగ్‌సమాఖ్యకు జరుగుతున్న ఎన్నికల్లో బ్రిజ్‌భూషణ్ మద్దతుదారులకు, 2010 కామెన్వెల్త్ ఛాంపియన్ అనితా షియోరాన్‌లమధ్యనే పోటీ నెలకొన్నదని తెలుస్తోంది. బ్రిజ్‌భూషణ్ కుటుంబీకులు ఎవ్వరూ ఈ సమాఖ్య ఎన్నికల్లో పోటీచేయకూడదన్న ఆంక్షల నేపథ్యంలో మాజీ చీఫ్ తన మద్దతుదారులను అధిక సంఖ్యలో అన్ని పదవులకు పోటీకి దించారు. యుపి సంఘం ఉపాధ్యక్షుడు సంజయ్‌కుమార్‌సింగ్ బ్రిజ్‌భూషణ్ మద్దతుదారుడే. ఈనెల 12వ తేదీ జరిగే ఎన్నికల్లో అనితా ఒక్కరే పోటీలోకి దిగారు. తన నామినేషన్లను ఒడిశా యూనిట్‌ప్రతినిధిగా దాఖలుచేసారు. వాస్తవానికి ఆమె హర్యానాకు చెందినవారు. అంతేకాకుండా ఆరాఅష్ట్ర పోలీస్‌శాఖలోపనిచేస్తున్నారు. మరో ఇద్దరు కూడా ఈ పదవికి పోటీలో ఉన్నారు. జమ్ముకాశ్మీర్‌నుంచి దుష్యంత్‌శర్మ, ఢిల్లీ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జైప్రకాష్‌లు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. సోమవారం రిటర్నింగ్ అధికారి జమ్ముకాశ్మీర్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి మహేష్ మిట్టల్‌కుమార్ మత్తం జాబితాను ప్రకటిస్తారు. అధ్యక్షుడు, సీనియర్ వైస్‌ప్రెసిడెంట్, ఉపాధ్యక్షుడు, సెక్రటరీజనరల్, కోశాధికారి, సంయుక్తకార్యదర్శి, కార్యవర్గ సభ్యుల పదవులకు ఎన్నికలు జరుగుతాయి. మూడు పదవులకు నామినేషన్ వేసిన జైప్రకాష్ సెక్రటరీజనరల్ రేసునుంచి తప్పుకున్నారు. చండీఘర్‌కు చెందిన దర్శన్‌లాల్,రౌవైల్వే క్రీడల బోర్డు సెక్రటరీ ప్రేమ్‌చంద్ లోచబ్‌లమధ్యనే పోటాపోటీ జరుగుతుంది. ఇక కోశాధికారి పోస్టుకు కూడా ఇద్దరే ఉన్నారు. ఉత్తరాఖండ్‌నుంచి సత్యపాల్‌సింగ్ దేశ్‌వాల్, దుష్యంత్‌శర్మలమధ్యనే ఉంటుంది. బ్రిజ్‌భూషణ్ శిబిరం నుంచి మొత్తం 16 మంది అభ్యర్థులు 15 పోస్టులకు పోటీచేస్తున్నారని, వారే గెలుస్తారని ధీమాగా ఉన్నారు. మొత్తం 15 పోస్టులకు 18 మ ంది రంగంలో ఉన్నామని కేవలం ఇద్దరుమాత్రమే విత్‌డ్రా అయ్యారన్నారు. హర్యానానుంచి రాకేష్‌కుమార్, జైప్రకాష్ అధ్యక్షపదవి, సెక్రటరీజనరల్‌పదవులనుంచి విత్‌డ్రా అయ్యారు. వైస్‌ప్రెసిడెంట్‌పోస్టుకు పోటీలో ఉన్నారని బ్రిజ్‌భూషణ్ వర్గం చెపుతోంది. నామినేషన్లకు ముందునుంచే రెండు గ్రూపుల్లోను రాజీ ఫార్మాలా చర్చలు జరు గుతున్నాయి. సెక్రటరీజనరల్, సీనియర్‌వైస్‌ ప్రెసిడెంట్ పోస్టులను వదులుకునేందుకు బ్రిజ్‌భూషణ్ శిబిరం అంగీకరించలేదు.

# మూడోరోజు కొనసాగిన జ్ఞానవాపి సర్వే



**వారణాసి,ఆగస్టు 6:** కాశీనగరంలోని విశ్వనాథ మందిరం సమీపంలోనే ఉన్న జ్ఞానవాపి మసీదు సర్వే మూడోరోజు కూడా కొనసాగింది. సర్వే పనులపై హిందుత్వవాదులు సంతృప్తి వ్యక్తంచేయగా మసీదుపై వస్తున్న పుకార్లపై కమిటీ బాయ్‌కాట్ చేస్తామని హెచ్చరించింది. పురావస్తు శాఖ నిర్వహిస్తున్న శాస్త్రీయ సర్వేలో 17వ శతాబ్దంలోని ఈ మసీదు ఒక హిందూ దేవాలయం కూల్చివేసి ఆపైనిర్మాణంచేసారా అన్న అంశం నిర్ధారణ కావాల్సి ఉంది. ఆదివారం కూడా ఈ మసీదులో ఎఎస్ఐ సర్వే నిర్వహించింది. ముస్లింవైపు పెద్దలు ఇలా దేవాలయం కూల్చి మసీదు నిర్మించారన్న పుకార్లను వ్యాపింపచేస్తే తాము సర్వేపనులను బాయ్‌కాట్ చేస్తామని, హెచ్చరించారు. హిందూ మతపరమైన గుర్తులు, చిహ్నాలు, కొన్ని వస్తువులు అక్కడ ఉన్నాయన్న వాదనలను వారు ఖండించారు. ప్రభుత్వ కౌన్సెల్ రాజేశ్‌మిశ్రా మాట్లాడుతూ ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభం అయిన సర్వేసాయంత్రం ఐదు గంటల వరకూ కొనసాగింది. హిందూత్వవాదుల వైపు వాదిస్తున్న న్యాయవాది సుధీర్ త్రిపాఠి మాట్లాడుతూ డిజిపిఎస్ వ్యవస్థ ఇతర సాంకేతిక మెళకువలతోను, యంత్రాలను కూడా ఈ సర్వే పనుల్లో వినియోగించినట్లు తెలిపారు. సర్వేపనులపై హిందువుల తరపున సంతృప్తి వ్యక్తంచేయగా ముస్లిం వర్గాలు మాత్రం పుకార్లను తీవ్రంగావ్యతిరేకించాయి. అంజుమన్ ఇంతెజామియాకమిటీ జాయింట్ కార్యదర్శి సయ్యద్ మహ్మద్ యాసిన్ మాట్లా డుతూ రెండోరోజు సర్వేల్లో తమ తరపున న్యాయవాదులు పాల్గొన్నట్లు తెలిపారు. శుక్రవారం మాత్రం వీరితరపున ఎవ్వరూ రాలేదు. మీడియాలో పుకార్లను వ్యాపింపచేస్తున్నారని, మసీదు పునాదులవద్ద విగ్రహాలు, త్రిశూ లం,కలశ్ వంటివి లభించాయని వార్తలు ప్రసారం చేయడంపై తీవ్ర అభ్యం తరం వ్యక్తంచేసారు. ఇలాంటి పుకార్లు, ఎఎస్ఐ సర్వేలవల్ల చరిత్రలోని గత గాయాలు మళ్లీ పునరావృతం అయినట్లవుతుందని జాయింట్ సెక్రటరీ తెలిపారు.

# జైపూర్ మేయర్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం




**జైపూర్, ఆగస్టు 6:** రాజస్థాన్‌ప్రభుత్వం జైపూర్ హెరిటేజ్ మున్సిపల్ కార్పొరేషన్‌మేయర్ మునేష్ గుర్జార్‌ను సస్పెండ్‌చేసింది. ఆమె భర్త లంచం తీసుకుంటుండగా అవినీతినిరోధకశాఖ అధికారులకు పట్టుబడటంతో ప్రస్తు తం మేయర్‌ను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఇదంతా రాజకీయ కుట్రచేసారని, కావాలనే తనను తన కుటుంబాన్ని ఇరికించారని మేయర్ గుర్జార్ ఆరోపించారు. రాష్ట్ర స్థానికప్రభుత్వాల మంత్రిత్వశాఖ ఈమేరకు దాడులు జరిగిన కొన్ని గంటలకే ఉత్తర్వులు జారీచేసింది. జైపూర్ హెరిటేజ్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కాంగ్రెస్ బోర్డు ఉంది. మేయర్ భర్త సుశీల్ గుర్జార్ మరో ఇద్దరు మధ్యవర్తులు నారాయణ్‌సింగ్, అనిల్‌దూబేలను అవినీతినిరోధకశాఖ రెండులక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఒక స్థలం లీజుకు సంబంధించి ఈదాడులు నిర్వహించింది. గుర్జార్ నివాసంలో సోదాలు జరిపి 40 లక్షల నగదు, ఈ లీజుకు సంబంధించిన ఫైలును స్వాధీనంచేసుకున్నారు. అంతేకాకుండా నారాయణ్‌సింగ్ ఇంటినుంచి ఎనిమిది లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం తన సస్పెన్షన్ ఉత్తర్వుల్లో మేయర్‌ను విచా రణపూర్తి అయ్యేంతవరకూ పదవినుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రాథమికంగా ఈకేసులో ఆధారాలు ఉన్నదీ లేనిదీ నిర్ధారణ కావాలని సూచిరారు. మేయర్ గుర్జార్ మాట్లాడుతూ ఇదంతా రాజకీయ కుట్ర అని తనపైనా తన కుటుంబంపైనా కావాలినే కుట్రపన్ని ఇరికించారని, నిజాలు బయటికి వస్తాయని, న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ప్రజలకు మేలయిన పాలన అందిస్తారని కాంగ్రెస్ నుంచి మేయర్‌ను ఎంపిక చేసామని, అవినీతి, ఆశ్రిత పక్షపాతం కోసం కాదని రాజస్థాన్ గెహ్లోత్ మంత్రివర్గ సభ్యులు కొందరు వ్యాఖ్యలు చేసారు. లంచం తీసుకుంటున్నట్లు దాడులు జరిగిన 24 గంటల్లోనే మేయర్‌ను సస్పెండ్ చేసారని, దీన్నిబట్టే రాజస్థాన్‌లోని తమ ప్రభుత్వం అవినీతిపై ఉక్కుపాదం మోపినట్లు స్పష్టం అవుతున్నదని ఎమ్మెల్యే రఫీఖ్ ఖాన్ అన్నారు. అలాగే సోదాలు,దాడుల్లో ఎసిబి రికార్డింగ్‌ను కూడా బహిర్గతంచేస్తే ప్రజలకు కూడా అవినీతి వ్యవహారాలు తెలుస్తాయని నేతలు వ్యాఖ్యానించారు.

# ఆయుధ ఫ్యాక్టరీలు తనిఖీచేసిన కిమ్‌జాంగ్‌ఉన్



**ప్యాంగాంగ్, ఆగస్టు 6:** దేశం ఆహార సంక్షోభం ఎదుర్కొంటున్నా ఉత్తర కొరియా నియంత అధ్యక్షుడు కిమ్‌జాంగ్‌ఉన్ మాత్రం క్షిపణిపరీక్షలు, సైనిక సమీక్షలతో రద్దీగా గడుపుతున్నారు. తాజాగా దేశంలో ఉన్న ఆయుధ ఫ్యాక్టరీలు, క్షిపణి ఇంజన్ల తయారీ కేంద్రాల్లో పర్యటించారు. దేశ రక్షణ సామర్థ్యాలను బలోపే తంచేసేందుకు ఆయుధ శక్తిని మరింతపెంచాలని సిబ్బందికి సూచించారు. అగ్రరరాజ్యం అమెరికాతోపాటు దక్షిణ కొరియాతో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సమయంలో ఆయుధ ఫ్యాక్టరీల్లో కిమ్‌పర్యటించడంప్రాధాన్యం సంతరిం చుకుంది. వ్యూహాత్మక క్రూయిజ్ క్షిపణి ఇంజన్ల తయారీ కేంద్రంతోపాటు ఇతర ఆయుధ ఫ్యాక్టరీలు మానవరహిత గగనతల వాహనాలు భారీ రాకెట్ లాం చర్లకు అవసరమైన పనిముట్ల తయారీ కేంద్రాలను వరుసగామూడు రోజులపాటు ఉత్తరకొరియా నియంత కిమ్‌జాంగ్‌ఉన్ సందర్శించినట్లు అక్కడి అధికారిక మీడియా కెసిఎన్ఎ వెల్లడించింది. అంతేకాకుండా పలు ఆయుధాలను కిమ్ స్వయంగా పరిశీలించారు. తమ శైలికి అనుగుణంగా వ్యూహాత్మక ఆయు ధాలను అభివృద్ధి చేయాలని, ఇందుకోసం అత్యాధునిక సాంకేతికతకలిగిన ఇంజిన్లను రూపొందించాలని కిమ్ నిపుణులకు సూచించారు. భారీ దాడులకు ఉపయోగించే రాకెట్లను అత్యాధునిక క్రూయిజ్ క్షిపణిలతోపాటు ఇటీవల కొత్తగా అందుబాటులోకి తెచ్చిన ఖాండాంతర బాలిస్టిక్ క్షిపణిని ఆయన పరిశీలించారు. వివిధ ఆయుధ ఫ్యాక్టరీల్లో రైఫిళ్ల పనితీరును స్వయంగా పరిశీలించిన ఫోటోలను అక్కడి మీడియా విడుదల చేసింది.




# అనకోస్టియాలో కాల్పులు : ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం రేపింది. ఆగ్నేయ వాషింగ్టన్‌లోని అనకోస్టియా ప్రాంతంలో గుడ్‌హోప్‌రోడ్‌లో గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరిపినట్లు స్థానిక పోలీస్ అధికారి పమేలా స్మిత్ తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా నలుగురు గాయపడ్డారు. చనిపోయినవారిలో ఒక మహిళ సహా ఇద్దరు వ్యక్తులున్నారు. శనివారం రాత్రికాల్పుల సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఈ ప్రాంతంలో పర్యాటకుల సందడి అధికంగా ఉంటుందని వారిని భయాందోళనలకు గురిచేయాలనే ఉద్దేశ్యంతోనే నిందితుడు ఈచర్యకు పాల్పడి ఉంటాడని స్మిత్ అన్నారు. వాషింగ్టన్‌లో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 150 మందికిపైగా కాల్పులఘటనల్లో మృతిచెందారు. రెండు దశాబ్దాల తర్వాత తక్కువ సమయంలో పెద్ద సంఖ్యలో సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం ఇదే తొలిసారనివాషింగ్టన్‌పోస్ట్ వార్తాకథనం ప్రచురించింది. ఆగస్టునెలలోనే మొదటి ఐదురోజుల్లో చోటుచేసుకున్న కాల్పుల ఘటనల్లో 12మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు తేలింది.



# ఉక్రెయిన్ సంక్షోభం ముగిస్తే భారత్‌కు అంతకంటే సంతోషం మరొకటిలేదు

### జెడ్డాలో జరిగిన సదస్సులో ఎన్ఎస్ఎ అజిత్‌దోవల్

**జెడ్డా, ఆగస్టు 6:** అంతర్జాతీయంగా అమలవుతున్న నియమనిబంధనలను పరిగణనలోనికి తీసుకుని చర్చలు, దౌత్యమార్గాల్లోనే సమస్యలు పరిష్కరించుకోవాలనేది భారత్ విధానమని జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ అన్నారు. శాంతిని నెలకొల్పేందుకు ఇదే సరైన మార్గంగా భారత్ నమ్ముతున్నదన్నారు. ఉక్రెయిన్ అంశంపై సుమారు 42దేశాల ప్రతినిధులతో సౌదీ ప్రభు త్వం నిర్వహించిన సదస్సులో ఎన్ఎస్ఎ దోవల్ పాల్గొని ప్రసంగించారు. సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్‌చొరవతో ఉక్రెయిన్‌పై ఈ సదస్సు జరిగింది. రష్యా ఉక్రెయిన్ మధ్య సంక్షో భంప్రారంభం అయినప్పటినుంచి ముగింపు పలికేందుకు ఇరుదేశాలతో అత్యున్నతస్థాయిలో చర్చలు జరుపుతున్నదన్నారు. భారత్ ఈసమ స్యకు శాశ్వత పరిష్కారంకోసం క్రమం తప్ప కుండా చర్చలు జరుపుతున్నట్లు దోవల్ చెప్పారు. రష్యా, ఉక్రెయిన్ రెండుదేశాలుకూడా సమస్యకు ముగింపు పలికితే భారత్‌కు అంతకుమించిన సం తోషం మరోటి లేదన్నారు. చర్చలు దౌత్య మార్గాల్లోనే సమస్యలుపరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. శాంతి స్థాపనకు ఇదే సరైన మార్గం అన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనికచర్య ప్రారంభించినప్పటి నుంచి సంక్షోభానికి ముగింపు పలికేందుకు భారత్ తనవంతుగా ఇరుదేశాల అధ్యక్షులతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఈ ఏడాది మొదట్లో జపాన్‌లో జరిగిన జి7 దేశాల సదస్సులో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధానిమోడీ సమావేశం అయ్యారు. సంక్షోభానికి ముగింపుపలికేందుకు భారత్ తనవంతు కృషిచేస్తుందని ఆయనకు మోడీ తెలిపారు. అంతకుముందు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో పలుమార్లు ప్రధానిఎోడీ ఫోన్ సంభాషణలు జరిపారు. ఏదేశ పరిస్థితుల్లో అయినా ఆదేశ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను భారత్‌గౌరవి స్తుందని, పరస్పర దౌత్యసంబంధాలతోనే సుస్థిర శాంతి స్థాపన సులువవుతుందని అన్నారు. 42 దేశాలప్రతినిధుల్లో అమెరికానుంచి ఎన్ఎస్ జాక్ సల్లివాన్, చైనా ప్రత్యేక రాయబారి యూరేసియన్ వ్యవహారాలదౌత్యవేత్త లీహుయికూడా హాజరయ్యారు.

# ఉత్తర కాశ్మీర్‌లో నియంత్రణ రేఖ వద్ద చొరబాటుయత్నం.. ఉగ్రవాది హతం

### ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం

**శ్రీనగర్/జమ్ము, ఆగస్టు 6:** ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారాలోని నియంత్రణ రేఖకు సమీపంలో ఆదివారం చొరబాటుదారుడిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి. మరోవైపు.. శనివారం నుంచి భద్రతాదళాలు, ఉగ్రవాదులకు మధ్య కొనసాగుతున్న ఎదురుకాల్పుల్లో మృతి చెందిన ఓ ఉగ్రవాది మృతదేహాన్ని రాజౌరిలో స్వాధీనం చేసుకున్నారు. అమ్రోహి ప్రాంతంలోని నియంత్రణ రేఖ వద్ద చొరబాటుకు ఓ ఉ గ్రవాది యత్నాన్ని సైన్యం, కుప్వారా పోలీసులు ఉమ్మడిగా జరిపిన ఆపరేషన్‌లో వమ్ము చేశారని పోలీసు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. ఆ ప్రాంతం నుంచి ఆయుధాలు, మందుగుండుసామాగ్రి, నిషేధిత పదార్థాలు స్వాధీనం చేసుకున్నారని, గాలింపుచర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. శనివారం సిఆర్‌పిఎఫ్, పోలీసులు జరిపిన ఉమ్మడి ఆపరేషన్‌లో రాజౌరి జిల్లాలోని పీర్‌పంజాల్ లోయలో ఓ ఉగ్రవాది మృతదేహాన్ని స్వాధీనం చేసుకోగా, గుంధా గ్రామంలో మరో ఉగ్రవాది తలదాచుకున్నట్లు భావిస్తున్నారు. ఉగ్రవాది మృతదేహాన్ని ఇంకా గుర్తించలేదని, కానీ ఎదురుకాల్పులు జరిగిన ప్రదేశంలో స్వాధీనం చేసుకున్న ఔషధాలు, బూట్లపై పాక్ దేవ గుర్తులు ఉన్నాయని, వీటి ఆధారంగా మృతుడు పాకిస్థాన్‌కు చెందిన వాడుగా తెలుస్తున్నది. అంతేకాకుండా.. అక్కడ లభ్యమైన రెయిన్‌కోట్లు, తినుభండారాలు గమనిస్తే అడవుల్లోని పరిస్థితులను తట్టుకొనేందుకు ఉద్దేశించినవిగా తెలుస్తున్నదని జమ్ము అదనపుడిజిపి ముకేశ్‌సింగ్ అన్నారు. ఈ ప్రాంతంలో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, మరో ఉగ్రవాది కూడా ఇక్కడ తలదాచుకొని ఉండవచ్చని, అతడికి చెందిన ఆయుధాలు, మందుగుండుసామగ్రి ఉన్న ఓ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డిజిపి సింగ్ తెలిపారు. ఇప్పటివరకు ఎకె-47, రెండు పిస్టళ్లు, మందుగుండుసామగ్రి, తూటాలు, నగదు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. త్వరలో తాము గ్రామంలో తలదాచుకున్న రెండో ఉగ్రవాదిని కూడా పట్టుకుంటామని ఆయన అన్నారు. శనివారం రాజౌరి జిల్లాలోని గుంధా-ఖవాస్ గ్రామంలో ఉగ్రవాదుల కదలికలపై పోలీసులు అందిన సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే వైమానికదళ హెలికాప్టర్‌లో ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వాహనాలు, పోలీసు జాగిలాలను రంగంలోకి దించారని జమ్ముకు చెందిన సైనిక అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ కల్నల్ సునీల్ బర్త్‌వాల్ తెలిపారు. కాల్పులు చోటు చేసుకున్న ప్రాంతం వద్ద వెళ్లరాదని స్థానికులకు పోలీసులు సూచించారు. గత మూడు రోజుల వ్యవధిలోనే జమ్మూకాశ్మీర్‌లో మూడు ప్రధాన ఉగ్రవాద వ్యతిరేక కార్య కలాపాలు చోటుచేసుకున్నాయని, ఈ సందర్భంగా జరిగిన సైన్యం, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు సైని కులు ప్రాణాలు కోల్పోగా ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు.




# ఇద్దరు మైనర్ల పట్ల యుపిలో ధాష్టీకం



**లక్నో,ఆగస్టు 6:** దొంగతనం చేసారన్న అనుమానంపై ఇద్దరు మైనర్లపట్ల అత్యంత దారుణంగా స్థానికులు వ్యవహరించిన సంఘ టన వైరల్ కావడంతో పోలీసులు రంగప్రవేశం చేసారు. వారితో మూత్రం తాగించడం తోపాటు ప్రైవేటు భాగాల్లో పచ్చి మిర్చిని రుద్ది మరీ చిత్రహింసలకు గురిచేసారు. అంతేకాకుండా వారికి ఏవో ఇంజెక్షన్లను కూడా ఇచ్చారు. రాష్ట్రంలోని సిద్ధార్థనగర్ జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన విడియోలు ఇపుడు వైరల్ వుతున్నాయి. బాధితులవయసు 10, 15 ఏళ్లు మాత్రమేనని తెలుస్తోంది. కొంతమంది వ్యక్తులు వారిని బెదిరిస్తూ తిడుతున్న సంఘటనలు విడియోలో రికార్డు అయ్యాయి. మూత్రం తాగకపోతే కొడ తామని బెదిరించారు. పౌల్ట్రీలో కోళ్లు, డబ్బు దొంగతనం చేసారని ఆరోపిస్తూ ఇద్ద రినీ పట్టుకుని నిందితులు కట్టేశారు. వారిచేతులు విరిచి ప్యాంటు కిందికి లాగి నేలపై పడుకోబెట్టారు. ఒక వ్యక్తి వారి ప్రైవేటుభాగంలోకి పచ్చిమిర్చిని చొప్పిం చాడు. బాధతో విలవిలాడుతున్నవారికి పసుపురంగులో ఉన్న ఒక ద్రావణాన్ని ఇంజెక్ట్ చేసారు. పత్రాబజార్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని కొంకటిచౌరాహా సమీపంలోని అర్షన్ చికెన్‌షాప్ సమీపంలో ఈనెల 4న ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది. దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించామని, ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా అదనపు ఎస్‌పి సిద్ధార్థ వెల్లడించారు. నిందితులు యుజేర్,అ బ్దుల్, రఫుల్లా, షేర్ ఆలీ, మహ్మద్ అకీబ్, దీపక్‌లను అరెస్టుచేసామని వివరించారు. మిగిలిన వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. వీరిలో ఒకరు పౌల్ట్రీని నిర్వహిస్తున్నట్లు పోలీ సులు వివరించారు. నిందితులపై పోక్సో చట్టంతోసహా వివిధ సెక్షన్లకింద కేసులు నమోదు చేసినట్లు ఎఎస్పీ వివరించారు.

# లెఫ్టినెంట్ గవర్నర్‌కు నేరుగా ఫైళ్లు పంపించిన సిఎస్: సిఎం ద్వారా రావాలని తిప్పి పంపించిన ఢిల్లీ ఎల్జీ సక్సేనా

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రభుత్వాన్ని విస్మరించి ప్రభుత్వప్రధాన కార్యదర్శి నేరుగా ఫైళ్లను లెఫ్టినెంట్‌గవర్నర్‌కు పంపించడంపై ఆప్, లెఫ్టినెంట్ గవర్నర్లమధ్య మళ్లీ యుద్ధం మొదలయింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్ ఈమేరకు ఫైళ్లను నేరుగా ఎల్జీ వికె సక్సేనాకు పంపించడంపై ఆప్ ప్రతినిధులు ధ్వజమెత్తారు. ఈవిధానం సరౌఐనది కాదని గవర్నర్ కార్యాలయం రాజ్‌ని వాస్ ప్రకటన విడుదల చేసింది. అంతేకాకుండా గవర్నర్ ప్రధాన కార్యదర్శిని తీవ్రంగా మందలించినట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు ఆమోదం పొందిన గంటల్లోనే ఆప్‌ప్రభుత్వం ఈవాదనను తెరపైకి తెచ్చింది. ప్రభుత్వప్రధాన కార్యదర్శి రాజ్యంగ విధులను అతిక్రమించి వ్యవహరించారని, మేయర్ షెలీన లోబరాయ్ విజ్ఞప్తిమేరకు 2023 ఆసియా పసిఫిక్ నగరాల సదస్సుకు హాజర్యందుకు అనుమతులు కోరుతూ చేసిన విజ్ఞప్తి ఫైలును ముఖ్యమంత్రి ద్వారా కాకుండా నేరుగా పంపించారు. ఆస్ట్రేలియాలో మేయర్స్ ఫక్షరమ్ సదస్సులోను, 2023 ఆసియా పషిపికన్‌నగరాల సదస్సులోను పాల్గొనేందుకు షెల్లీఓబరాయ్ అనుమతులు కోరారు. అయితే ఈ ఫైలు పంపించిన విధానంపై లెఫ్టినెంట్ గవర్నర్ తీవ్రంగా సిఎస్‌ను మందలించినట్లు సమాచారం. సరైన విధానంలోనే ఫైలును తీసుకురావాలని ఆయన ఆదేశించారని, సంబంధితమంత్రిత్వశాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంనుంచి మాత్రమే ఫైళ్లు రావాలని ఆదేశించారు. తదనంతరంరాజ్‌నివాస్‌నుంచి విడుదలయిన ప్రకటనలో సీఎస్‌ను మందలించినట్లు, నిబంధనలు అతిక్రమించినట్లు ఆప్‌నేతలు చేస్తున్న వాదనలు సరైనవి కావని వ్యక్తం చేసింది. ఆప్ ప్రభుత్వ వివరాల ప్రకారం మేయర్ల సదస్సు ఆస్ట్రేలియాలోని బ్రిస్‌బేన్‌లో అక్టోబరు 11నుంచి 13వరకూ జరుగుతోంది. ఇందుకోసం హాజరయ్యేందుకు ఎంసిడి కమిషనర్ జూన్ 15వ తేదీనే ఈ ఫైలును పట్టణాభివృద్ధి కార్యదర్శి సంజయ్‌గోయల్‌కు పంపిస్తే వాటిని ప్రధాన కార్యదర్శికి పంపించారు. అయితేప్రధాన కార్యదర్శి మాత్రం నిబంధనలు బైపాస్ చేసి ఫైలును నేరుగా ఎల్జీ కార్యాలయానికి పంపించారు. ముందు ఈఫైలును అర్బన్ మంత్రి సౌరభ్ భరద్వాజ్‌శాఖకు పంపించాలి. అన్నిఫైళ్లను ముందు ఎన్నికైన ప్రభుత్వానికి పంపించి ఆపైనే గవర్నర్‌కు వెళ్లాల్సి ఉంది. అయితే సిఎస్ నేరుగా గవర్నర్‌కు పంపించడంపై ఆప్‌ప్రభుత్వం మండిపడింది. ఈఫైలును వెనక్కిపంపించిన సక్సేనా సిఎంపరిశీలన తర్వాతనే తనవద్దకు రావాలని ఆదేశించింది. గతంలో అనేక కీలక అంశాల్లో ఎల్జీ సక్సేనా ముఖ్యమంత్రిని లూప్‌లైన్‌లోనే ఉంచారు. దీనితో ప్రభుత్వం మండిపడింది. తాజా పరిణామాలపై రాజ్‌నివాస్ ప్రత్యేక ప్రకటనచేస్తూ గవర్నర్ మందలించారని, ఖండించారని ఎక్కడా చెప్పలేదని, ఎక్కడా మౌఖికంగా కానీ,లిఖి తపూర్వకంగా కానీ జరగలేదని రాజ్‌నివాస్ ప్రకటించింది.



## వచ్చే శాసనసభలో నేను ఉండకపోవచ్చు

### అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజాసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** బిజెపి బహిష్కృత నేత గోషామహల్ ఎమ్మెల్యే అసెంబ్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను వచ్చే శాసన సభలో ఉండకపోవచ్చునని అన్నారు. ఇంటా–బయటా తాను అసెంబ్లీకి రాకూడదని కోరుకుంటున్నారన్నారు. దూల్‌పేట అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కట్టుబడి ఉంటానని మాట ఇచ్చి, మాట తప్పారన్నారు. ఈ క్రమంలో వచ్చే అసెంబ్లీ సమావేశాలకు తాను ఉన్నా, లేకపోయినా ధూల్‌పేటను అభివృద్ధి చేయాలని స్పీకర్‌ను కోరారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్

## రాష్ట్రంలో ప్రశ్నార్థకమైన ప్రజాస్వామ్యం

### అసెంబ్లీలో చర్చ ఏకపక్షంగా జరిగింది

### సిఎల్పీ నేత భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ అతితక్కువ రోజులు నడిచిందని సిఎల్పీ నేత బట్టి విక్రమార్క విరమ్మించారు. ఒకరోజు సంతాప తీర్మాణం, మూడురోజులు చర్చ జరిగిదని తెలిపారు. ఆదివారం శాసనసభ వాయిదా పడిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. 'అసెంబ్లీలో చర్చ ఏకపక్షంగా జరిగింది. ప్రతిపక్షాలను మాట్లాడనివ్వకుండా గొంతు నొక్కారు. దేశంలోనే అతితక్కువ రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగిన రాష్ట్రం తెలంగాణే..అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పలేదు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యేలను తిట్టడమే సరిపోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారింది. చట్టసభలను బిఆర్ఎస్ కార్యాలయాలుగా మార్చారు' అని భట్టి మండిపడ్డారు. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మాట్లాడుతూ 2014 నుంచి 2023వరకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం 198 రోసులు మాత్రమే సభను నర్విహించిందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో 500రోజులు సభను నిర్వహించామని గుర్తుచేశారు. రాజ్యాంగ నిబంధనల మేరకు 6నెలు సమయం గడిచిపోతుందని అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు.

**అధికారిక లాంఛనాలతో గద్దర్ అంత్యక్రియలు నిర్వహించాలి**

ప్రజాగాయకుడు గద్దర్ మృతిపట్ల కాంగ్రెస్ పార్టీనేతలు సంతాపం వ్యక్తం చేశారు. గద్దర్ అకాల మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని భట్టి విక్రమార్క అన్నారు. సమాజ మార్పుకోసం తన ఆట, పాటతో గద్దర్ పనిచేశారని ..తెలంగాణ ఉద్యమాన్ని పాటతో చైతన్యం చేశాడని కొనియాడారు. గద్దర్ అంతిమ సంస్కారాలను ప్రభుత్వం అంధికారిక లాంఛనాలతో నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**అసెంబ్లీ బాయ్‌కాట్ చేసిన సీతక్క..**




సభలో స్పీకర్ మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడానికి నిరసనగా కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క అసెంబ్లీ సమావేశాలను బాయ్‌కాట్ చేశారు. ఆదివారం మద్యాహ్నం బాయ్‌కాట్ చేసిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. అసెంబ్లీలో ఏం జరగుతుందో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. సబలో వచ్చిన తర్వాత కూడా బిజినెస్ గురించి చెప్పడం లేదని ,ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. జీవో అవర్‌లో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ,ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా తమ సమస్యలు అసెంబ్లీలో మాట్లాడాలని చాలామంది తమకు చెప్తున్నారన్నారు. మరి తమకు అవకాశం ఇవ్వకపోతే ఎలా మాట్లాడేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెలు ఎంత సేపు మాట్లాడినా మైక్ కట్ చేయరు కానీ తాము ఒక్కనిమిషం మాట్లాడితే మైక్ కట్ చేస్తున్నారని విమర్శించారు. సభలో అధికార పార్టీనేతలు అసత్యాలు మాట్లాడుతున్నారని సీతక్క అన్నారు. మిషన్ భరీరథ నీళ్ల ఇస్తే ప్రతి ఊళ్లో వాటర్ ప్లాంట్లు ఎందుకు పెట్టుకుంటారని అడిగారు. అసెంబ్లీలో లేని రేవంత్‌రెడ్డి గుర్తించి మాట్లాడుతున్నారని .ఎన్నికల ప్రచారం కోసం అధికారపార్టీ సభను వాడుకుంటుందని విమర్శించారు.

## దుబ్బాక కోర్టు దుబ్బాకలోనే..

### న్యాయవాదులతో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి భేటీ



ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త:** దుబ్బాక కోర్టు దుబ్బాకలోనే కొనసాగుతుందని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఎంపి క్యాంప్ కార్యాలయంలో ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిని అక్బర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి, పట్టాణాధ్యక్షుడు పల్లె వంశీకృష్ణగౌడ్, న్యాయవాది బాబురావు, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, కౌన్సిలర్ ఆస యాదగిరి, పల్లె రామస్వామిగౌడ్, నాయకులు శ్రీనివాస్, గన్నె భూంరెడ్డి, రోట్టె రాజమౌళి పంతులు, కొత్త కిషన్ రెడ్డి, చింతల కృష్ణ, పండ్ల రాములు, దమ్మగౌని ప్రశాంత్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి దుబ్బాకలోనే దుబ్బాక కోర్టును కొనసాగించాలని వినతిపత్రాన్ని అందించగా వెంటనే స్పందించిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి సంబంధిత మంత్రితో ఫోన్‌లో మాట్లాడారు. దుబ్బాకలోనే కోర్టు కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

## సర్వదా పీడితుల పక్షాన నిలిచిన దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి

### త్వరలో ఆర్ఎల్ఆర్ ట్రస్ట్ సేవలు : సతీష్‌రెడ్డి

**దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త:** దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి తృతీయ వర్థంతి సందర్భంగా స్వగ్రామంలో ఆయన విగ్రహానికి రామలింగారెడ్డి సతీమణి సోలిపేట సుజాత, కుమారుడు సోలిపేట సతీష్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మామిడి మోహన్‌రెడ్డి, నాయకులు పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సోలిపేట సతీష్ రెడ్డి మాట్లాడుతూ రామలింగారెడ్డిపై అభిమానంతో తృతీయ వర్ధంతికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నా చిన్నతనం నుండే మా నాన్నగారు పీడితవర్గ ప్రజలకు అనుకూలంగా పీడించే వర్గాలకు వ్యతిరేకంగా పనిచేశార న్నారు. పీడిత ప్రజల కోసమే నిరంతరం కృషి చేశారన్నారు. జర్నలిస్ట్‌గా ఉంటూ ప్రజలకు మేలుచేశారని గుర్తు చేశారు. 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందిననాటి నుండి తుది శ్వాస వరకు ప్రజల కోసమే పని చేశారని గుర్తు చేశారు. అందరం కలసికట్టుగా పనిచేస్తూ బిఆర్ఎస్ పార్టీ జెండాను దుబ్బాకలో ఎగర వేద్దమన్నారు. త్వరలోనే నియోజకవర్గం స్థాయిలో పేదప్రజలకు సేవ చేసేందుకు ఆర్ఎల్ఆర్ ట్రస్ట్ ఏర్పాటుచేసి తమ వంతుగా పేదలకు సేవ చేస్తామన్నారు.

## శాసనమండలిలో నాలుగు బిల్లులకు ఆమోదం

### వైద్య, ఆరోగ్యశాఖ పనితీరుపై శాసనమండలి ప్రత్యేక అభినందనలు



**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** శాసన మండలి ఆదివారం 4 బిల్లులను ఆమోదించింది. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రత్యేక ప్రకటనలకు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అవకాశం కల్పించారు. అనం తరం మంత్రులు వివిధ బిల్లులను సభలో ప్రవేశ పెట్టగా సభ్యులు వాటిని ఆమోదించారు. తెలంగాణ వైద్య విజ్ఞాన సంస్థ బిల్లు–2023ని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు సభలో ప్రవేశ పెట్టారు. బిల్లు మూలంగా రాష్ట్రంలోని నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందే అవకాశం ఉం టుందని మంత్రి వివరించారు. మంత్రి ప్రవేశపెట్టిన టిమ్స్–2023 బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. తెలంగాణ అల్పసంఖ్యాక వర్గాల కమి షన్(సవరణ) బిల్లు–2023ని షెడ్యూల్ కులాల అభివృద్ధి, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ బిల్లును సభలో ప్రవేశపెట్టి బిల్లు మూలంగా కలిగే ప్రయోజనాలను వివరించారు. సభను బిల్లును ఆమో దిం చింది. తెలంగాణ వస్తువుల సేవల పన్ను(సవరణ) బిల్లు– 2023ని ముఖ్య మంత్రి కె చంద్రశేఖరరావు తరపున వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు బిల్లును సభలో ప్రవేశ పెట్టారు. సభ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించింది. ఫ్యాక్టరీల(తెలంగాణ సవరణ) బిల్లు–2023ను కార్మిక శాఖ మంత్రి సి మల్లారెడ్డి సభలో ప్రవేశ పెట్టారు. సభ బిల్లును ఆమోదించింది.

**వైద్య, ఆరోగ్య శాఖ పనితీరును ప్రశంసించిన మండలి**

తెలంగాణ వైద్య, ఆరోగ్య వాఖ పనితీరుపై శాసనమండలి ప్రత్యేక అభినంద నలు తెలిపింది. క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి వైద్యుల వరకు అందిస్తున్న సేవల పట్ల శాసనమండలి సంతృప్తి తెలుపుతూ ప్రశంసల జల్లు కురిపించింది. సీఎం కేసీఆర్ మార్గ నిర్దేశనంలో మంత్రి హరీష్ రావు తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖను దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు కృషి చేస్తున్నారని శాసనమండలి అభినందనలు తెలిపింది.

## సింగరేణికి పూర్వవైభవం తేవాలి

- అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించండి
- 'దళితబంధు', 'గిరిజనబంధు'ల్లో పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** సింగరేణితో ఆస్ట్రేలియా మొజాంబిక్‌లో మైనింగ్ చేయించే అనుభవం వున్న ముఖ్యమంత్రి ముందు ఆ సంస్థ తన కాళ్లపై తాను నిలబడేలా పూర్వవైభవం తేవాలని బిజెపి నాయకుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కోరారు. తెలంగాణ ఆవిర్భావం స్వరాష్ట్రంలో సాధించిన ప్రగతిపై ఆయన లఘు చర్చలో పాల్గొని 2014లో సింగరేణిలో 62వేల కార్మికులు పనిచేసేవారి ఇపుడు ఆ సంఖ్య 42వేలకు తగ్గిందని ఆయన చెప్పారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం మంచి నిర్ణయమని అయితే అందులో 240 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగాలను కూడా క్రమ బద్ధీకరణ చేయాలని కోరారు. ఆర్టీసి కార్మికులకు బకాయి వున్న రెండు పిఆర్‌సిలు కూడా ఇవ్వాలని సిసిఎస్ సంబంధించిన ఆర్థిక అంశాలను త్వరగా కార్మికులకు లాభదాయకంగా వుండేలా పరిష్కరించాలని ఆయన సూచించారు. దళితబంధు, గిరిజనబంధు, బిసిలకు ఇచ్చే ఆర్థిక లబ్ది పథకాలు పేదలను ప్రాధాన్యతగా తీసుకొని ముందుగా మంజూరు చేయాలని ఆయన కోరారు. 132 బిసి కులాలకు లబ్ధికలిగేలా పథకాలు రూపొందించాలని ఆయన కోరారు. బిజెపికి కనీసం శాసనసభలో రూమ్ కూడా ఇవ్వలేదని స్పీకర్ పట్ల అసం తృప్తిని వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను అవమాన పరచడం ప్రజా స్వామ్యాన్ని అగౌరవపచడ మేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ప్రోటోకాల్ కాపాడేందుకు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. డబుల్ బెడ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు అందిచాలని కోరారు. సమానపనికి సమానవేతనం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వాలని కోరారు. 33 మెడికల్ కాలేజిలు, అప్‌గ్రేడ్ చేసిన ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా వైద్యపరికరాలు కూడా సమకూర్చాలని ఆయన సూచించారు. సెకండ్ ఏఎన్ఎం ఫస్ట్ ఎఎన్ఎం చేసే విధులు ఒకటనని వారికి జీతాల్లో ఎందుకు తేడా ఉండాలని దానిపై దృష్టికేంద్రీకరించాలని కోరారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో రిజ్వేషన్ కల్పించాలని ఆయన సూచించారు. పాఠశాలలో అన్ని సబ్జెక్టుల టీచర్లను నియామకం చేయాలని కోరారు. తెలుగు బోధించేవారు మ్యాథ్ చెప్పే దుస్థితి వుందని ఆయన అన్నారు. గెస్టులెక్చరర్లకు 12 నెలలు జీతాలు ఇవ్వండి అని అన్నారు. విద్యార్థులు అధికంగా వుండే స్కూళ్ళను రెసిడెన్షియల్ స్కూల్ గా మార్చాలని ఆయన కోరారు.

## అసెంబ్లీని ముట్టడించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

### కొద్దిసేపు ఉద్రిక్తత

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశల సందర్భంగా ముట్టడి పర్వం కొనసాగుతూనే వుంది. అసెంబ్లీ సమావేశాలు మొదలైన రోజు నుంచి వరుసగా రోజు ఏదో ఒక రాజకీయ పార్టీ లేదా సంస్థ తరపున శాసనసభ ముట్టడికి ప్రయత్నాలు జరుగుతుండడం తెలిసిందే. ఆదివారం నాడు ఎస్ ఎఫ్ఐ విద్యార్థులు, నేతలు ఒక్కసారిగా అసెంబ్లీ వైపు దూసుకురావడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థులకు మూడేళ్లగా పెండింగ్‌లో వున్న స్కాలర్‌షిపులు, ఫీజ్ రియంబర్స్‌మెంట్‌లు 5177 కోట్ల రూపాయ లు వెంటనే విడుదల చేయాలని ఆందోళనకారులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్శిటీలలో ఖాళీగా వున్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు సర్కారును కోరారు. ఉన్నత పాఠశాలలు, కెజిబివిలు, మోడల్ స్కూల్స్‌లోకి విద్యార్థి సంఘాలను అనుమతించవద్దని సెక్యూలర్ పేరు తో విద్యా శాఖ డైరక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అద్దె భవనాలలో నడుస్తున్న గురుకులాలు, కెజిబివి సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని, ఇందుకోసం ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటయించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో వెంటనే తీర్మానం ఆమోదింప చేయాలని వారు కోరారు. కాగా ఆందోళనకారులు అసెంబ్లీ లోపలికి చొచ్చుకు పోయేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు అడ్డుకోవడంతోపాటు వారిని బలవంతంగా వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి

### జిల్లా నేతలతో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి భేటీ

### 9 నుంచి 31వ తేదీ వరకు కార్యక్రమాలు

### ప్రతి గ్రామానికి చేర్చేలా ప్రచారం నిర్వహించాలి



**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా నేను పుట్టిన నేల నను కన్న దేశం(మేరీ మాటి–మేరా దేశ్) కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్రకార్యాలయంలో మేరీ మాటి – మేరా దేశ్ జిల్లా నేతలతో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అన్ని జిల్లాల నుంచి కమిటీ సభ్యులు సమావేశానికి హాజరు అయ్యారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో దేశవ్యాప్తంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్న వేళా భారతదేశ వైభోవోపేతమైన చరిత్రను, దేశ స్వాతంత్ర్య కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఆగస్టు 9వ తేది నుంచి అక్టోబరు 31వ తేది వరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మన మట్టికి మనస్సులు, మన వీరులకు వందనం అనేది ఈ కార్యక్రమ నినాదం అన్నారు. ఆగస్టు 13 నుంచి 15వ తేది వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి చేర్చేందుకు అవసరమైన ప్రచారం కల్పించేలా మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. నేను పుట్టిన నేల నను కన్న దేశంలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు పంచాయతీ స్థాయిలో, మండల స్థాయిలో జిల్లా స్థాయిలో, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ కార్యక్రమాల నిర్వహణ ద్వారా దేశ కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ప్రతి వీరుడు, వీరమాతలకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మూడు దశల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఘనమైన భారతదేశ సంస్కృతి, వారసత్వాలకు ప్రోత్సాహించడం, ప్రచారం చేయడ అన్నారు. దేశ ఐకమత్యం, సారభౌమత్వం కోసం నిరంతర కృషి, దేశ రక్షణ కోసం దేశాభివృద్ధికోసం త్యాగాలు చేసిన వారందినీ గుర్తుచేసుకుని, గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్ని గ్రామాల్లో ప్రతి వ్యక్తి తన చేతిలో మట్టిన పట్టుకుని, వ్యక్తిగతంగా లేదా బృందంగా సెల్ఫీలు తీసుకుని వెబ్‌సైట్‌లో పోస్టు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో 75 మొక్కలను నాటుతూ అమృత పార్కులను ఏర్పాటు చేయాలన్నారు. మన దేశ స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను మొదలుకుని, నేటి అభివృద్ధి పథంలోన ప్రయాణం వరకు ప్రతి అంశాన్ని దేశ ప్రజలకు గుర్తుచేయడం ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశ్యం అన్నారు. దేశం పట్ల గౌరవభావాన్ని ప్రేమను భక్తిని భవిష్యత్తు తరాల్లో స్ఫూర్తిని రగించేలా ఈ కార్యక్రమ రూపకల్పన జరిగిందన్నారు. దేశ చరిత్రంలో ఈ కార్యక్రమం ప్రత్యేకంగా గుర్తుండిపోయేలా అన్ని వర్గాల ప్రజలు కలిసి పనిచేయాలన్నారు.

## మేదర్ల సమస్యలపై త్వరలో నిరసన ప్రదర్శనలు

- మేదరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 6, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా మేదర్లు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని వెంటనే పరిష్కరించకపోతే త్వరలో రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో మేదర్లు పెద్దయెత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టాల్సి వస్తుందని తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వి.మురళీకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆయన ఆదివారం తమ సమస్యలు, డిమాండ్లలపై పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వెదురు వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్న 90వేలమంది కార్మికులను ప్రభుత్వం ఆర్థికపరంగా ఆదుకోవాలని, ఈ వృత్తిపైన ఆధారపడి జీవిస్తున్న మేదర్లకు గత 6 సంవత్సరాలుగా ప్రభుత్వం వెదురు సరఫరా చేయకపోవడంతో అనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే సదరు సొసైటీలకు తగినంత వెదురు సరఫరాచేయాలని; 2023 సంవత్సరం నుండి ప్రభుత్వం పెంచిన ధరలను రద్దుచేసి 2018నాటి పాత ధరలను ప్రామాణికంగా తీసుకుని చేతి వృత్తి చేసుకునే మేదరులను ఆదుకోవాలని; రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాల్లో మేదర్లకు వృత్తివిద్య నైపుణ్య ఉచిత శిక్షణా శిబిరాలను ఏర్పాటుచేసి సుశిక్షితులకు 10లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలన్న తదితర డిమాండ్లను వివరిస్తూ, తమ సమస్యలు, డిమాండ్లను పరిష్కరించకపోతే పోరాటం తప్పదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్ట యాదగిరి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శీలం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, కోశాధికారి మహేష్, పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మురళీకృష్ణ, యాదగిరి, వెంకటేష్, లక్ష్మణ్ తదితర సంఘ నాయకులు

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

### సాధించిన విజయాలపై మండలిలో చర్చ

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు.. సాధించిన విజయాలపై శాసనమండలిలో ఆదివారం సుదీర్ఘ చర్చ జరిగింది. చర్చను మాజీ స్పీకర్, శాసనమండలి సభ్యుడు మధుసూదనాచారి ప్రారంభించారు. సుమారు గంటన్నర సేపు మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు కోసం మలి విడత ఉద్యమం ప్రారంభం నుంచి.. రాష్ట్ర సాధన వరకు జరిగిన విషయాలను సోదాహరణంగా వివరించారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత వివిధ రంగాల్లో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిన విధానాన్ని వివరించారు. ఇదే అంశంపై జరిగిన చర్చలో 13 మందికిపైగా సభ్యులు మాట్లాడారు. జీవన్‌రెడ్డి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్టు అధికారిక లెక్కలు ఉన్నప్పటికీ ప్రభుత్వం 1.30 లక్షల ఉద్యో గాలను భర్తీ చేస్తామని ప్రకటించింది. అందులో 80వేల ఉద్యోగాలను నేరుగా భర్తీ చేస్తామని.. మరో 50వేల ఉద్యోగాలను పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేసిందో చెప్పాలన్నారు. రాష్ట్రంలో 20వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వాటి భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. చర్చల్లో మధుసూదనాచారి, మీర్జా రియాజుల్ హాసన్ ఎఫెండి,దేశపతి శ్రీనివాస్, టి జీవన్‌రెడ్డి, భానుప్రసాద్, ఏ నర్సిరెడ్డి, తక్కెళ్ల పలి రవీందర్‌రావు, యెగ్గె మల్లేషం, పాడి కౌషిక్‌రెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, మీర్జా రహమత్ బేగ్, తాతా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో హింస లేకుండా ఎక్కడా ఎలా వ్యవహారించాలో.. అక్కడ అలా వ్యవహారిస్తూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి.. అనంతరం రాష్ట్రాన్ని అనేక రంగాల్లో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపారని సభ్యులు తెలిపారు. తెలంగాణలో అమలు జరుగుతున్న పలు సంక్షేమ పథకాలు ఏ ఇతర రాష్ట్రాల్లోనూ అమలు జరగడం లేదని.. సీఎం కేసీఆర్ దేశానికి ప్రధాన మంత్రిగా ఇటువంటి సంక్షేమ పథకాలను దేశంలో అమలు చేసేలా ప్రజలు దీవించాలని.. అలా దీవిస్తారని ఆశిస్తున్నట్టు అధికార బీఆర్ఎస్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## కాలిఫోర్నియాలో మామిడిశెట్టికి ఘన సన్మానం

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** అమెరికా కాలిఫోర్నియాలోని సిలికాన్ వ్యాలీలో సిలికానాంధ్ర సంస్థ వారు సమైక్య సాహితి అధ్యక్షుడు, కవి, రచయిత మామిడిశెట్టి గోపాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో సిలికానంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూచిబొట్ల ఆనంద్ ఆధ్వర్యంలో ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ సాహిత్య కార్యక్రమాల నిర్వహకునిగా మామిడిశెట్టి సేవలు ప్రశంసనీయమన్నారు. 40 యేళ్లుగా వివిధ రంగాల్లో చేస్తున్న కృషి స్ఫూర్తి దాయకమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత నటుడు కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ ప్రధాన పాత్రధారిగా ప్రదర్శించబడిన శ్రీనాధుడు పద్య నాటకం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సినీ నటుడు ప్రదీప్ సోదరుడు దిలీప్, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్, తెలంగాణ సమాచార, పౌరసంబంధాల శాఖ జెడి శ్రీనివాస్, బహుభాషావేత్త డాక్టర్ నల్లమెలి భాస్కర్, డాక్టర్ గంధ్ర లక్ష్మణరావు, ధాన్యం సేనాదిపతి, సాహితి గౌదమి అధ్యక్షులు నంది శ్రీనివాస్, కార్యదర్శి అనిల్ కుమార్, సవమైసక్య సాహితి సహధ్యక్షుడు ఎన్ స్వామి, ప్రధాన కార్యదరిశి అనంతాచర్య, ఎస్ వేణుశ్రీ, దేవేందర్, అన్నవరం, కందుకూరి అంజయ్య, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం పోరాటం చేసింది టిఆర్ఎస్ మోసం చేసింది కాంగ్రెస్: విప్ బాల్కసుమన్

**హైదరబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణ కోసం కెసిఆర్ నేతృత్వంలో పోరాటం చేసింది బి ఆర్ ఎస్ మాత్రమేనని మోసం చేసిందఇ కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్ బాల్కసుమన్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ లఘు చర్చలో మాట్లాడుతూ అన్నారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ అంటు మంత్రి పదవుల కోసం గళం ఎత్తేవారి ఆరోపించారు. 1954, 1969 2009లో ఇలా అనేకసార్లు తెలంగాణను కాంగ్రెస్ మోసం చేసిందని చెప్పారు. 14 ఎఫ్, ఫ్రీజోన్ అంశంపై కెసిఆర్ పోరాటం చేస్తే మన కాంగ్రెస్ నాయకులు రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి పంచన చేరి తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా వ్యవహరించారని అన్నారు. శ్రీకాంతచారి, వేణుగోపాల్‌రెడ్డి, యాదయ్య వంటి విద్యార్థులు బలిదానాలు చేయాల్సి న పరిస్థితి కాంగ్రెస్ తీసుకొచ్చిందని ఆయన ఆరోపించారు. కరీంనగర్‌లో తెలంగాణ ఉద్యమకారులపై తుపాకితో పరిగెత్తిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడని ఆయన గుర్తుచేశారు. అంతకుముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో రైతులకు సాగునీటి కష్టాలు తొలిగిపోయాయని చెప్పారు. తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరుగుతుందని ఆయన చెప్పారు.



ఆదివారం హుస్నాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

## 'ధరణి' సమస్యలపై ప్రభుత్వ నాన్చుడు ధోరణి!

### హామీలు అమలుచేయకుంటే ప్రజాపోరాటాలు

### సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కరించకుండా ప్రభుత్వం నాన్చుడు ధోరణి అవలంబిస్తోందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంవకటరెడ్డి మండిపడ్డారు. ఆదివారం అణభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంతో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పెండింగ్‌లో 11లక్షల సాధాబైనామా దరఖాస్తులు ఉన్నాయని తద్వారా రైతులు రైతుబంధు పథకాన్ని పొందలేక పోతున్నారన్నారు. ధరణి పోర్టల్‌లో ఆప్షన్ పెట్టి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్టీసి ప్రభుత్వంలో విలీనంపై గవర్నర్ తమిళిసై లేవనెత్తిన ఆంశాలపై అవసరమైతే ప్రభుత్వం ఒక్క రోజు శాసనసభ సమావేశాలు పొడిగించయినా వారిని విలీనం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఆరోగ్య శాఖలో రెండో ఎఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి నోటిఫికేషన్‌లో వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో రాష్ట్రానికి పారిశుధ్య అవార్డులు వస్తున్నా యని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం మాని ఆ అవార్డులు వచ్చేందుకు ప్రతీరోజు ప్రశమపడుతున్న కార్మికుల సమస్యలు తీర్చాలన్నారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్, ఆయా మండలాల అధ్యక్షులు కొమ్ముల భాస్కర్, ముంజ గోపి తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్డీపి శాతానికి అనుగుణంగా పెరగని పెట్టుబడి వ్యయం

### కేంద్ర గ్రాంట్లు 44 శాతానికి తగ్గుదల, రెవెన్యూ లోటు రూ.9,335 కోట్లు

### కాగ్ నివేదిక వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 6:** తెలంగాణ ఆర్థిక స్థితిగతులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్-కాగ్ పలు అంశాలను నివేదించింది. తెలంగాణలో పెరుగుతున్న జిఎస్డీపి శాతానికి అనుగుణంగా పెట్టుబడి వ్యయం పెరగడంలేదని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్-కాగ్ అభిప్రాయపడింది. 2022 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి కాగ్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ఉభయ సభల్లో ప్రవేశపెట్టింది. అప్రోప్రియేషన్ అకౌంట్స్, ఫైనాన్స్ అకౌంట్స్‌పై కాగ్ నివేదికలను అసెంబ్లీ, మండలిలో ఉంచారు. 2021-22 రాష్ట్ర ప్రభుత్వం 11 గ్రాంట్లకు సంబంధించి రూ.75వేల కోట్లు అధికంగా వ్యయం చేసిందన్న కాగ్... ఆర్థిక, నీటిపారుదల, వైద్య-ఆరోగ్యం పంచాయతీరాజ్ శాఖల కేటాయింపులకు మించి 34 శాతం ఖర్చు అయ్యాయని పేర్కొంది. గృహ నిర్మాణం, పరిశ్రమల శాఖల కేటాయింపు కంటే తక్కువగా ఖర్చు చేశారని వివరించింది. ఆదివారం ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు మార్చి 2022తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కాగ్ రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

**2021-22 ఓవర్ డ్రాఫ్ట్**

2021-22లో రాష్ట్ర ప్రభుత్వం 289 రోజుల పాటు స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీ, 259రోజుల పాటు వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ సౌకర్యం తెలంగాణ ప్రభుత్వం వినియోగించుకుందని కాగ్ నివేదిక తెలిపింది. 2021-22లో రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల పాటు 22,669 కోట్ల రూపాయల ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లిందని పేర్కొంది. 2021-22 వరకు రాష్ట్ర రుణాలు 3,14,662 కోట్లరూపాయలు ఉన్నాయని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వివరించింది.మొత్తం జిఎస్డీపిలో అప్పు 27.40శాతంగా ఉందని కాగ్ వివరించింది.

## నీళ్లు, నిధులు, నియామకాలు ఏవి?

### అసెంబ్లీలో కాంగ్రెస్ పక్ష నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రం ఏర్పడి పదేళ్ల అయినా నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం ఎక్కడని శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని ప్రజలు వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసువచ్చారు. శాసనసభలో ఆదివారం రాష్ట్ర ఏర్పాటు, జరిగిన ప్రగతిపై జరిగిన స్వల్పకాల చర్చలో పాల్గొని మాట్లాడుతూ పోడు భూముల సమస్య ఎప్పటి నుండో ఉందన్నారు. రాష్ట్రం వస్తే పోడు భూముల సమస్య పరిష్కారం అవుతుందని గిరిజనులు ఎదురు చూశారని కానీ అది జరగ లేదని చెప్పారు. పోడు భూమలకు పట్టాలు ఇవ్వకపోగా, రికార్డుల్లో సైతం లేకుండా చేశారని విమర్శించారు. పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజనులపై దౌర్జన్యాలు చేస్తూ పంటలను పాడు చేస్తున్నారని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లోని ఐటీడీఏలను నిర్వీర్యం చేశారన్నారు. అధికారులు, సిబ్బంది లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాలకు ఇచ్చిన అసైన్డ్ భూములను లాక్కొంటున్నారని, అభివృద్ధి పనులకు పేదల భూములు కాకుండా ఇతర వర్గాలకు చెందిన భూములను కొనుగోలు చేసి సేకరించాలని సూచించారు. ధరణిలో నిరుపేదలకు ఇచ్చిన భూములను చూపించడం లేదని, వాటిని నమోదు చేసి, వారి పేర్లను పొందుపరచాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీలకు వేదిక సిద్దిపేట

### హాఫ్ మారథాన్ రన్ పోటీలతో పరుగుల సందడి

### హైదారాబాద్‌లో నిర్వహించే హాఫ్ మారథాన్ రన్‌ను ప్రతియేటా సిద్దిపేటలో నిర్వహిస్తాం: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడ పోటీలకు సిద్దిపేట వేదికైందని రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. అరోగ్య, స్వచ్ఛ సిద్దిపేటలో భాగంగా అరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడానికి సీపీ శ్వేత, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో అదివారం నిర్వహించిన హాఫ్ మారథాన్ రన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాఫ్ మారథాన్ రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. అలాగే రంగనాయకసాగర్ వద్ద నిర్వహించిన హాఫ్ మారథాన్ 10కె, 5కె రన్‌లను ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని హాఫ్ మారథాన్ రన్‌తో సిద్దిపేట పరుగుల సందడిగా మారి సరికొత్త కార్యక్రమానికి వేదికైందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన సిద్దిపేట క్రీడా హబ్‌గా హాఫ్ మారథాన్ రన్ లాంటి కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.
అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం,స్విమ్మి ంగ్ పుల్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఇతరులకు అదర్శంగా నిలువాలన్నదే తన లక్ష్యమన్నారు. రన్నింగ్ అనేది ప్రతి మనిషి దిన చర్యలో ఒక భాగం కావాలన్నారు. హైదారాబాద్‌లో నిర్వహించే హాఫ్ మారథాన్ రన్‌ను ప్రతి యేటా సిద్దిపేటలో నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యవరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. సిద్దిపేట హాఫ్ మారథాన్ రన్‌కు బ్రాండ్ అంబాసిడర్స్‌గా తాడూరి శ్రీకాంత్, డాక్టర్ నాగలక్ష్మి నిలిచారని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. గొప్ప కార్యక్రమానికి పునాది వేసిని సీపీ శ్వేతను మంత్రి అభినందించారు.

## మమ్మల్ని ప్రభుత్వ కళాశాలల్లో విలీనం చేయండి

### సిఎం కెసిఆర్‌కు ఎయిడెడ్ టీచింగ్, నాన్‌టీచింగ్ జెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 6,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఎయిడెడ్ టీచింగ్ నాట్ టీచింగ్ సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ కళాశాలలో పూర్తిస్థాయిలో విలీనం చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సిద్ద జగన్మోహన్, ప్రధాన కార్యదర్శి జి.వి కృష్ణారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జీతాలు రాక జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జూనియర్ కళాశాలలో 274 డిగ్రీ కళాశాలల్లో 570మంది సిబ్బంది ఉన్నారని దాదాపు ఇందులో 700మంది టీచింగ్ నాన్‌టీచింగ్ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో సిఎం కెసిఆర్ తమకు ప్రభుత్వ సిబ్బందిగానే గుర్తిస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు.

## విద్యార్థి మృతదేహంతో కాలేజీ ముట్టడికి యత్నం

### బస్టాండ్ సెంటర్‌లో శవంతో ధర్నా

### డిఎస్పీ హామీతో విరమించిన ఆందోళన

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** విద్యార్థి ఆత్మహత్యకు కారకులైన కాలేజీ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌ను వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబ సభ్యులు, స్నేహితులు, రాంనగర్ వాసులు మృతదేహంతో నిరసనకు దిగారు. ర్యాలీగా బయల్దేరిన వారు బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై బైఠాయించారు. శవంతో ఆందోళన చేపట్టారు. రెహాన్ చనిపోవడానికి కారకులైన ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌ను వెంటనే అరెస్టు చేయాలని, యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. తమకు న్యాయం చేయాలంటే నినాదాలు చేశారు. దీంతో బస్టాండ్ సెంటర్ మొత్తం మారుమోగింది. అనంతరం కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ అక్కడికి చేరుకొని మాట్లాడారు. రేహాన్ ఆత్మహత్యకు కారకులైన ఎంతటి వారినైనా వదిలేది లేదని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, యాజమాన్యంతో మాట్లాడి మీకు తగు న్యాయం చేసానతమని హామీ ఇచ్చారు. దీంతో వారు శాంతించి ఆందోళన విరమించారు.

# స్టేషన్లకు కొత్తరూపు

- దేశవ్యాప్తంగా 25వేల కోట్ల వ్యయంతో 508 స్టేషన్లకు మహార్దశ
- వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ
- నాంపల్లిస్టేషన్‌లో శ్రీకారం చుట్టిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి


సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, జిఎం అరుణ్‌కుమార్ జైన్

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 6, ప్రభాతవార్త:** చారిత్రాత్మక ఘట్టానికి ప్రధాని నరేంద్రమోది శ్రీకారం చుట్టారు. ఒకేసారి 508 స్టేషన్ల ఆధునీకరణ పనులకు ఆదివారం రిమోట్ వీడియో లింక్ ద్వారం శంకుస్థాపనలు చేశారు. అందులో భాగంగా నాంపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంలేదన్నారు. రైల్వే ప్రాజెక్టులతో పాటు 2407 కిలో మీటర్ల పొడవుగల మరో 33 ప్రాజెక్టుల పై సర్వేజరుగుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 21 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులకు ప్రధాని మోడీ వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. ప్రధాని నరేంద్రమోది రూ.2447 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మొత్తం 508 స్టేషన్లు 27 రాష్ట్రాలకు ప్రధాని శంకు స్థాపనలు చేశారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నాంపల్లి రైల్వే స్టేషన్ జరిగిన ఆధునికరణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరాజన్‌తో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా 12 కొత్తప్రాజెక్టులకు రూ.8494 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు.

సికింద్రాబాద్ స్టేషన్‌ను రూ.700 కోట్లతో అభివృద్ధి జరుగుతుందన్నారు. రైల్వే ప్రమాదాలను అరికట్టడంతో పాటు స్వదేశీ పరిజ్ఞానంతో టెక్నాలజీ కవచ్ డెవలప్ చేసినట్లు చెప్పారు. అండర్ గ్రౌండ్ బ్రిడ్జితో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించామని కేంద్ర మంత్రి వెల్లడించారు. రైల్వే ప్రయాణికులు ఒక ఫ్లాట్ ఫాం మీది నుంచి మరో ఫ్లాట్ ఫాం మీదకి వెళ్లేందుకు 38 ఫుట్ ఓవర్ బ్రిడ్జీలను తెలంగాణ రాష్ట్రంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. పేదవాడు, ఉద్యోగస్తుల రైలుగా పేరున్న ఎంఎంటీఎస్ రైళ్లను పొడగించేందుకు కేంద్రం స్వీకారం చుట్టిందన్నారు. రూ.350 కోట్లతో హైదరాబాద్ నుంచి యాదాద్రి వరకు తీసుకెళ్లేందుకు ప్రధాని మోది నిధులను మంజూరు చేశారని చెప్పారు.
హైదరాబాద్‌లో మొత్తం మూడు రైల్వే స్టేషన్లకు అదనంగా చర్లపల్లి రైల్వే టర్మినల్ పనులు ప్రారంభమవుతున్నాయన్నారు. ఈ ఏడాడి చివరి నాటికి దాదాపు పూర్తి చేసి ప్రజలకు అంతితం చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ఇప్పటికే కోట్లాది రూపాయలను అందించినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌తో పాటు కాచిగూడ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ట్రిపుల్‌ఆర్ పరిధిలో రైల్వే ప్రాజెక్టు రానుందని వెల్లడించారు. రోడ్డు నిర్మాణం కోసం భూ సేకరణ ప్రక్రియలో తెలంగాణ ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని విమర్శించారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ సహకరించడంలేదని విమర్శించారు. సగం నిధులు ఇస్తామని కేంద్రం ముందుకు వచ్చినా తెలంగాణ ప్రభుత్వం పనులు వేగం చేయడం లేదని ఆరోపించారు.
దేశంలో ఎక్కువగా ఉండే రైల్వే స్టేషన్లను మరింత ఆధునీకరించేందుకు లక్ష్యంగా ముందుకెళ్లుతుందన్నారు. ఇందులో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్‌లో 55,బిహార్ 49,మహారాష్ట్ర 44,పశ్చిమబబెంగాల్ 37,మధ్యప్రదేశ్ 34,అసోం 32,ఒడిశా 25,పంజాబ్22,గుజరాత్, తెలంగాణ 21,ఝార్ఖండ్ 20,ఏపి తమిళనాడు 18, హరియాణ 15,కర్ణాటకలో 13 రైల్వే స్టేషన్లను ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా స్పెషల్ రైల్వే స్టేన్లలో ఉన్న మౌళిక సదుపాయాల ఆధునీకరించనున్నారు. తెలంగాణలో అభివృద్ధి చేసే 21 స్టేషన్లకు 894 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ రైల్వే అభివృద్ధి అంటే దేశంలోని సామాన్య ప్రజల అభివృద్ధి అన్నారు. రోగులు, విధ్యార్థులకు, మధ్యతరగతి ప్రజలకు, వ్యాపారులకు రైల్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం అరుణ్‌కుమార్, డిఆర్ ఎం భరతేష్ కుమార్ జైన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ని సిఎంగా ప్రకటించే ధైర్యం కెసిఆర్‌కు ఉందా?

### లక్షల కోట్ల ఆర్టీసి ఆస్తులను కాజేసే కుట్రలో భాగమే విలీనం డ్రామా

### బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్



**కరీంనగర్, ప్రభాతవార్త :** అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి, సీఎం కుమారుడు కేటీఆర్ వ్యవహరిస్తున్న తీరు మార్చుకోవాలని బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసిఆర్ కొడుకు (కేటీఆర్)కు అహంకారం ఎక్కువైందని వ్యాఖ్యనించారు. ఆదివారం అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని 508 రైల్వే స్టేషన్‌ల అభివృద్ధి కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా భారత ప్రధాని నరేంద్రమోఈ ప్రారంభించగా కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డ్రగ్స్ తీసుకుంటాడెమో ఎప్పుడు నిషాలో ఉంటాడు కదా .. అందుకే మంత్రి కేటీఆర్ కూడా అలా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. కేటీఆర్ అహంకారం చూసి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు చీదరించుకుంటున్నారని మండిపడ్డారు. ఇవన్నీ తెలిఏ కేటీఆర్‌ను సీఎంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించడం లేదన్నారు. కేటీఆర్ నిన్ను సీఎంగా ప్రకటించే దమ్ముందా .. దమ్ముంటే ఎన్నికలకు ముందే సీఎంగా నిన్ను ప్రకటించమని కేసిఆర్ చెప్పు అని సవాల్ విసిరారు. అదే జరిగితే బీఆర్ఎస్ పార్టీలో ఒక్క ఎమ్మెల్యే కూడా పార్టీలో ఉండరని, అందరూ వెళ్ళిపోతారని అన్నారు. అసెంబ్లీ రాజాసింగ్‌ను చూస్తేనే కేటిఆర్‌కు వణుకు పుడుతుందన్నారు. కేటిఆర్‌కు దుమ్ముంటే గోషామాల్‌లో రాజాసింగ్‌పై పోటీ చేసి గెలవమను అంటూ సవాల్ విసిరారు. కరీంనగర్ తీగలగుట్టలో రోడ్డుపై రైల్వే ట్రాక్‌లు ఉంటే కేంద్ర జాతీయ రహదారులు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడితే పూర్తి స్థాయి నిధులు తీసుకొచ్చారని తెలిపారు. కేంద్రం చేసిన అభివృద్ధి పనుల్లో భాగమే తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసిందని, కేంద్రాన్ని తిట్టడమే పనిగా సీఎం, మంత్రులు పెట్టుకున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికులను విలీనం చేస్తామంటూ మోసం చేయాలని, కేసిఆర్ చేసిన కుట్రలు బయటకు రావడంతోనే రాష్ట్ర గవర్నర్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆర్టీసీ కార్మికులకు ఇవ్వాల్సిన రూ.9వేల కోట్ల మేరకు పీఎఫ్ నిధులతో పాటు సీసీఎస్ నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందని ఆరోపించారు. ఆర్టీసీకు చెల్లించాల్సిన పైసలివ్వకుండా, ఆర్టీసీకు ఎంత ఆస్తి ఉందని చెప్పకుండా విలీనం చేస్తారా అని ప్రశ్నించారు. ఆర్టీసీకు దాదాపు రూ.1లక్ష కోట్ల ఆస్తులున్నాయని, వాటిని బీఆర్ఎస్ లీడర్లు, కేసిఆర్ బంధువులకు లీజు పేరుతో దోచి పెడుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం సిగ్గు చేటని, తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేసిఆర్ భాష, అహంకారం చూసి ఆ పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు చీదరించుకుంటున్నారన్నారు. నిరుద్యోగులు అల్లాడుతున్నారని, పరీక్షలు నిర్వహించడమే చేతగాదని, పరీక్షలు నిర్వహిస్తే పేపర్ లీకైతదని, ఒకవేళ పరీక్షలు సరిగ్గా జరిగితే ఉద్యోగ నియామకాలు చేయరు ... ఎప్పుడైనా ఉద్యోగాలిస్తే ఆ ఉద్యోగులకు సక్రమంగా జీతాలియ్యరని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆర్టీసి బిల్లుకు ఓకే

≫ ఆయన... అవసరమైతే మరి కొంత భూమి సేకరిస్తామన్నారు. ఆర్టీసి ఉద్యోగులకు పిఆర్‌సి ఇస్తామని స్పష్టం చేశారు. గవర్నర్ పనిలేని పని పెట్టుకొని 96 క్లారిఫికేషన్ల అడిగారని, చివరికి గవర్నర్‌కు జ్ఞానోదయమై ఆర్టీసి బిల్లు ఒకే చేసి పంపించారన్నారు. ఆర్టీసి కార్మికుల పక్షాన, తన పక్షాన సిఎం కెసిఆర్ గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

**నేను కూడా రవాణా శాఖ మంత్రిగా పనిచేశా**

"నేను కూడా రవాణాశాఖ మంత్రిగా పనిచేశా.. ఆరోజుల్లో ఆర్టీసి రూ.14 కోట్ల నష్టాల్లో ఉండేది. ఆ నష్టాన్ని పూడ్చి... వివిధ ప్రక్రియల ద్వారా మరో రూ.14 కోట్ల ఆదాయం తెచ్చాం' అని సిఎం కెసిఆర్ చెప్పారు." డీజిల్ ధర పెరగటం ఆర్టీసికి పెను భారంగా మారింది. ఆర్టీసిలో రోజుకు 6లక్షల లీటర్ల డీజిల్ వినియోగిస్తారు. ఆర్టీసి పరిస్థితిపై కేబినెట్‌లో 5 గంటలు చర్చించాం. చివరికి ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలోకి తీసుకోవాలని అనుకున్నాం' అని తెలిపారు." ఏ పని చేసినా ప్రభుత్వానికి ఒక బాధ్యత ఉంటుంది. యువ ఐఏఎస్ ఆఫీసర్లను నియమించి ఆర్టీసిని గాడిలో పెడతాం. ఉద్యోగ భద్రత వస్తుందని వారు కూడా సంతోష పడుతున్నారు' అని సిఎం కెసిఆర్ తెలిపారు.

**ఆర్టీసి ఉద్యోగులందరికీ,వారి కుటుంబాలకు గవర్నర్ శుభాకాంక్షలు**

టిఎస్ ఆర్టీసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే బిల్లుపై ఎట్టకేలకు సందిగ్ధత వీడింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సమ్మతించారు. దీంతో ఆ బిల్లును సభలో ప్రవేశపెట్టేందుకు మార్గం సుగమం అయింది. బిల్లుపై తొలుత గవర్నర్ పలు సందేహాలు లేవనెత్తారు. దీంతో సభలో ప్రవేశపెట్టడంపై ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో రవాణాశాఖ అధికారులతో రాజ్‌భవన్‌లో తమిళిసై సమావేశమయ్యారు. లేవనెత్తిన సందేహాలపై రవాణాశాఖ, ఆర్టీసి ఉన్నతాధికారులు ఆదివారం గవర్నర్‌కు వివరణ ఇచ్చారు. వారితో సమావేశం అనంతరం బిల్లుకు తమిళిసై ఒకే చెప్పారు. దీంతో పాటు ప్రభుత్వానికి గవర్నర్ 10 అంశాలను సిపార్సు చేశారు. న్యాయపర అంశాలు, ఉద్యోగుల ప్రయోజనాలను అందులో పేర్కొన్నారు.

**ఆర్టీసి ఉద్యోగులందరికీ,వారి కుటుంబాలకు గవర్నర్ శుభాకాంక్షలు**

ఈ సందర్భంగా టిఎస్‌ఆర్టీసి ఉద్యోగులందరికీ,వారి కుటుంబాలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సేవలో చేరడం వల్ల వారందరికీ ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్‌భవన్‌లో దాదాపు గంటన్నరపాటు ట్రాన్స్‌పోర్ట్,ఆర్టీసి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన గవర్నర్... అనంతరం బిల్లును సభలో ప్రవేశపెట్టేందుకు పచ్చ జెండా ఊపారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, ప్రత్యేక కార్యదర్శి విజయేంద్రబోయి.ఆర్టీసి ఈడీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్‌పై గవర్నర్ లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆర్టీసి విలీనంపై పలు సిఫార్సులు చేస్తూ గవర్నర్ బిల్లును ప్రవేశపెట్టేందుకు ఆమోదించారు.

**బిల్లుతో పాటు 10 అంశాలను సిఫార్సు చేసిన గవర్నర్**

ఆర్టీసి విలీనం తర్వాత ఆస్తులు,ఆర్టీసి సంపదపై హక్కు పూర్తిగా కార్పొరేషన్‌కే ఉండాలని గవర్నర్ తమిళిసై సిఫారసు చేశారు. ఏపీ,తెలంగాణ రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన పూర్తిగా విభజన చట్టానికి లోబడి జరగాలన్నారు. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన తర్వాత... వేతనాలు,బదిలీలు,పదోన్నతులు,పదవీ విరమణ పింఛన్లు,పేస్కేలు,సర్వీస్ నియమాలు ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిరిగానే ఉండాలని గవర్నర్ పేర్కొన్నారు. ఇప్పటికే ఆర్టీసిలో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నవారు వైద్య కారణాలతో ఉద్యోగం చేయలేని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కోరేందుకు అనుమతించాలన్నారు.

## విండీస్ బౌలర్లకు తేలిపోయిన ఇండియా బ్యాటింగ్

### రెండు వికెట్ల తేడాతో టీమిండియా ఓటమి



**ప్రావిడెన్స్(ట్రినిడాడ్), ఆగస్టు 6 :** సవెస్టిండీస్‌తో జరిగిన తొలి టి20లో తేలిపోయిన టీమిండియా టాప్ ఆర్డర్ బ్యాటర్లు మరోసారి నిరాశపరిచారు. వెస్టిండీస్ బౌలర్లను ఎదుర్కొనలేక పరుగులుచేసేందుకు ఇబ్బంది పడ్డారు. లక్ష్యసాధనలో విండీస్ జట్టు 18.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఎనిమిది వికెట్లనష్టానికి 155 పరుగులు సులువుగా చేసింది. ఏడు బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌లో విజయంకైవసంచేసుకుంది. దీనితో టీమిండియా మరోసారి తన పేలవమైన ఆటతీరుతో తన వైఫల్యాలను చాటిచెప్పింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. శుభ్‌ఖమన్‌గిల్ ఏడుపరుగులకే నిరాశపరిచాడు. వెంటనే వచ్చిన సూర్యకుమార్‌యాదవ్ ఒకే ఒక్కపరుగుతో పెవిలియన్‌చేరాడు. నాలుగో ఓవర్‌లో రనౌట్ అయ్యాడు. నాలుగు ఓవర్లకే భారత్ వికెట్‌నష్టానికి 17 పరుగులుచేసింది. పవర్‌ప్లే ముగిసేసరికి రెండు వికెట్లు నష్టపోయి 34 పరుగులకే పరిమితం అయింది. అరంగేట్రంతోనే తిలక్‌వర్మ మరోసారి ఆకర్షించాడు. పదవ ఓవర్‌లో ఇషాన్‌కిషన్ ఔట్ కావడంతో భారత్ సగం బ్యాటింగ్‌ముగిసేసరికి 65/3తో నిలిచింది. 11వ ఓవర్‌లో తిలక్‌రెండు ఫోర్లు కొట్టడంతో 11పరుగులు వచ్చాయి. తర్వాత ఓ వర్‌లో సంజూశాంసన్ ఏడు పరుగులకే స్టంపౌట్ అయ్యాడు. హార్థిక్ పాండ్యా, తిలక్‌వర్మకు జతకలవడంతో 15 ఓవర్లుముగిసేసరికి టీమిండియా 106 పరుగులుచేసింది. అర్థసెంచరీతో జోరుమీదున్న తిలక్‌వర్మ 16వ ఓవర్‌లో మెక్కాయ్‌కు కాచౌట్ అయ్యాడు. 189వ ఓవర్‌లో కెప్టెన్ పాండ్యా 24పరులకే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. 18 ఓవర్లు ముగిసేసరికి భారత్ 129/6గానిలిచాడు. చివరి ఓవర్‌లో అర్షదీప్‌సింగ్ ఫోర్, రవి బిష్ణోయ్ సిక్స్ కొట్టడంతో 150 సరుగుల మార్కును దాటింది. నిర్ణీత ఓవర్లలో చివరికి ఏడు వికెట్ల నష్టానికి 152 పరుగులుచేయగలిగింది. వెస్టిండీస్ బౌలర్లలో అకిల్ హుస్సేన్ రెండు, అల్జారీ జోసెస్ రెండు, రొమారియో షెపర్డ్ రెండు వికెట్లు తీసారు. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే వెస్టిండీస్ 20 ఓవర్లలో 153 పరుగులుచేయాలి. లక్ష్యఛేదనకు దిగిన విండీస్ జట్టు 17.1 ఓవర్లకు ఎనిమిది వికెట్లనష్టానికి 139పరుగులుచేసింది. తమ వ్యూహాత్మక ఆటతో విజయం దిశగా పరుగులుతీస్తోంది. విజయానికి 21 పరుగులు అవసరం అవుతున్న తరుణంలోకూడా విండీస్ జట్టు విజయం తమదేనన్న ధీమాతో కొనసాగింది.

## మళ్లీ అధికారం తథ్యం

≫ తలసరి ఆదాయం 3.12 లక్షల రూపాయలు ఉంటే, మనం ఏ రాష్ట్రం నుండి విడిపోయామో, ఎవరైతే మనల్ని ఎకసెక్కాలు చేశారో, మీకు పరిపాలన రాదు అన్నారో, వారి (ఆంధ్రప్రదేశ్) తలసరి ఆదాయం 2.19 లక్షల రూపాయలు. రెండు రాష్ట్రాల మధ్య లక్ష రూపాయల వరకూ తేడా ఉంది. గుజరాత్, తమిళనాడు, కర్నాటక, హర్యానా వంటి పెద్ద రాష్ట్రాలను తలదన్ని ఎక్కువ మొత్తంలో తలసరి ఆదాయం ఉన్నది తెలంగాణలోనే. ఇది అన్నింటికీ ఇండికేటర్. అన్ని రకాల సమ్మిళతమైన అభివృద్ధి జరిగితేనే ఇది సాధ్యం అవుతుంది. ఏ ఒక్క రంగానికో, ఏ ఒక్క వర్గానికో పనులు జరిగితే కాదు. రాష్ట్రంలో అన్ని రంగాలు సామూహికంగా సమ్మిళతంగా అభివృద్ధి జరిగినప్పుడే అది సాధ్యమవుతుంది. ఇది తెలంగాణలో విజయవంతంగా జరిగింది అనడానికి తలసరి ఆదాయం, తలసరి విద్యుత్ వినియోగం సూచిక. దేశంలోని అతి తక్కువ అప్పులు చేస్తున్న రాష్ట్రాల్లో కెల్లా తెలంగాణ అగ్రస్థానంలో ఉంది.ు

దేశంలో వీధి నల్లాలు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ

" దేశంలో వీధి నల్లాలు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ. పల్లెలు, పట్టణాల్లో రూపాయికే నల్లా కనెక్షన్ ఇస్తున్నాం. ప్రతీ ఇంటికీ 20 వేల లీటర్ల మంచినీళ్లు ఇస్తున్నాం. ఇప్పుడు తండాలు, గిరిజన ఆవాసాల్లో రోగాలు కనిపిస్తున్నాయా? 13 రాష్ట్రాలు, వివిధ దేశాల ప్రతినిధులు వచ్చి మిషన్ భగీరథను అధ్యయనం చేస్తున్నారు. తెలంగాణకు రూపాయి ఇవ్వని కేంద్రం అవార్డులు మాత్రం బాగానే ఇచ్చింది. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో 35 వేల చెరువులు అదృశ్యమయ్యాయి. తెలంగాణ వస్తే ముందే చెరువులను బాగు చేసుకోవాలని నిర్ణయించి అందుకు అనుగుణంగా పనులు చేశాం. మిషన్ కాకతీయ కింద కాళేశ్వరం నుండి తుంగతుర్తి, కోదాడ, డోర్నకల్‌కు నీళ్లు వెళుతున్నాయి. కాళేశ్వరం నిర్మించకుంటే కొత్తగా వేల ఎకరాలకు నీరు ఎక్కడ నుండి వస్తోంది? కరీంనగర్ జిల్లాలో 4 సజీవ జలధారలు కాళేశ్వరం వల్లే పారుతున్నాయి. కాలువల్లో ఏడాది పొడగునా నీళ్లు పారుతున్నాయి. అటువంటి కాళేశ్వరంపై 420 కేసులు వేశారు. దేశంలోనే అత్యుత్తమ పునరావాసాలు నిర్మించింది తెలంగాణలోనే. వీటిని చూసి కేంద్ర బృందాలు ప్రశంసించాయి. వరద వల్ల నష్టపోయిన వారిని కాపాడుకుంటాం. హైదరాబాద్‌లో తీవ్ర నష్టం జరిగితే కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇక ధాన్యం దిగుమతిలో పంజాబ్‌ను తెలంగాణ అధిగమిస్తోంది. మిల్లులకు తరలించేందుకు రాష్ట్రంలో లారీలు సరిపోవడం లేదు. తొలి నాళ్లలో 30 నుండి 40 లక్షల టన్నుల సామర్థ్యం గల గోదాములు నిర్మించాం. పండించిన మొత్తం ధాన్యం కొంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం నోటీసు ఇచ్చింది. మోటార్లకు మీటర్లు పెట్టకపోతే కేంద్రం ఎఫ్ఆర్ఎంబి పరిధిలో కోత విధించింది. కేంద్రం ఆంక్షల వల్ల ఏటా 5 వేల కోట్ల రూపాయలను కోల్పోతున్నాం. ఈ విధంగా కేంద్ర వైఖరి కారణంగా ఐదేళ్లలో 25 వేల కోట్ల రూపాయలను నష్టపోయాం. ధరని పుణ్యం వల్ల 10 నిముషాల్లో భూమి రిజిస్ట్రేషన్ పూర్తివుతోంది. లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా పోతోంది.

కాంగ్రెస్‌వి అలవికాని హామీలు

" కర్నాటకలో కాంగ్రెస్ అలవికాని హామీలు ఇచ్చింది. ఇవాళ అక్కడ ముఖ్యమంత్రి పైసలు లేవ్ ఏం చేద్దాం అంటున్నారు. ఎస్టీ, ఎస్సీ నిధులను డైవర్ట్ చేసి వాగ్దానం నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదీ పరిస్థితి చేయగలిగిందే చెప్పాలి. చెప్పిందే చేయాలి. ఈ పద్దతి ఉండాలి. నాలుగు ఓట్ల కోసం ఇష్టం వచ్చిందిన చెప్పి అలవికాని హామీలు ఇచ్చారు. చత్తీస్‌గడ్‌లో ఇచ్చే పెన్షన్ ఎంత? రాజస్థాన్‌లో ఇచ్చేదెంతా? తెలంగాణలో అధికారంలోఇక వస్తే 4 వేల రూపాయలు పెన్షన్ ఇస్తారా? ఉమ్మడి రాష్ట్రంలో ఇదే కాంగ్రెస్ పార్టీ 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామన్నారు. మేం కాంగ్రెస్ అంత గొప్పోళ్లం కాదు. మేము మాత్రం లక్ష రూపాయల వరకూ చేస్తామని చెప్పం. గుద్దుడు గుద్దితే మేం 80 సీట్లు గెలిచాం. వాళ్లు 19 సీట్లు గెలిచారు. అలవికానివి చెబితే ఎవరూ నమ్మరు. ఏ విధంగా పెన్షన్ ఎలా పెంచాలో పెంచుతాం. ఒకటేసారి పెంచలేం. క్రమానుగతంగా తీసుకెళ్తాం. మా దగ్గర చాలా అస్త్రాలు ఉన్నాయ్. రాష్ట్ర ఆదాయాన్ని పెంచింది మేం. సంక్షేమాన్ని అమలు చేస్తున్నది మేం. రెండేళ్ల నుండి 2 వేల రూపాయలు ఇస్తున్నాం. మొదట వెయ్యి, తదుపరి 2 వేల రూపాయలు ఇచ్చాం. కళ్యాణలక్ష్మిలో మొదట 50 వేల రూపాయలు, తర్వాత లక్ష రూపాయలు ఇచ్చాం. గొర్ల యూనిట్‌కు సైతం 1.75 లక్షల రూపాయలకు పెంచాం. రైతు బంధును 4 వేల రూపాయలతో ప్రారంభించి 5 వేల రూపాయలు చేశాయి అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు ధనికులు కావాలి

" దేశంలో అత్యధికంగా వేతనాలు పొందేది తెలంగాణ ఉద్యోగులే. ఉద్యమ సమయంలో నేను చెప్పాను. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కవ జీతాలు ఇస్తామని. అన్న మాటను నిలబెట్టుకున్నాం. మాకు మానవీయ దృక్ఫథం ఉంది. 30 శాతం పిఆర్సీ ఉద్యోగులకు, అవుట్ సోర్సి ంగ్ ఉద్యోగులకు సైతం వర్తింప చేశాం. దేశ చరిత్రలో ఇదే తొలిసారి పెంచడం. శాసనసభలో పనిచేసే అవుట్ సోర్సి ంగ్ ఉద్యోగులకు కూడా పెంచాం. మా ఉద్యోగులు చమటోడుస్తున్నారు. మా ఇంజినీర్ల పుణ్యం ప్రాజెక్టులోని నీళ్లలో కనపడుతున్నాయ్. మా ఫారెస్ట్ అధికార్ల పుణ్యంతో వనాలు పెరుగుతున్నాయ్. వ్యవసాయ అధికారుల కృషితో కోట్ల టన్నుల ధాన్యం పండుతోంది. కాగా రవాణా, వాణిజ్యపన్నులు, రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్ ఇలా వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు శ్రమతో కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. కాబట్టి వాళ్ల సొమ్ములో వారికి వాటా ఇచ్చి ప్రజలతో పాటు కడుపు నిండా అన్నం పెట్టుకుంటున్నాం. అంతేకాకుండా దేశం ఆశ్చర్యపోయేలా ఉద్యోగులకకు పే స్కేల్ ఇస్తాం. బ్రంహ్మాండంగా జీతాలు పెంచుకుంటాం. ఉద్యోగులూ మా పిల్లలే. రాష్ట్రం ధనికమైతే, వాళ్లు కూడా ధనికులు కావాలి. తక్కువ సమయంలో ఐఆర్ ఇచ్చి, పిఆర్సీ నియమిస్తాం. వాటి సిఫార్సులను బట్టి మరోసారి దివ్యంగా వేతనాలు పెంచుతాయి.

చంద్రబాబు అన్యాయాలపై కాంగ్రెస్ ప్రేక్షకపాత్ర

" నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో తెలంగాణకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ నేతలు, మంత్రులు సైతం ప్రేక్షక పాత్ర వహించారు. తెలుగుదేశం హయంలో తెలంగాణలో పరిస్థితులు మరింత దిగజారాయి. ఆనాడు స్పీకర్ స్థానంలో కూర్చున్న వ్యక్తి ప్రణయ్‌భాస్కర్ అనే ఎమ్మెల్యే తెలంగాణ అంటే నోనో తెలంగాణ పదం వాడకూడదని రూలింగ్ ఇచ్చిన స్థాయికి దిగజారింది. అప్పుడు కూడా కాంగ్రెస్ మంత్రులు రాయిలా నోరు మెదపలేదు. చివరకు చంద్రబాబు సంస్కరణల ముసుగులో విద్యుత్ చార్జీలు పెంచారు. ఏకంగా మూడు సంవత్సరాలు 15 శాతం పెరుగుతుందని ప్రకటిస్తే అప్పటికప్పుడు నేను డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న సమయంలో లేఖ రాశాను. తర్వాత బషీర్‌బాగ్‌లో నిరసన తెలిపేందుకు వచ్చిన కమ్యూనిస్టులపై కాల్పులు జరిగి పట్టపగలు ముగ్గురు ప్రాణాలు తీసుకున్నారు.

# విమర్శలను పట్టించుకోను

మాజీ విశ్వసుందరి, బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ సుస్మితాసేన్ సోషల్ మీడియాలో ఇపుడు విపరీతమైన ట్రోలింగ్‌ను ఎదుర్కొంటున్నారు.. గోల్డ్ డిగ్గర్ అంటూ కొందరు నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఈ విమర్శలపై ఆమె స్పందించారు. 'డబ్బుకోసం నేను ఎంతకైనా దిగజారతాను అంటూ కొందరు నన్ను విమర్శిస్తున్నారు.అయితే ఇలాంటి విమర్శలను నేను పట్టించుకోను' అంటూ పేర్కొన్నారామె.. నా దృష్టిలో అవమానాలను స్వీకరించటం అంటే అది అతిపెద్ద అవమానం అని పేర్కొంటూ, అందుకే నేను అవమానాలను స్వీకరించను అని తెలిపారు. ఇతరుల వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడే హక్కు ఎవరికీ లేదు అనే విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. మనం సంతోషంగా బతకాలి, ఆసంతోషం కోసం చేసే పనులు ఏవీ నా దృష్టిలో తప్పుకాదు.. ప్రస్తుతం నేను సింగిల్‌గానే ఉన్నాను.అంటూ పేర్కొన్నారు.




# 'బేబి' లేటెస్ట్ వెర్షన్...

యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన సెన్సేషనల్ హిట్ మూవీ 'బేబి'.. మేకర్స్ అంచనాలకు మించి భారీ హిట్ అయ్యింది. ఈచిత్రం సక్సెస్‌మీట్‌లో మేకర్స్ ఇపుడు బిజీగా ఉండగా, తాజాగా ఈచిత్రం థియేటర్లలో 25 రోజులు సక్సెస్ రన్‌ను కంప్లీట్ చేసుకుంది. కాగా, ఈచిత్రంకొత్త వెర్షన్ అదనపు నిడివితో ఈ ఆగస్టు నుంచి అందుబాటులో ఉంటుందని మేకర్స్ తెలిపిన సంగతి తెలిసిందే.. అయితే ఈ సరికొత్త వెర్షన్ ఇపుడు ఆదివారం నుంచి మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో అప్‌డేట్ చేశారని తెలిసింది. ఈ వెర్షన్‌లో చందమామ సాంగ్ మరికొన్ని సన్నివేశాలు యాడ్ చేశారని తెలిసింది.



# నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్'



వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదంచుకున్న టాలీవుడ్‌హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ .. ఆయన హీరోగా నటిస్తున్న లేటెస్ట్ పీరియాడిక్ స్పైథ్రిల్లర్ డెవిల్.. రీసెంట్‌గా విడుదలైన గ్లింప్స్‌లో హీరో పాత్ర తీరుతెన్నులు. డెవిల్ పాత్రలో తను ఒదిగిపోయిన విధానం, లుక్‌కి మంచి స్పందన వచ్చింది. దీంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. నవంబర్24న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున విడుదల చేస్తున్నట్టు మేకర్స్ పోస్టర్ ద్వారా ప్రకటించారు. డెవిల్ చిత్రంలో ఎవరికీ అంతు చిక్కని ఓ రహస్యాన్ని ఆయన చేధించే బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా నందమూరి కళ్యాణ్‌రామ్ ఆకట్టుకోనున్నారు. గత ఏడాది తెలుగు సినీ ఇండస్ట్రీలో వన్ ఆఫ్‌ది బిగ్గెస్ట్ మూవీగా నిలిచిన బింబిసారతో మెప్పించిన ఆయన ఈ ఏడాది డెవిల్‌తో మెప్పించటానికి రెడీ అవుతున్నారు. రీసెంట్‌గా విడుదల చేసిన హిందీ వెర్షన్‌ను గ్లింప్స్‌ను మేకర్స్ రిలీజ్ చేయగా నెట్టింట తెగ వైరల్ అయ్యింది.. సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది అభిషేక్ పిక్చర్స్ దర్శకత్వ పర్యవేక్షణలో దేవాన్ష్ నామా సమర్పకుడిగా ఉన్నారు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై మేడారం నవీన్ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ నామా నిర్మిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో విడుదల చేస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.

# ఆర్కే టెలీ షో 25 ఏళ్ల వేడుకలో 'సర్కారు నౌకరి' టీజర్ రిలీజ్

దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మాణ సంస్థ ఆర్కే టెలీషో స్థాపించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా హైదరాబాద్‌లో వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గాయని సునీత కుమారుడు ఆకాష్‌నుహీరోగా పరిచయంచేస్తున్న 'సర్కారు నౌకరి' సినిమా టీజర్‌ను విడుదల చేశారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో భావనా వళపండల్ హీరోయిన్ నటించింది.. ఆర్కే టెలీ షో 25 ఏళ్ల వేడుకలో నిర్మాతలు సురేష్‌బాబు, మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, టీజీ విశ్వప్రసాద్, దేవినేని , శోభు యార్లగడ్డ తదితరులు పాల్గొన్నారు. సింగర్ సునీత మాట్లాడుతూ, రాఘవేంద్రరావుగారి సినిమాల్లో ఎన్నో పాటలు పాడానని, ఇవాళ ఈ



కార్యక్రమంలో పాల్గొనటం ఎమోషనల్‌గా ఉందన్నారు. ఈ సంస్థలో డబ్బింగ్ చెప్పామని, పాటలు పాడానని అన్నారు. ఇదొక మాకు హోం బ్యానర్ లాంటిది అన్నారు. నంది అవార్డులు సహా ఎన్నో పురస్కారాలు అందుకున్నా ఇంత ఎమోషనల్ కాలేదన్నారు. రాఘవేంద్రరావుగారు మా అబ్బాయిని హీరోగా పరిచయం చేస్తూ సర్కారు నౌకరి సినిమాను నిర్మించారని అన్నారు. సినిమా బాగా వచ్చిందన్నారు. దర్శకుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ, కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసేందుకే ఆర్కే టెలీ ఫిలింస్ స్టార్ట్‌చేసినట్టు తెలిపారు.. మాతో 25 ఏళ్లుగా ప్రయాణం చేస్తున్నటీమ్‌కు అందరికీ కంగ్రాట్స్ అన్నారు. వేదికపై చాలా మంది పెద్ద ప్రొడ్యూసర్లు నా సినిమాలు చూసి ఇన్‌స్పైర్ అయ్యామని చెబుతున్నారని, మీరు చాలా పెద్ద సినిమాలు చేస్తున్నారు.. అప్పుడప్పుడూ చిన్న సినిమాలు చేసి కొత్త టాలెంట్‌కు అవకాశాలు ఇస్తే ఇన్నేళ్లుగా నేను చేసిన ప్రయత్నానికి కొనసాగింపుగా ఉంటుందన్నారు. మా సంస్థలో ఎంతో మంది యంగ్ టాలెంట్ ఉన్నారని అన్నారు. మీరు చేసే చిన్న సినిమాల్లో వారికి అవకాశాలు కల్పిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ భావన వళపండల్, హీరో ఆకాష్, రైటర్ బివిఎస్ రవి, సంగీత దర్శకుడు శాండిల్య, సంగీత దర్శకుడు బొబ్బిలి సురేష్ తదితరులు మాట్లాడారు.

# 'ఏ మాస్టర్ పీస్' విలన్ ఫస్ట్‌లుక్

శుక్ర, మాటరాని మౌనమిది..వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు సుకు పూర్వజ్ రూపొందిస్తున్న చిత్రం ఏ మాస్టర్ పీస్... అరవింద్ కృష్ణ, అషురెడ్డి లీడ్ రోల్స్‌లో నటిసున్నారు. ఈచిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల నిర్మిస్తున్నారు. ఏమాస్టర్ పీస్ సినిమా నుంచి తాజాగా సూపర్ విలన్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. మనీష్ గిలాడా ఈ సూపర్ విలన్ క్యారెక్టర్‌లోనటిస్తున్నారు. ఫస్ట్ లుక్‌లో విలన్ డేట్ ఆఫ్ బర్త్ మూడుసార్లు, డేట్ ఆఫ్ డెత్ రెండు సార్లు అని రాయటం ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. 1960లో పుట్టి 1986లో చనిపోయిన ఈ సూపర్ విలన్ మళ్లీ 1986లో పుట్టి 2010లో మరణిస్తారు. తిరిగి 2010లో పుట్టి ఎపుడు కన్నుమూస్తాడు.. అనేది ప్రశ్నార్థకంతో ఫస్ట్‌లుక్‌ను డిజైన్ చేశారు. ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉందని. న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పీరియన్స్‌ను త్వరలో తెలుగుప్రేక్షకులకు అందించబోతున్నట్టు మేకర్స్ ఈసందర్భంగా తెలిపారు.








**వెకేషన్ పిక్:** స్కాట్లాండ్ వెకేషన్‌లో సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఫ్యామిలీ నమ్రతా, గౌతమ్, సితార

# పాపులర్ హారర్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'పిజ్జా-3'

మోస్ట్ పాపులర్, సక్సెస్‌ఫుల్ హారర్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'పిజ్జా'.. ఈ ఫ్రాంచైజీలో వచ్చిన రెండు చిత్రాలు తెలుగుప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని భారీ విజయాలు అందుకున్నాయి. ఇపుడు పిజ్జా-3 తెలుగుప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కనెక్ట్ మూవీస్ ఎల్‌ఎల్‌పి నిర్మాతలు ఈచిత్రం రైట్స్‌ను సొంతం చేసుకున్నారు.. ఇటీవలే తమిళంలో విడుదలైన పిజ్జా-3 బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. అశ్విన్ కాకుమణి, పవిత్ర మరిముత్తు ప్రధాన పాత్రల్లో మోహన్ గోవింద్



దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన పిజ్జా-3 తమిళనాటు అన్నివర్గాల ప్రేక్షకులను ఆకటుకుని మంచి విజయం సాధించింది. ఈచిత్రం తెలుగు రైట్స్‌ను సొంతం చేసుకున్న కనెక్ట్ మూవీస్ ఎల్‌ఎల్‌పి త్వరలోనే ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది.. ఈచిత్రం విజువల్ వండర్‌గా, ప్రేక్షకులకు థ్రిల్‌తోపాటు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని తెలిపారు.

## ఓటిటి తాజా విశేషాలు

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు 'విమానం' రెడీ

ప్రముఖ నటుడు సముద్రఖని, మాస్టర్‌ధ్రువన్ ప్రధాన పాత్రల్లో, శివ ప్రసాద్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం విమానం... ఈచిత్రాన్ని కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్, జీ స్టూడియోస్ బ్యానర్లపై నిర్మించారు. ఈ చిత్రం థియేట్లలో రిలీజై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.. ఇపుడు ఈ సినిమా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెరప్రేక్షకులను అలరించటానికి రెడీ అయ్యింది.. ఈ సినిమా ఆగస్టు 13న సాయంత్రం 6.40 గంటలకు జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. చరణ్ అర్జున్ సంగీతం అందించారు.



# డిజిటల్ ప్రీమియర్‌లోకి రాబోతోంది..

యంగ్ హీరో అశ్విన్‌బాబు తాజాగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో యాక్షన్‌థ్రిల్లర్ 'హిడింబ'లో కన్పించారు. శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ ఈ చిత్రాన్ని నిర్మించారు.. నందిత శ్వేత హీరోయిన్‌గా నటించింది.. ఈసినిమా థియేట్రికల్ రిలీజ్ రీసెంట్‌గా ముగిసింది.. తాజా సమాచారం ప్రకారం ఈసినిమా ఆగస్టు 10న సాయంత్రం 7 గంటలు ఆహాలో ప్రీమియర్ షోను ప్రదర్శించనుంది..



# 'రూల్స్ రంజన్' పాట విడుదల

కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం 'రూల్స్ రంజన్'..సుప్రసిద్ధ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్‌పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళీకృష్ణ వేమూరి నిర్మిస్తున్నారు.. రింకు కుక్రెజ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా ఈచిత్రం నుంచి మూడో పాటను విడుదలచేశారు.. ఎందుకురా.. బాబూ.. అంటూ సాగే



ఈ పాట లిరికల్ వీడియోను ఆదివారం విడుదల చేశారు. ఇదొక ప్రేమక విఫలగీతంగా ఉంది.. హీరో తన ప్రేమ విఫలమైందని బాధలో ఉండగా, అతన్ని ఆ బాధ నుంచి తీసుకురావటానికి స్నేహితులు పాడిన పాట ఇది.. సంగీతం, సాహిత్యంలో కొద్దదనం కన్పిస్తోంది.. వినోదమే ప్రధానంగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. కిరణ్ గత చిత్రాలకు, ఇమేజ్‌కు భిన్నంగా ఈ చిత్రం సరికొత్తగా ఉండటంతో పాటు పూర్తిస్థాయి వినోదభరిత కథాచిత్రంగా రూపొందుతోంది. ఈచిత్రం అందరినీ అలరిస్తుందని నిర్మాతలు దివ్యాంగ్ లవానియా, మురళీకృష్ణ వేమూరి తెలిపారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, సెప్టెంబర్ నెల ప్రథమార్థంలో చిత్రం విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

# గౌతమ్స్ ఈగల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ నెం1 ప్రారంభం

చైతన్యరావ్, హృతికా శ్రీనివాస్ హీరోహీరోయిన్లుగా గౌతమ్స్ ఈగల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. బ్యానర్‌పై సాయితేజ దర్శకత్వంలో ఎం.గౌతమ్ నిర్మాతగా రూపొందుతున్న చిత్రం ఆదివారం ప్రారంభమైంది.. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ క్లాప్ ఇచ్చారు.. ఎఫ్‌డిసి చైర్మన్ అనీల్ కూర్మాచలం కెమెరా స్విచ్చాన్ చేశ్వారు.. బెక్కం వేణుగోపాల్ గౌరవ దర్శకత్వం





వహించారు.. నిర్మాత ఎం.గౌతమ్, సి.కల్యాణ్ చేతులమీదుగా డైరెక్టర్‌కు స్క్రిప్టును అందించారు.. నిర్మాత రాచాల యుగంధర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. పలువురు సినీసెలబ్రిటీలు హాజరయ్యారు. చిత్ర నిర్మాత ఎం. గౌతమ్ మాట్లాడుతూ,మా బ్యానర్‌లో మేం చేస్తున్న తొలి చిత్రమన్నారు. చైతన్యరావ్, హృతికా శ్రీనివాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారని తెలిపారు. డైరెక్టర్ సాయతేజ డిఫరెంట్ పాయింట్‌తో స్క్రిప్టును సిద్ధం చేశారన్నారు. కొత్తగా పెళ్లైన జంటలో భర్తలో కొన్ని అనుకోని పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని, దానిన తనెలా హ్యాండిల్ చేశాడనే కథాంశంతో సినిమా రూపొందుతోందని తెలిపారు. మంచి కామెడీ, లవ్, ఎమోషన్స్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్, యూత్‌ను ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. వివరాలను త్వరలోనే తెలియజేస్తామన్నారు.

# వైవిధ్యమైన కథ '1134' హిట్ అవ్వాలి

కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాగా వైవిధ్యమైన కథతో ప్రేక్షకులముందుకు రాబోతోంది '1134'.. డిఫరెంట్ టైటిల్‌తో థ్రిల్లింగ్ ప్రధానంగా ఈసినిమాను రూపొందిస్తున్నారు.. నూతన దర్శకుడు శరత్‌చంద్ర తడిమేటి , రాబరీ నేపథ్యంలో బలమైన కథ, కథనంతో ఈసినిమా సాగనుంది.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేసి చిత్రంపై అంచనాలను పెంచేశారు..ఆద్యంతం ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో ట్రైలర్ ఆకట్టుకుంది.. ఎటిఎం దొంగతనాలు చేస్తున్న ముగ్గురు వ్యక్తుల కథను ఎంతో వైవిధ్యంగా చూపించారు. సొంతంగా తనే కథరాసుకుని హై టెక్నికల్ వాల్యూస్‌తో అన్నివర్గాల ఆడియెన్స్ అట్రాక్ట్ అయ్యేలా ఈసినిమాను తెరకెక్కించారు దర్శకుడు శరత్ చంద్ర.. ప్రతిసన్నివేశం కూడ ఎంతో థ్రిల్ చేసేలా షూట్ చేశారు. అతిత్వరలోనే ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కార్యక్రమంలో నందు, శరత్ చంద్ర తడిమేటి మాట్లాడారు. రాంధుని క్రియేషనన్స బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈచిత్రంలో కృష్ణ మడుపు, ఫణి భార్గవ్, నర్సింగ్ వాడేకర్, గంగాధర్‌రెడ్డి,ఫణిశర్మ నటిస్తున్నారు. శ్రీమురళీ కార్తికేయ సంగీతం అందిస్తున్నారు.



# చర్మం బాగుండాలంటే..



చర్మ సంరక్షణ విషయంలో భారతీయులు ఓ రకంగా అదృష్టవంతులనే చెప్పుకోవాలి. ఎందుకంటే ఫుడ్ అలర్జీకి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు ఇక్కడి వారిలో ఉండవు. అయితే కొద్దిమందికి మాత్రమే ఈ సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ సమయంలో చర్మంలో కూడా చాలా మార్పులు కనిపిస్తుంటాయి. ఈ క్రమంలో చర్మం రఫ్‌గా తయారవుతున్నా.. డల్‌గా కనిపిస్తున్నా ఓసారి వైద్య నిపుణులను సంప్రదించి అలర్జీ టెస్ట్ చేయించుకోవడం అవసరం. దీంతోపాటు చర్మం సంరక్షణకు సంబంధించి కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.



- మన శరీరానికి సరిపడే ఆహారం మాత్రమే తీసుకోవాలి. అదే మన ఆరోగ్యానికి మంచిది. ప్రత్యేకించి జంక్ ఫుడ్స్, డెయిరీ ప్రొడక్ట్స్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రోజుకు కనీసం 2 లీటర్ల నీళ్లు తాగడం తప్పనిసరి.
- ఏ కాలమైనా సరే బయటికి వెళ్లేటప్పుడు చర్మానికి సన్‌స్క్రీన్ రాసుకోవాలి.
- అదేవింధంగా అవసరాన్ని బట్టి డెర్మటాలజిస్ట్ సలహా మేరకు సి-విటమిన్ అధికంగా లభించే సీరంను రోజూ చర్మానికి రాసుకోవాలి. ఇది చర్మసంరక్షణకు ఎంతగానో ఉపకరిస్తుంది.
- చర్మంలో తేమ స్థాయులు తగ్గకుండా ఉండేందుకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ప్రత్యేకించి మెడ భాగంలో, కళ్ల కింద మాయిశ్చరైజర్‌తో మృదువుగా మర్దన చేసుకోవాలి.
- .రోజుకు రెండుసార్లు శుభ్రమైన నీటితో ఫేస్ వాష్ చేసుకోవాలి. ముఖం కడుక్కునేటప్పుడు చేతులతో మరీ గట్టిగా రుద్దకూడదు. ఎందుకంటే ఇలా చేస్తే చర్మం పొడిబారిపోయే ప్రమాదముంది.
- మచ్చలు, మొటిమలు ఏర్పడితే వాటిని గిల్లకూడదు. అలా చేస్తే ఆ ప్రాంతం మరింత అందవిహీనంగా తయారవుతుంది. ❑

# అనాథ పిల్లలకు ఆమే అమ్మ !



**చిన్నీ రాజూ పాలు తాగారా.. అన్న పిలుపు తో ఆ పసి ముఖాల్లో ఆనందం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఆమె కూడా అంతే ఏళ్లుగా పిల్లలను వదిలిన తల్లిలా వాటిని తడిమి మరీ చూసుకుంటారు. ఇంతకీ ఆమె ఆ ప్రేమ కురిపించేది ఎవరిపై అనుకుంటున్నారు. ఒక్క వేటుతో మనుషులను చంపే చిరుతలు, వన్య మృగాలు, తల్లిలేని చిరుత కూనలను కన్నబిడ్డలుగా సాకుతోంది సావిత్రమ్మ. ఆమె ప్రేమను చూసే అనాథ చిరుత పిల్లలను అధికారులు ఆమె సంరక్షణకే వదిలేస్తుంటారు. అనుకోకుండా ఈ పనిలో చేరినామె ఇంతపేరెలా తెచ్చుకున్నారో తెలుసుకుందాం..**

తల్లి చనిపోయిన వదిలెల్లిన వన్యమృగాల పసికూనలు పసి పిల్లల్లాంటివే నెమ్మదిగా పాలు అలవాటు చేయాలి. ఓపికతో లాలించాలి. అందుకే ఇవీ నా కన్నబిడ్డల్లాంటివి. మా కర్ణాటకలోని బన్నేరుఘుట్ట, మావారు జంతు ప్రదర్శనశాలలో కాపలాదారుగా చేసేవారు. 2000లో అనారోగ్యంతో చనిపోయారు. ఇద్దరు చిన్నపిల్లలు. నాకేమో ఇల్లు తప్ప మరోలోకం తెలియదు. స్కూల్లో చేర్చడం కాదుకదా. తిండీ పెట్టలేని పరిస్థితి. అప్పుడు మావారి అన్నయ్య ఆదుకున్నారు. జంతు ప్రదర్శనశాల వాళ్ల ఆర్థికసాయం చేయబోతే నాకు ఉద్యోగం వచ్చేలా చూశారు. అక్కడ పర్యవేక్షకురాలిగా చేరా. రెండేళ్ల గడిచాయి. అంతా సజావుగా సాగుతోందనుకుంటే మరో కుదుపు. వాకు అండగా ఉన్న బావగారూ చనిపోయారు. దీంతో వాళ్లబ్బాయి. బాధ్యతనీ నేనే తీసుకున్నా ఈలోగా నాకు బన్నేరుఘట్ట జంతు సంరక్షణశాలకి బదిలీ అయ్యింది.

**పిలుపు వింటే...** కేర్‌టేకర్ పని.. నాకేమో దాని గురించే తెలీదు. అధికారికి అదే చెబితే.. మీ పిల్లల్ని చూసుకుంటావు కదా.. ఇదీ అంతే అన్నారు. చనిపోయిన, తల్లి నుంచి విడిపోయిన క్రూరమృగాల పిల్లలను మా వద్దకి పంపిస్తారు. వాటి సంరక్షణ నా పని. ఆయన చెప్పడంవల్లో ఏమో. ఆ కూనలూ నాకు పసిపిల్లల్లానే కనిపించేవి. అందుకే కన్నా, బుజ్జీ అంటూ ముద్దు చేస్తుంటా. వీటిని పెంచడం అంత సులువేమీ కాదు. ప్రతి అరగంటకీ పాలు పట్టాలి. అవేవీ ముట్టుకోవు. బలవంతంగా పట్టిస్తే వాటి ప్రాణానికే ప్రమాదం. ఒళ్లో పడుకోబెట్టుకొని, శరీరాన్ని నిమురుతూ జాగ్రత్తగా తాగిస్తుంటా. నిపుణుల సూచనలూ గుర్తుంచుకోవాలి. క్రమంగా మాంసం అలవాటు చేయాలి. అలా ఓ కూనను ఆరునెలల నుంచి ఏడాది వరకు పెంచి సఫారీకి తరలిస్తాం. పెంపుడు జంతువులేకాదు. వన్యమృగాలూ ప్రేమ, విశ్వాసాన్ని చూపిస్తాయి. నా గొంతు వినడం ఆలస్యం.. చుట్టూ చేరతాయి. అందుకే అవి ఆహారానికి అలవాటైతే ఎంత ఆనందంగా ఉంటుందో. వాటిని సఫారీలకు తరలిస్తోంటే బిడ్డ దూరమైనంత బాధతో కన్నీరు ఉబుకుతుంది. నాకే కాదు. వాటిదీ అలాంటి పరిస్థితే! ఓసారి చిరుతను సఫారీకి తరలిస్తే. రోజులు తరబడి తిండే ముట్టలేదు. కంగారుపడిన అధికారు ఫోన్ చేశారు. స్పీకర్ ఆన్‌చేయమని చెప్పి 'చిన్నీ.. తిన్నావా' అంటూ మాట్లాడా. వెంటనే తినేసింది. ఇలా కొద్దిరోజులు చేశాక కానీ అలవాటు పడలేదు. ఈ 22 ఏళ్లలో ఇలాంటి సంఘటన లెన్నో చేశా.



ఇప్పటివరకు వందల్లో చిరుతలు, పులులు, సింహాలు, పక్షులు, జింకలను సంరక్షించి సఫారీకి తరలించాం. 8మంది బృందానికి ప్రధాన పర్యవేక్షకురాలిగా ఉన్నా.

**అనుబంధం.....** వన్య మృగాల శైలి భిన్నంగా ఉంటుంది. వీటి గోళ్లు, పళ్లకు పదునెక్కువ. నేను వాటి బోనులోకి వెళ్లడం ఆలస్యం చుట్టేసుకుంటాయి. లాలన కోరుతూ గీరడం, కొరకడం చేస్తాయి. బయటి వ్యక్తులొస్తే ఒక్కోసారి కోపంతోనూ దాడి చేస్తుంటాయి. అప్పుడేం అనిపించదుకానీ పడుకున్నాక మంట, నొప్పి మొదలవుతాయి. పిల్లల పెద్దవాళ్లయ్యారు. ఇది చూసి నువ్విక విశ్రాంతి తీసుకోవచ్చుగా అంటారు. ఏళ్ల అనుబంధం. అవీ నా పిల్లలే! వదలాలంటే మనసొప్పదు సావిత్రమ్మ చూసుకుంటుందని ధైర్యంగా ఆ కూనలను ఎక్కడెక్కడి నుంచో నా దగ్గరకే తీసుకొస్తుంటారు. అలా ఎన్నో జీవాలకు అమ్మనవుతున్నానన్న సంతృప్తి.. ఇంతకన్నా ఇంకేం కావాలి. ❑

### చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.❑

# చదువుకోవడానికి అనుకూలంగా..

**పిల్లలను ఆటల నుంచి చదువు వైపు మళ్లించాల్సిన బాధ్యత పెద్దవాళ్లదే. దీని కోసం పిల్లలకు ఇంట్లో ప్రత్యేకంగా సౌకర్యవంతమైన చోటొకటి ఏర్పాటు చేసివ్వాలంటున్నారు నిపుణులు.**

హోంవర్క్ చేయాలన్నా లేదా పాఠ్యాంశాలను బాగా అర్థమయ్యేలా చదువుకోవాలన్నా.. చుట్టుపక్కల వాతావరణం ప్రశాంతంగా ఉండాలి. ముందుగా పిల్లలకు ఏకాగ్రత చెదరనివ్వని చోటును ఇంట్లో ఎంపిక చేసివ్వాలి. దాన్ని వారి గదిగా కేటాయిస్తే మరీ మంచిది. అక్కడే ప్రతిరోజూ తమ వర్క్‌ను పూర్తిచేసుకొనేలా అవాటు చేయాలి. బయటి వాతావరణం కనిపించేలా ఉంటే ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. ఇంట్లోకి వచ్చేపోయేవాళ్లెవరూ కనిపించకుండా ఉండేలా, టివి శబ్దాలు వినిపించని గదిని వారికివ్వాలి. లేదంటే వారి ఏకాగ్రత తప్పుతుంది.



**కిటికీ పక్కగా..** గదిలో కిటికీ పక్కగా స్టడీ టేబుల్, కుర్చీతోపాటు దగ్గర్లో పుస్తకాల అలమర ఉండాలి. అవసరమైన పుస్తకాలను అప్పటికప్పుడే తీసుకొనే సౌకర్యం ఉంటే పిల్లలకు ఆసక్తి దూరమవ్వదు. బల్లపై ఓ పక్కగా ఇండోర్ మొక్కనుంచాలి. దాని పెంచే బాధ్యతా వాళ్లదే. చిన్న స్నాక్స్ బాక్సు, పెన్సిళ్లు, పెన్నులు, స్కేలు వంటి టూల్ బాక్సు వంటివి సర్దడానికి కూడా చోటుండేలా బల్ల పరిమాణం విశాలంగా ఉండాలి. ఒక టేబుల్ ల్యాంప్ ఏర్పాటు చేస్తే ఇంకా మంచిది. కిటికీ నుంచి బయటకు చూసినప్పుడు తోట లేదా బాల్కనీ, ఆకాశం కనిపిస్తుంటే వారికీ తెలియని ఉత్సాహం. సహజసిద్ధమైన వెలుతురు, మొక్కలు, పూలు వంటివి వారి ఒత్తిడిని దూరం చేస్తాయి. ఏకాగ్రతను పెంచుతాయి. గోడపై.. స్టడీ టేబుల్‌కుఎదురుగా స్కూల్ టైం టేబుల్, క్యాలెండర్ వంటివి అంటించాలి. గది గోడలకు ఆల్ డెకరేషన్స్ బాధ్యత వారికే అప్పగించండి. పిల్లల అభిరుచి మేరకు బొమ్మలు గీసి అంటించమనొచ్చు. వారి లక్ష్యాన్ని ప్రతిబింబిచేలా. విమానం, అంతరిక్షం వంటి వాల్‌పోస్టర్లతో అలకరించుకోమని సలహా నివ్వాలి. గదిలో పుస్తకాల అలమరతో పాటు చిన్న లైబ్రరీ అలాగే బొమ్మలను సర్దుకొనే కప్‌బోర్డు సౌకర్యం ఉంటే చాలు. ఆ గది వారికిష్టమైన ప్రాంతంగా మారిపోతుంది. ❑

# పాపాయి జారిపోకుండా..











నెలల పిల్లల్ని ఎత్తుకోవడమే కష్టమనుకుంటే.. వారికి స్నానం చేయించడం తల్లులకు పెద్ద సవాలు! ఎందుకంటే ఒంటికి సబ్బు, షాంపూ రుద్దే క్రమంలో వారు చేతుల్లోంచి ఎక్కడ జారిపోతారోనని భయపడుతుంటారు. అలాగని టబ్ బాత్ చేయిద్దామా అంటే.. అందులోనూ కుదురుగా కూర్చుంటారో, లేదోనన్న భయం. ఈ సమస్యను తీర్చేందుకే 'బేబీ బాత్ టబ్ సీట్ చెయిర్స్' ప్రస్తుతం అందుబాటులోకి కొచ్చాయి. చెయిర్ మాదిరిగా, స్విమ్మింగ్ పూల్ ట్యూబ్ తరహాలో, కంఫర్టబుల్‌గా కూర్చొని స్నానం చేసే కుర్చీ లాంటివి, నెట్టెడ్ తరహాలో రూపొందించినవి, వివిధ రకాల బొమ్మల ఆకృతుల్లో రూపొందించినవి. ఇలా చాలా డిజైన్లలో ఇవి మార్కెట్లో దొరుకుతున్నాయి. వీటిని ఆయా సూచనల ప్రకారం బాత్ టబ్‌లో అమర్చితే.. సురక్షితంగా పాపాయికి స్నానం చేయించచ్చు. అంతేకాదు.. ఈ సీట్స్‌పై పడుకున్నా, కూర్చున్నా బేబీ జారకుండా ఉండేందుకు.. యాంటీ స్లిప్ షీట్ ఒకటి దాని ఉపరితలంపై ఫిక్స్ చేసి ఉంటుంది. చిన్నారిని ఇందులో కూర్చోబెట్టి.. తను నీటితో ఆడుకుంటుంటే.. మీరు గబగబా స్నానం చేయించేయచ్చు. స్నానం అంటే ఏడ్చే పిల్లలకు ఈ గ్యాడ్జెట్ మరింత ఉపయుక్తం. ఇక పాపాయి స్నానం పూర్తయ్యాక ఈ చెయిర్‌ని శుభ్రంగా కడిగి ఆరుబయట ఆరబెడతే.. మరునాడు తిరిగి ఉపయోగించుకోవచ్చు. ❑







# మహాశివుడి తల్లి!

బెజ్జమహాదేవి గొప్పశివభక్తురాలు. శివుడికి తల్లి లేదని బాధపడేది. తల్లి ఉంటే జుట్టు జడలుకట్టనిచ్చేదా? బూడిత పూసుకోనిచ్చేదా? పాముని మెడలో వేసుకోనిచ్చేదా? విషం తాగనిచ్చేదా? శ్మశానంలో ఉండనిచ్చేదా? తల్లి లేనందువల్లే అలా కష్టస్థితిలో ఉన్నాడనే బాధ తీవ్రమై ఆ లోటు తీర్చాలనుకుంది. తల్లి ఆలన పాలన లేకుండానే ఇంతగా ఎదిగిన వాడు, తల్లి ఉండి యోగక్షేమాలు చూస్తే ఇంకెంత పెద్దవాడయ్యేవాడో! అనిపించింది. ఆ వెంటనే శివయ్యను పసిబాలుడిగా, తనను తల్లిగా భావించుకుంది. పసిబిడ్డకి చేసే సేలన్నీ శ్రద్ధగా చేసింది. పచ్చికను విభూతిగా పెట్టేది. కళ్లకి కాటుక పులిమేది. పాలుపట్టి జోకొట్టి బజ్జోపెట్టేది. బెజ్జమహాదేవిని పరీక్షించటానికి శివుడు జబ్బుచేసినట్టు నటించాడు. ఆమె కంగారుపడిపోయింది. పాలు తాగటం లేదు కనుక అంగిటిముల్లు అనుకుని మందువేసి తోచిన ఉపచారాలు చేసింది. ప్రయోజనం లేక బాధపడింది. నిష్ఠూరమాడింది. అమ్మవ్వ ఇంట్లో ఆడి ఆడి అలిసిపోయావట! పిట్టవ్వ కోసం పిట్టు అమ్మటానికి వెళ్లావట. ఇంకా ఏవేవో చెబుతున్నారు. ఇంట్లో నీకేం తక్కువ లేదుగా చెప్పినట్టు విని, పెట్టింది తింటే జబ్బుచేసేది కాదు. ఇది స్వయంకృతం. అయినా నీ బాధ నేను చూడలేకపోతున్నాను. ఏం చేసినా తగ్గటంలేదు. ప్రాణానికి ప్రాణమే మందు. కనుక నీ కోసం నా ప్రాణాలు వదులుతాను అని ప్రాణత్యాగానికి సిద్ధమైంది. అప్పుడు శివుడు ప్రత్యక్షమై నీవంటి తల్లి ఉండగా నాకేమీ కాదు. నువ్వు నేటి నుంచీ అమ్మవ్వగా ప్రసిద్ధి పొందుతావు అంటూ ఆమెకి మోక్షం ప్రసాదించాడు. ❑

ఆధ్యాత్మికం

# దీంతో మరకలు మాయం



ఉల్లి ఉండని వంటిల్లు ఉండదేమో. ప్రతి కూరలో ఉప్పుతో పాటు తప్పనిసరిగా కనిపిస్తుంది. ఆమ్లెట్ మొదలు మాంసాహార కూరల అన్నింట్లో ఇది ఉండాల్సిందే. సలాడ్లలో సైడ్ డిష్‌గానూ కనువిందు చేస్తుంది. ఇన్ని సుగుణాలున్న ఉల్లి రుచినే కాదండోయ్.. శుచినీ అదేనండి శుభ్రతనూ ఇస్తుంది. వంటసోడా, ఉప్పులాంటి పదార్థాలతో కలిసి ఇంటిని శుభ్రం చేస్తుంది.

**ఎగ్జాస్ట్ ఫ్యాన్..** నూనె, దుమ్ము, ధూళితో మురికి పట్టిన ఈ ఫ్యాన్‌ను శుభ్రం చేయాలంటే కొంచెం ఇబ్బందే. సగం ఉల్లిపాయ ముక్కను వంటసోడాలో ముంచి దాంతో ఫ్యాన్‌ను తుడవండి. కాస్త గట్టిగానే రుద్దితే జిడ్డు తొలగి పోతుంది.

**గిన్నెల మసి వదిలేలా..** మురికి పట్టిన లేదా బాగా మాడిన గిన్నెలను ఉల్లిపాయ ముక్కతో రుద్ది చూడండి. కాసేపు అలాగే ఉంచి ఆ తర్వాత ఎప్పటిలానే శుభ్రం చేయండి. మార్పు మీకే తెలుస్తుంది. లోహ పాత్రలు మెరిసేలా.. స్టీలు, ఇత్తడి, రాగి పాత్రలను మెరిపించాలా. ఉల్లిపాయ ఉంటే చాలు. ఇక మెరుపులే, ఉల్లిపాయ ముక్కలనుకచ్చాపచ్చాగా దంచాలి. ఈ మిశ్రమంలో లోహ పాత్రలను రుద్దితే సరి. ఇలా చేస్తే గిన్నెలపై పట్టిన చిలుము లాంటివి పోవడమే కాకుండా కొత్తవాటిలా మెరుస్తాయి.

**గ్యాస్ స్టవ్..** వంట చేసేటప్పుడు అన్నం, పప్పు, కూర.. ఇలా రకరకాల పదార్థాలు స్టవ్‌పై పెటడం సాధారణమే. వీటినివెంటనే తుడవకపోతే మొండి మరకలుగా మారతాయి. అయితే సులువుగా వీటిని వదిలించాలంటే మీ దగ్గర ఓ చిన్న ఉల్లిపాయ ముక్క కాస్తంత ఉప్పు ఉంటే సరిపోతుంది. స్టవ్‌పై ఉప్పు చల్లి, ఉల్లిముక్కతో బాగా రుద్ది కాసేపు అలా వదిలేయాలి. ఆ తర్వాత శుభ్రమైన వస్త్రంతో తుడిస్తే మరకలు పోతాయి. ❑

కాసేపటి శుభ్రమైన పొడి వస్త్రంతో తుడిచేస్తే చాలు.

**మరకలు మాయం..** దుస్తులపై పడిన ఇంకు, ఇనుము మరకలను ఉల్లిరసం తొలగిస్తుంది. మరకలపై ఉల్లిపాయ ముక్కతో కాసేపు రుద్ది ఆరనివ్వాలి. అప్పటికీ మరక పోకపోతే మరోసారి రుద్ది కొన్ని నిమిషాలు పిండితే మరక మాయం.

# ఆర్టిఫిషియల్ నగలతో అలర్జీనా?




ఆడవాళ్లకు, నగలకు అవినాభావ సంబంధం ఉందనడంలో సందేహం లేదు. అయితే వీటిని ఎంత ఇష్టంగా ధరించినా.. వీటి తయారీలో వాడే కొన్ని లోహాలు కొంతమంది చర్మతత్వాలకు సరిపడవు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ నగల విషయంలో ఈ సమస్య ఎక్కువగా తలెత్తుతుంటుంది. ఫలితంగా చర్మంపై ఎర్రటి దద్దుర్లు, దురద, మంట.. వంటి సమస్యలొస్తాయి. మరి, వీటి నుంచి విముక్తి పొందడమెలాగో తెలుసుకుందాం రండి..

- ఆర్టిఫిషియల్ నగల తయారీలో నికెల్ అనే లోహాన్ని వాడుతుంటారు. చాలామందిలో అలర్జీ రావడానికి ఇదే ముఖ్య కారణమంటున్నారు నిపుణులు. ముఖ్యంగా సున్నితమైన చర్మతత్వం ఉన్న వారిలో దీని కారణంగా దురద, దద్దుర్లు, ఎరుపెక్కడం. వంటి సమస్యలొస్తాయంటున్నారు. అలాంటి వారికి ఈ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు.
- నగల అలర్జీ ఉన్నవారు వాటిని ధరించే ముందు మాయిశ్చరైజర్, పౌడర్, క్యాలమైన్ లోషన్స్ వంటివి రాసుకోవాలి. ఇవి చర్మానికి కవచంలా పనిచేసి లోహపు ప్రభావం, చర్మంపై పడకుండా చేస్తాయి.
- అవుట్‌ఫిట్ ఏదైనా.. కొంతమంది మెడ దగ్గరగా ఉండే చోకర్, నెక్‌పేస్. వంటి బిగుతుగా ఉంటే జ్యుయలరీని ఎంచుకుంటారు. దీనివల్ల గాలి ఆడక కూడా అలర్జీ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే వీలైనంతవరకు వదులుగా ఉండే నెక్‌పీస్‌లు, లాంగ్ చెయిన్స్.. వంటి ఎంచుకోవాలి.



- ధరించే ముందు పారదర్శక నెయిల్ పాలిష్ (ట్రాన్స్‌పరెంట్ నెయిల్ పాలిష్)ను నగలపై ఓ కోటింగ్ వేసి.. ఆపై వేసుకోవడం మంచిది. ఇది నగల్లోని లోహాల ప్రభావం చర్మంపై పడకుండా కాపాడుతుంది.
- ఆర్టిఫిషియల్ నగలే కదా అని వీటి విషయంలో చాలామంది అంత శ్రద్ధ తీసుకోరు. తడిసినా, చెమట పట్టినా.. అలాగే వాటిని బాక్సుల్లో భద్రపరుస్తుంటారు. ఆ తడిదనం వల్ల నగల నాణ్యత దెబ్బతింటుంది. ఇది కూడా చర్మ అలర్జీలకు ఓ కారణమే. కాబట్టి నగల్ని భద్రపరిచే ముందు పూర్తిగా ఆరనివ్వడం మేలు. అలాగే తేమ అధికంగా ఉండే ప్రదేశాలకు వీటిని దూరంగా ఉంచాలి.
- నగల వల్ల చర్మంపై దురదగా అనిపిస్తే.. ఆ ప్రదేశంలో కలబంద గుజ్జును అప్లై చేసుకోవాలి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు సమస్య నుంచి త్వరిత ఉపశమనం కలిగిస్తాయి.
- గోల్డ్, సిల్వర్ కోటింగ్‌తో తయారుచేసిన వాచ్‌లను ధరించడం వల్ల కొంతమందిలో రాషెస్ రావడం చూస్తుంటాం. ఇలాంటి వాళ్లు లెదర్, క్లాత్, వంటి మెటీరియల్‌తో తయారుచేసిన వాచ్ బెల్టుల్ని ప్రత్యామ్నాయంగా ఎంచుకోవచ్చు.
- ఆర్టిఫిషియల్ జ్యుయలరీతో అలర్జీ సమస్య వస్తుందనుకునే వారు ఆ నగలకు లోపలి వైపు ప్లాటినం కోటింగ్ చేయించుకుంటే ఫలితం ఉంటుంది.
- చాక్లెట్స్, నట్స్, వంటి పదార్థాలోప్ల నికెల్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీన కారణంగా తరచూ అలర్జీ బారిన పడే వారు ఆయా పదార్థాల్ని దూరం పెట్టడం మంచిది.



ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఆర్టిఫిషియల్ నగలతో అలర్జీ సమస్య పదే పదే వస్తున్నా. ఉపశమనం కలగకపోయినా.. చర్మ వ్యాధి నిపుణుల్ని సంప్రదించి సలహాలు తీసుకోవడం ఉత్తమం. ❑

# సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌గా వీరేంద్ర సెహ్వాగ్



**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సన్‌రైజర్స హైదారబాద్ఇప్పటినుంచే ప్రక్షాళన ప్రారంభించింది. ముందుగా హెడ్‌కోచ్‌బ్రియాన్ లారాపై వేటువేసేందుకు సిద్ధం అవుతోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో దెబ్బతినడానికి లారాయే బాధ్యుడని ఫ్రాంచైజీ భావిస్తోంది. మరోవైపు బ్రియాన్ లారా సైతం ఐపిఎల్‌కోచింగ్‌కు సుముఖంగా లేడని తెలుస్తోంది. ప్రస్తుతం ఆతడు వెస్టిండీస్ టీమ్‌కు మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కొత్తకోచ్‌కోసం వేట ప్రారంభించినట్లు టీమ్ వర్గాలు పేర్కొన్నాయి. ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ దారుణంగా దెబ్బతిన్నది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే విజయం సాధించింది. పాయింట్ల టేబుల్‌లో చివరిస్థానంలో నిలిచింది. రజనీకాంత్‌సైతం సన్‌రైజర్స్ వైఫల్యంపై స్పందించాడు. అప్‌కమింగ్‌సీజన్‌లో అయినా మంచి ఆటగాళ్లను తీసుకుని జట్టును పటిష్టంచేయాలనిసూచించారు. ముందుగా హెడ్‌కోచ్‌ను మార్చాలని టీమ్ ఓనర్ కావ్య మారన్ నిర్ణయించింది. కొత్తకోచ్‌గా టీమిండియా మాజీ డాషింగ్‌ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అయితే బాగుంటుందని పంజాబ్‌కింగ్‌స మెంటార్‌గా ఐపిఎల్ ఆడిన ఆతడి అనుభవం జట్టుకు ఉపకరిస్తుందని ఆరెంజ్ ఆర్మీ భావిస్తోంది. ఆతడితోపాటు టామ్‌మూడీ, రవిశాస్త్రి, మైక్ హెస్సెన్ పేర్లను పరిశీలిస్తోంది. సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌మాత్రం సెహ్వాగ్‌ను కోచ్‌గా నియమించాలని కోరుతున్నారు.

# రిజర్వుబెంచ్‌పై ఉన్నా భారత్ జెర్సీతోనే ఉంటా

## మణికట్టు మాంత్రికుడు యుజ్వేంద్ర చాహల్



**న్యూఢిల్లీ:** మణికట్టు మాంత్రికుడిగా పేరున్న యుజ్వేంద్ర చాహల్‌కు ఇటీవల ఛాన్స్‌లు తక్కువవుతున్నాయి. టీమిండియా తోపాటు కొనసాగుతున్నా తుదిజట్టులో చోటు సాధించలేకపోతున్నాడు. రిజర్వు బెంచ్‌కేపరిమితం అయిపోతున్నాడు. తాజాగా విండీస్‌తో వన్డేసిరీస్‌లోనూ ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. అయితే టి20 సిరీస్‌లోని తొలిమ్యాచ్‌లో ఆడే ఛాన్స్ వచ్చింది. మూడు ఓవర్లు వేసి కీలకమైన ఓపెనర్ల వికెట్లను చాహల్ పడగొట్టి సత్తాచూపించాడు. విండీస్‌తో రెండో టి20 మ్యాచ్‌లో ఆశతో ఉన్నాడు. క్రికెట్ అంటే జట్టుగా ఆడాల్సి ఉంటుందనిచ చెస్ మాదిరిగా ఒక్కరే ఆడరని చాహల్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. జట్టుకూర్పు మా తొలిప్రాధాన్యం . ఇందులో కొత్తేమీలేదు. లోయర్ ఆర్డర్‌లో ఏడోస్థానంలో రవీంద్రజడేజా అక్సర్‌పటేల్‌లు వస్తారు. జట్టులోముగ్గురు స్పిన్నర్లు ఉండాలంటే పిచ్‌పరిస్థితి అందుకు తగ్గట్టు ఉండాలి. ప్రస్తుతం కుల్‌దీప్‌యాదవ్‌కు ఛాన్స్‌వచ్చింది. నాకు ఎప్పుడు ఛాన్స్‌వచ్చినా నా సత్తా చూపించేందుకు యత్నిస్తా. ఖాళీగా ఉండను. నాప్రాక్టీస్‌చేస్తూనే ఉంటా. మేం ప్రొఫెషనల్ ఆటగాళ్లం. సుమారు రెండునెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నా. మొన్న ఐపిఎల్‌లో ఆడా. ఎవరైనాసరే రెండు సిరీస్‌లకు ఎంపికయి పక్కన ఉంటే ఆతడు జట్టునుంచి దూరం అయినట్లు కాదు. నేను సంతోషంగానే ఉన్నా. జట్టులోని 15 మందిలో 11 మంది మాత్రమే బరిలోకి దిగుతారు. నేను ఆడినపుడు కుల్‌దీప్‌కు ఛాన్స్‌రాలేదు. ఇపుడు ఆతడు ఆడుతున్నాడు. తుదిజట్టులో లేకుండా రిజర్వుబెంచ్‌పై ఉన్నా భారత జెర్సీ వేసుకునే ఉంటానని అన్నాడు. నలుగురి కెప్టెన్సీలో ఆడాలనని, దోనీ పెద్దన్నకాగా తర్వాత విరాట్;రోహిత్‌లు వచ్చారని, ఇపుడు హార్థిక్‌నాయకత్వంలో ఆడుతున్నట్లు చాహల్‌చెప్పాడు.

# స్టువర్ట్‌బ్రాడ్‌కు అరుదైన 'నైట్‌హుడ్' హోదా!



**లండన్:** క్రికెట్‌కు కొద్దిరోజులక్రితమే గుడ్‌బై చెప్పిన ఇంగ్లండ్ పేస్‌బౌలింగ్ దిగ్గజం స్టువర్ట్ బ్రాడ్‌కు అత్యున్నత గౌరవం దక్కనున్నది. ప్రపంచ క్రికెట్‌కు ముఖ్యంగా ఇంగ్లండ్‌క్రికెట్‌కు చేసిన సేవలకుగాను బ్రాడ్‌కు నైట్‌హుడ్ ఇవ్వాలనియుకెప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. బ్రిటన్ ఎంపిలంతా బ్రాడ్‌కు నైట్‌హుడ్ ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నారని తేలింది. క్రికెట్ అభిమానులు, సాధారణప్రజలనుంచి కూడా ఈ డిమాండ్ ఎక్కువ ఉంది. బ్రాడ్‌నైట్‌హుడ్‌కు అర్హుడని యుకె ఆల్‌పార్టీ పారక్లమెంటరీ గ్రూప్‌కూడా తీర్మానించింది. అందుకు ఆదేశప్రధాని రిషిసునక్‌కూడా సుముఖంగానే ఉన్నారని తేలింది. బ్రాడ్‌కు నైట్‌హుడ్ ఇస్తే ఆతని పేరుకు ముందు సర్ వచ్చి చేరుతుంది. క్రికెట్‌లో అతితక్కువమందికే ఈ గౌరవం దక్కింది. సర్‌బిరుదును ఇంగ్లండ్‌ఆటగాడు ఫ్రాన్సిస్ ఎడెన్ లేసీ, ఆసీస్ ఆటగదాడు డాన్‌బ్రాడ్‌మన్, జాక్ హాబ్స్, లెన్ హటన్; రిచర్డ్ హ్యాడ్లీ, గ్యారీసోబర్స్, కర్ట్లీ,ఆంబ్రోస్, ఆలిస్టర్‌కుక్, ఆండ్రూ స్ట్రాస్ వంటి పలువురుక్రికెట్ దిగ్గజాలకు నైట్‌హుడ్ లభించింది. భారత క్రికెటర్లలో విజయనగరం మహారాజ్‌కుమార్‌కు నైట్‌హుడ్ దక్కినప్పటికీ క్రికెటేతర కారణాలచేత ఈ గౌరవం లభించింది. యాషెస్ 2023 చివరి టెస్ట్‌మూడోరోజు ఆటలోనే స్టువర్ట్ బ్రాడ్ తన రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెల్లడించాడు. ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలిరెండు టెస్ట్‌లు ఓడిపోయి వెనుకబడినా తర్వాత అనూహ్యంగా పుంజుకుని 2-2తో డ్రాచేసుకుంది.

# నేనేమీ ఇప్పట్లో రిటైర్‌కాను!

## అమెరికాలో హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మ



**న్యూఢిల్లీ:** భారత్ టెస్ట్ వన్డేజట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ తాను ఇప్పట్లో రిటైర్‌కావడంలేదని క్లారిటీ ఇచ్చాడు. 36ఏళ్ల రోహిత్‌పై కొంతకాలంగాపుకార్లు షికార్లుచేస్తున్నాయి. ఎవరికితోచిన విధంగా వారు హిట్‌మాన్ రిటైర్మెంట్‌పై వ్యాఖ్యలుచేసారు. హిట్‌మ్యాన్ తాజాగా అమెరికాలో జరిగిన ఒక కార్యక్రమంలో తాను ఇప్పట్లో రిటైర్‌కావడంలతేదని, అన్నాడు. అంతేకాకుండా వచ్చే ఏడాది అమెరికా, కరీబియన్ దీవుల్లోజరిగే టి20 ప్రపంచకప్‌కూడా అందుబాటులో ఉంటానని చెప్పకనే చెప్పాడు. ఇది తెలిసి ఆతని అభిమానులు సంబరపడుతున్నాడు. రోహిత్ క్లారిటీ ఇచ్చిన విడియో ఇపుడు నెట్టింట చక్కర్లుకొడుతోంది. గత ఏడాది టి20 వరల్డ్‌కప్ తర్వాత రోహిత్‌శర్మతోపాటు విరాట్‌కోహ్లికూడా పొట్టిఫార్మాట్‌కు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. రోహిత్ వన్డే, టెస్ట్ కెప్టెన్సీలకు పరిమితం అయిన నేపథ్యంలో హార్థిక్ పాండ్యా భారత టి20 జట్టు సారథ్యం వహిస్తున్నాడు. రోహిత్ విరాట్‌లు టి20లకు రిటైర్మెంట్‌ప్రకటించకపోయినా సెలక్టర్లు వారిని ఎంపికచేయకుండాయువ క్రికెటర్లకు ఛాన్స్‌లిస్తున్నారు. విండీస్‌లోని టి20 సిరీస్‌కు కూడా సెలక్టర్లు వీరిద్దరినీ ఎంపికచేయకపోవడం గమనార్హం.

# బచ్చాగాళ్లను పంపించమని మేం కోరలేదే..!

## నెటిజన్ల ట్రోలింగ్‌పై కెప్టెన్ మహ్మాద్ హ్యారిస్



**న్యూఢిల్లీ:** ఎమర్జింగ్ ఆసియాకప్ 2023 టైటిల్‌ను పాకిస్థాన్ ఏ గ్రూప్‌జట్టు గెలిచిన సంగతి తెలిసిందే. భారత్‌ఏ కేటగిరీతో జరిగిన ఫైనల్‌లో 128 పరుగుల భారీ తేడాతో పాక్ ఏజట్టు గెలిచింది. అయితే ఈమ్యాచ్‌లోపాకిస్థాన్ అడ్డదారిలో విజయం సాధించిందని భారత ఫ్యాన్స్ మండిపడ్డారు. జట్టులో 20-23 ఏళ్లకుర్రాళ్లు ఉంటే పాకిస్థాన్, శ్రీలంక జట్లు మాత్రం అంతర్జాతీయ క్రికెట్ ఆడిన 30 ఏళ్ల ప్లేయర్లను ఆడించారని ఆరోపించారు. ఎమర్జింగ్ ఆసియా కప్ ఫైనల్‌లోసెంచరీతో చెలరేగిన తయ్యబ్ తాహిర్‌వయసు 30 ఏళ్లు అని ఆతడు పాకిస్థాన్‌తరపున మూడు అంతర్జాతీయ టి20లు కూడా ఆడాడని భారత అభిమానులు గణాంకాలతోసహా బయటపెట్టారు. ఈ విమర్శలపై పాకిస్థాన్ ఏ టీమ్ కెప్టెన్ మహ్మాద్ హారీస్ ఘాటుగా స్పందించాడు. పిల్కల బచ్చాగాల్లను ఎవరు పంపించమన్నారని ప్రశ్నించాడు. అయితే తమకంటే భారత కుర్రాళ్లకే ఎక్కువ అనుభవం ఉందన్నాడు. మేం ఎమర్జింగ్ ఆసియాకప్ గెలిచిన తర్వాత చాలామంది మా గెలుపును ఎగతాళిచేసారన్నాడు.

సీనియర్లతో బరిలోకి దిగి గెలిచారని ట్రోల్‌చేసారని, వాళ్లందరినీ ఒక్కటే అడుగుతున్నా మేం పిల్ల బచ్చాలను పంపించమని చెప్పలేదే ఇంకా మా జట్టులో చాలామందికి అంతర్జాతీయ క్రికెట్ ఆడిన అనుబశం ఉందని చెపుతున్నారు. మేం ఎన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాం? సయీం ఐదు మ్యాచ్‌లు ఆడితే నేను ఆరుమ్యాచ్‌లు ఆడాను అని అన్నాడు. టీమిండియా కుర్రాళ్లు సుమారు 260 ఊఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడారు. అది ఎవ్వరూ పట్టించుకోరా అని హ్యారీస్ ఘాటుగా స్పందించాడు. 20 ఏళ్ల యశ్‌ధుల్ కెప్టెన్సీలోని భారత్ ఏజట్టు అసాధారణ ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకువెళ్లింది. చివరిలీగ్‌మ్యాచ్‌లోనూ పాకిస్థాన్‌ను చిత్తుచేసింది. కానీ ఫైనల్‌లో మాత్రం ఒత్తిడిని అధిగమించలేకపోయింది. టాస్ గెలిచి బౌలింగ్ తీసుకోడంతోపాటు రాజవర్ధన్ హంగర్గేకర్‌నోబాల్ వేయడం టీమిండియా గెలుపును దెబ్బతీసింది.

# ఆస్ట్రేలియా టోర్నీలో రన్నరప్‌గా ప్రణయ్

## చైనా షట్లర్ చేతిలో ఫైనల్స్‌లో ఓటమి



**సిడ్నీ:** ఆస్ట్రేలియా ఓపెన్ 2023 బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్‌లో భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ తీవ్ర నిరాశపరిచాడు. చైనా షట్లర్ వాంగ్ హాంగ్‌యాంగ్‌చేతిలోపోరాడి ఓడిపోయాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లోప్రణయ్ 9-21, 23-21, 20-22 తేడాతో వాంగ్ హాంగ్‌చేతిలో పరాజయం చెందాడు. వరుసగా రెండో బిడబ్ల్యుఎఫ్ టైటిల్‌నెగ్గే అవకాశం జారవిడుచుకున్నాడు. సుమారు 90 నిమిషాలపాటు సాగిన ఈ ఫైనల్‌పోరులోప్రణయ్ ఆఖరి క్షణం వరకూ పోరాడాడు. తొలిసెట్‌లోచైనా షట్లర్ ఆధిపత్యం చెలాయించడంతో ప్రణయ్ కనీస పోటీ ఇవ్వలేక 9-21తో ఓటమి పాలయ్యాడు. రెండోసెట్‌లో పుంజుకున్న ప్రణయ్‌చైనా షట్లకు పోటీ ఇచ్చాడు. ఈగేమ్‌లో చివరకు 23-21తేడాతో విజయం సాధించాడు. దాంతో నిర్ణయాత్మక సెట్‌లోప్రణయ్ అదే జోరుచూపించినా చివరకు ఓటమి తప్పలేదు. 19-17తో ఆధిక్యంలోనిలిచిన ప్రణయ్‌ఖ చైనా షట్లర్ అధిగమించాడు. ఒకదశలో వాంగ్ 20-20స్కోరుతో సమంచేసాడు. అక్కడినుంచి నువ్వానేనా అన్నట్లు ఇద్దరు షట్లరు పోటీపడ్డారు. వరుసగా రెండు పాయింట్లను ఖాతాలోవేసుకున్న చైనా షట్లర్ 22-20 స్కోరతో గేమ్‌తోపాటు టైటిల్‌కూడా సాధించాడు. మేలో జరిగిన కౌలాలంపూర్ మలేషియా మాస్టర్స్ సూపర్500 టోర్నీలో వాంగ్‌హాంగ్‌యంగ్‌ను ఓడించి ప్రణయ్ విజేతగా నిలిచాడు. కానీ ఈసారి అతడిపైనే ఫలితం సాధించలేకపోయాడు.

# పోస్టాఫీస్‌ల్లోనే అధిక వడ్డీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** గత కొన్ని త్రైమాసికంలో చిన్న పొదుపు పథకాల వడ్డీరేట్లు గణనీయంగా పెరిగాయి. ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే పోస్టాఫీస్ టైమ్ (పిఒటిడి)డిపాజిట్ల వడ్డీ రేటు కూడా 2023 జులై-సెప్టెంబర్ త్రైమాసినికాని 7.5



శాతానికి చేరుకుంది. ఈ సమయంలో ప్రధాన ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు 7నుంచి 7.25 వడ్డీరేటును అందిస్తున్నాయి. ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మెరుగైన రాబడి కోసం మీరు ఐదేళ్ల పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ ఎలా ఉపయోగపడుతుందో చూద్దాం. పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ అనేది బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల మాదిరిగానే ఉంటుంది. మీరు ఒక నిర్దిష్ట కాలానికి స్థిర వడ్డీ రేటుతో డబ్బును పెట్టుబడి పెట్టాలి. ముందుగా నిర్ణయించిన రాబడిని పొందుతారు. ప్రభుత్వ మద్దతుతో, పోస్టాఫీసు టర్మ్ డిపాజిట్‌లోని డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. జులై-సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో మీరు ఐదేళ్ల పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లపై 7.5 శాతం వడ్డీరేటును పొంద వచ్చు. 7.75 శాతం వడ్డీ రేటుతో ఐదేళ్ల పిఓటిడి అందించే దాని కంటే డిసిబి బ్యాంకు మాత్రమే 0.25 శాతం ఎక్కువ అందిస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు వంటి ప్రధాన బ్యాంకులు ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 7 శాతం వడ్డీ రేటను అందిస్తాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు ఐదు సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిల పై 7.25 శాతం వడ్డీరేటును అందిస్తుంది. ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎస్‌బిఐ 6.5శాతం వడ్డీ రేటును అందిస్తుంది. చాలా ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో ఐదేళ్ల ఎఫ్‌డిల కంటే ఐదేళ్ల పోస్టాఫీస్ టర్మ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడితే సాపేక్షంగా ఎక్కువ వడ్డీని పొందుతారు. ఐదు సంవత్సరాల పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లలో వడ్డీ త్రైమాసికానికి లెక్కిస్తారు. దరఖాస్తును సమర్పించడం ద్వారా వార్షిక వడ్డీని ఖాతాదారుని పొదుపు ఖాతాలో జమ చేయవచ్చు. ఆన్‌లైన్‌లో పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ తెరవడానకి, మీరు ఇండియా పోస్ట్‌లో సేవింగ్స్ ఖాతాను కలిగి ఉండాలి. లేకపోతే మీరు ఏదైనా పోస్టాఫీస్‌లో ఖాతాను పోస్టాఫీసులో డిపాజిట్‌తెరవడానికి మీరు భారత దేశ నివాసి అయి ఉండాలి. 10యేళ్ల పైబడిన మైనర్ తన పేరు మీద పోస్టాఫీసులో ఖాతాను తెరవవచ్చు. ఐదేళ్ల పన్ను ఆదా ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ముందస్తుఉపసంహారణ ఎంపిక అందుబాటులో లేదు. కాబట్టి ఒకసారి పెట్టుబడి పెడితే, మీ డబ్బు ఐదేళ్ల పాటు లాక్‌అయి ఉంటుంది.

# 10% పెరిగిన స్మార్ట్‌ఫోన్ల గిరాకీ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** భారత్ స్మార్ట్‌ఫోన్ల మార్కెట్ ఈ యేడాది ప్రథమార్థంలో 6.4 కోట్ల యూనిట్ల సరఫరాతో 10శాతం వృద్ధిని నమోదు చేసిందని ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడిసి) గణాంకాలు వెల్లడించాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ల ఎగుమతు లు 3.4 కోట్ల యూనిట్లతో 3శాతం క్షీణించాయి. 16వేల రూపాయల కంటే తక్కువ ధర కలిగిన స్మార్ట్ ఫోన్ల వాటా గతేడాది 70శాతం నుంచి ఈ సారి 65శాతానికి తగ్గాయి. మిడ్-రేంజ్ విభాగం అంటే రూ.16వేల నుంచి 32 వేల రూపాయలలోపు మధ్య ఖరీదైన స్మార్ట్‌ఫోన్ల వాటా 22శాతంతో ఫ్లాట్‌గా ఉందని, మిడ్-టూ-హై-ఎండ్ విభాగం అంటే రూ.32 వేల నుంచి రూ.50వేలలోపు ఉన్న స్మార్ట్‌ఫోన్ల వాటా 5శాతంతో 34శాతం వృద్ధి చెందింది. రూ.50వేల కంటే ఎక్కువ ఖరీదైన ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల వాటా అత్యధికంగా 75శాతం వృద్ధి చెంది 9శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. సులభరీతిన ఫైనాన్స్ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ యేడాది ద్వితీయార్థంలోనూ వృద్ధి మరింత పుంజుకుంటుందని ఐడిసి ఇండియా ప్రతినిధి ఉపాసన జోషి పేర్కొన్నారు. శాంసంగ్, వివో, వన్‌ప్లస్ 54శాతం వాటాతో 5జి విభాగంలో ముందు వరుసలో ఉండగా, ఆపిల్‌కు చెందిన ఐఫోన్ 13, వన్‌ప్లస్ నార్డ్ సిఇ3 లైట్ ఈ త్రైమాసికంలో అత్యధిక డిమాండ్ ఉన్న 5జి ఫోన్‌లుగా నిలిచాయి.



# ఉద్యోగులకు సేల్స్ ఫోర్స్ ఉద్వాసన

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న తన శ్రామిక శక్తిలో 10 శాతాన్ని తొలగించనున్నట్లు ప్రముఖ దిగ్గజ సంస్థ సేల్స్ ఫోర్స్ ఈ యేడాది ప్రారంభంలోనే ప్రకటించింది. అయితే ఈ నిర్ణయం 7వేల మందిపై ప్రభావం చూపింది. ఇందుకు అదనంగా 2 గంటల సుదీర్ఘ విడియో కాల్ అనంతరం తాజాగా 50 మంది సేల్స్, కస్టమర్ సక్సెస్ టీమ్ ఉద్యోగులపై వేటు వేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే ఈ లేఆఫ్స్ ఇక్కడితో ఆగవని తెలుస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 8వేల మందికి ఉద్వాసన పలకాలని సేల్స్ ఫోర్స్ భావిస్తున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. అయితే ఈ తొలగింపులు కేవలం యుఎస్‌లోనా లేదా ఇతర దేశాలకూ విస్తరిస్తాయా అన్న ప్రశ్నకు మాత్రం కంపెనీ ప్రతినిధులు స్పందించలేదు. గతంలో తొలగించిన వారికి కంపెనీ మంచి సపరేషన్ ప్యాకేజీని అందించి మద్దతిచ్చినట్లు ఇండస్ట్రీ నిపుణులు గుర్తుచేస్తున్నారు. యుఎస్‌లో లేఆఫ్స్ బాధితులకు దాదాపు 5 నెలల జీతం, ఆరోగ్య బీమా సహా కెరీర్ బిల్డప్ కోసం ఇతర ప్రయోజనాలు అందించింది. కాగా భవిష్యత్తులోనూ ఆయా దేశాల్లోని స్థానిక చట్టాలకు అనుగుణంగా మంచి ప్యాకేజీతో ఉద్యోగులను సేల్స్ ఫోర్స్ సాగనంపుతుందని భావిస్తున్నారు.



# కొత్త మార్కెట్లకు ఎగుమతులపై దృష్టి: జిజెఇపిసి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** డిమాండ్ పుంజుకోవడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో భారత రత్నాభరణాల ఎగుమతులు మెరుగుపడతాయని జెమ్ అండ్ జ్యుయెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) వెల్లడించింది. ఎగుమతులను విస్తరించేందుకు వియత్నాం, కంబోడియా, థాయిలాండ్, మయన్మార్, బంగ్లాదేశ్, శ్రీలంకలతో సహా కొత్త మార్కెట్లను అన్వేషిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఎగుమతులను ప్రభావితం చేశాయి. అమెరికా, యూరప్‌లలో పండుగ డిమాండ్ కారణంగా ఈ యేడాది ద్వితీయార్థంలో ఎగుమతులు ఊపందుకుంటాయని ఆశిస్తున్నాం. ప్రస్తుతం కొత్త ఎగుమతి మార్కెట్లపై దృష్టి సారించామని కూడా అన్నారు.



ఇండియా ఇంటర్నేషనల్ జ్యుయెల్లరీ షో (ఐఐజెఎస్) ఈ నెల 3-7 వ తేదీనమధ్య ఐదు రోజుల పాటు జరగనుంది. 65 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, 50 వేల కోట్ల రూపాయలకుపైగా వ్యాపారం జరుగుతుందని అంచనావేస్తున్నట్లు షా పేర్కొన్నారు.

వాణిజ్యం

# ఐపిఒకు ఐటిసి హోటల్స్!

**ముంబై, ఆగస్టు 6:** ఐటిసికి చెందిన హోటళ్లను త్వరలో స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాలనే ప్రతిపాదనలు ఉన్నట్లు సంబంధిత వ్యక్తులు వెల్లడించారు. ఆగస్టు 14న జరగనున్న బోర్డు సమావేశంలో తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఒక నివేదిక పేర్కొంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా నిబంధనలను అనుసరించి స్టాక్ ఎక్ఛేంజీలో లిస్ట్ కానున్నట్లు జులై 24న ఒక సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఇది కార్యరూపం దాల్చడానికి దాదాపు ఆరు నుంచి తొమ్మిది నెలల సమయం పట్టనుంది. ఆగస్టు 14న జరిగే మీటింగ్‌లో విభాగాల వారీగా రాబడి, ఆస్తులు, స్టాండ్‌లోన్ ఆదాయం మొదలగు వాటిని పరిగణలోకి తీసుకుని లిస్టింగ్ గురించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లే ఆలోచనలో బోర్డు సభ్యులు ఉన్నారు. ఐటిసి తన హోటల్స్ వ్యాపార విభజనకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ప్రతిపాదిత పునర్నిర్మాణం వేగంగా విస్తరిస్తున్న హోటల్ వ్యాపారంలో సరైన మూలధనంతో మరిన్నిపెట్టుబడులను సాధించడానికి ఇది మరింత ఉపయోగపడుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఐటిసి దాని పోర్ట్‌ఫోలియోలో 120కిపైగా హోటల్స్‌ను కలిగి ఉంది.



# 10 కోట్లకు చేరువగా నిర్మాణ రంగం కార్మికులు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దేశంలోని నిర్మాణ రంగంలో మొత్తం ఉద్యోగాల సంఖ్య 2030 నాటికి 7.06 కోట్ల నుంచి 10 కోట్లకు చేరుకుంటుందని ఓ నివేదిక వెల్లడించింది. ఈ దశాబ్దం చివరి నాటికి నిర్మాణ రంగంలో నైపుణ్యం కలిగిన కార్మికుల వాటా 9.7 శాతం నుంచి 10.5శాతానికి పెరుగుతుంది. నివాస మార్కెట్లో డిమాండే ప్రధానంగా దేశీయ స్థిరాస్తి రంగం వృద్ధికి దోహదపడుతుంది. దాంతో పాటు కమర్షియల్, రిటైల్, ఆతిథ్య, వేర్‌హౌసింగ్ విభాగాలు మద్దతిస్తున్నాయి. పెరుగుతున్న జనాభా నుంచి వస్తున్న గిరాకీని తీర్చేందుకు నిర్మాణాలు పెరుగుతాయని నివేదిక తెలిపింది. రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల కోసం పెరుగుతున్న డిమాండ్‌తో నైపుణ్యం ఉన్న కార్మికుల కోసం డెవలపర్లు, నిర్మాణ సంస్థలు, కన్సల్టింగ్ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం నిర్మాణ రంగానికి అవసరమైన ఉపాధి అవసరాన్ని తీర్చేందుకు దేశంలో అధిక జనాభా కీలక ప్రయోజనకారిగా ఉంది. అయితే నిర్మాణ సంబంధిత విద్యా నేపథ్యం ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అందించడం పరిశ్రమలో పెద్ద సవాలుగా ఉందని వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.